ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
1-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 181 పేజీలు: 12 వెల: 6.50

ఉత్తరాదిన భారీ వర్షాలు: హిమాచల్‌లో 170 మంది మృతి
మాలేగాం పేలుళ్ల కేసులో ఏడుగురు నిందితులు నిర్దోషులే
9లో

# హరిత రాజధాని అమరావతి

## ఎటు చూసినా ప్రకృతి అందాల పరిమళం

### ఔషధ మొక్కలకు ప్రాధాన్యంతో హరిత ప్రణాళిక
### సింగపూర్ బిడదారి ప్రాజెక్టు తరహా నిర్మాణాలు
### గ్రీన్, బ్లూ మాస్టర్‌ప్లాన్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్‌బ్లూ మాస్టర్ ప్లాన్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితం అవుతున్న ప్రధాన ట్రంక్‌రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్లవద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సిఎం స్పష్టంచేశారు. రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధమొక్కలు నాటటంతోపాటురాజధాని ప్రాంతం అంతా జీవ వైవిధ్య ప్రాంతంగా మారాలని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్, బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే రివర్ ఫ్రంట్‌ను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.

**బ్లూ, గ్రీన్, పుష్ప వికసిత రాజధాని.**

గ్రీన్, బ్లూ నగరంగా అమరావతిని తీర్చిదిద్దటంతో పాటు ఏడాది పొడవునా వివిధ కాలాల్లో వేర్వేరు జాతుల పుష్పాలు వికసించి ఆహ్లాద పరిచేలా మొక్కలు నాటాలని సిఎం పేర్కొన్నారు. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఈ పుష్పాలు సీజన్ల వారీగా వచ్చేలా ప్రణాళిక చేపట్టాలని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ ఫల, పుష్ప జాతులకు చెందిన మొక్కలు, చెట్లు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఎడిసి అధికారులకు సూచించారు.



అమరావతిని సుందరంగా తీర్చిదిద్దేందుకు బెంగళూరు నగరంతో పాటు సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఔషధ మొక్కలు, అరుదైన, అంతరించిపోతున్న జాతుల మొక్కలు, వృక్షాలను కూడా సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలని సూచించారు. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్ నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎపిలో నర్సరీలు కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన కడియంను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకూ వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీన్ ప్రాంతం అంతా కాలుష్యాన్ని నియంత్రించటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి బ్యూటిఫికేషన్ ప్రణాళికలో స్థానికంగాఉన్న యూనివర్సిటీలు, విద్యార్థుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. చారిత్రక నగరంగా అమరావతి సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడటంతో పాటు ఆధునికంగా పార్కులను తీర్చిదిద్దాలని అన్నారు.

**సేదదీరేలా కృష్ణా రివర్ ఫ్రంట్**

రాజధాని అమరావతి నగరంలోనూ అత్యంత నాణ్యమైన, అందరికీ అందుబాటులో గృహ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలోనే రాజధాని నగరంలో గృహ నిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులు నిర్మించాలని స్పష్టం >>2



# సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌కి షాక్

### ముందస్తు బెయిలును రద్దు చేసిన 'సుప్రీం'
### 3 వారాల్లో లొంగిపోవాలని ఆదేశం

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఐడి మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ ఈ మేరకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ముందు లొంగిపోవడానికి సంజయ్‌కు 3 వారాల సమయం ఇచ్చింది. సంజయ్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్ కోర్టులో దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని, అదే విధంగా బెయిల్ కోరుతూ నిందితుడు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది.

అగ్నిమాపక విభాగం డిజిగా చేసిన సమయంలో నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ నిర్ధారించినట్లు వివరాలను రాష్ట్రప్రభుత్వం కోర్టుకు అందజేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో సంజయ్‌పై ఎపి ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఆయనకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుల్లా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనం తాజాగా గురువారం తీర్పు వెలువరించింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు 49 పేజీల తీర్పు ఇవ్వడంపైనా గత విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్ పూర్తిచేసినట్లు ఉందంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. >>2

# రేపటి నుంచి 'అన్నదాతా సుఖీభవ'

### మొదటి విడతలో ఒక్కో రైతుకు రూ. 5 వేలు

**విజయవాడ, జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఆగస్ట్ 2న అమలు చేయాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రైతులకు విడుతల వారిగా అందించే పెట్టుబడి సాయంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈపథకాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు లబ్ధి పొందుతారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్ల నిధుల్ని వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది. 'అన్నదాత సుఖీభవ' అమలు సన్నద్ధతపై గురువారం సచివాలయంలో ఆర్థిక, రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలోపాల్గొన్న జిల్లా కలెక్టర్లకు సిఎం పలు ఆదేశాలు జారీ చేశారు.

అర్హులైన ప్రతీ రైతుకూ అన్నదాత సుఖీభవ అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యతగా గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. >>2

# సింగపూర్ పెట్టుబడులు రూ. 45 వేల కోట్లు!

### వచ్చే ఐదేళ్లలో రానున్న వివిధ ప్రాజెక్టులు
### రికార్డులను సరిచేయడానికే సింగపూర్ పర్యటన
### 4 రోజుల్లో సిఎం 26 ముఖాముఖి సమావేశాలు
### పర్యటన వివరాలు వెల్లడించిన మంత్రి లోకేష్

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే అయిదేళ్లలో గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్టిమెంట్ కార్పొరేషన్ (జిఐసి) సింగపూర్ సావరిన్ ఫండ్ ద్వారా ఎపిలో 45వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామని రాష్ట్ర విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్. తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 4రోజులపాటు విజయవంతంగా సింగపూర్‌లో పర్యటన పూర్తిచేశాం, ఇది రాష్ట్రంలో యువతకు గుడ్ న్యూస్, జగన్‌కు బ్యాడ్ న్యూస్ అని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రానికి పెట్టుబడుల సాధన, బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 4రోజుల పాటు నిర్వహించిన సింగపూర్ టూర్ విశేషాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 1995నుంచి సింగపూర్‌తో సిఎం చంద్రబాబుకు అనుబంధం ఉంది. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నేరపూరిత రాజకీయాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఉదయం 8 నుంచి రాత్రి 11.30వరకు రాష్ట్రంకోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. సిఎంతోపాటే మేంకూడా పోటీపడి పనిచేస్తున్నాం. రికార్డులను సరిచేయడానికే వెళ్లామన్నారు. అధికారంలో ఉన్నా,లేకపోయినా చంద్రబాబును అక్కడి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు.

**పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్ర..**

మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ ప్రభుత్వానికి మంత్రులు, అధికారులు, హైకమీషనర్‌కు రాష్ట్రంలో అస్థిరమైన ప్రభుత్వం ఉందని, పెట్టుబడులు పెట్టొద్దని ఈ మెయిల్ పంపారు. మేం ఆరా తీస్తే ఆ వ్యక్తి పెద్దిరెడ్డికి చెందిన పిఎల్ఆర్ కంపెనీతో, వైసిపి నేతలతో తరచూ మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఇటువంటి కుట్రలకు తెరలేపారు. టిసిఎస్‌కు 99 పైసలకే భూములిస్తే కోర్టులో కేసులు వేశారు. చెన్నయ్‌లో ఒక కంపెనీకి ఇబ్బంది వస్తే రాజకీయాలకు అతీతంగా అక్కడ రాజకీయా పక్షాలన్నీ సింగపూర్ హైకమిషనర్ వద్దకు వెళ్లారు. రాజకీయ పోరాటం చెన్నయ్ వరకే, బయటకు వచ్చాక మేమంతా తమిళనాడు వాళ్లం, రాష్ట్రం కోసం కలసికట్టుగా ప్రయత్నిస్తామని వారుచెప్పారు. మన రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధి కోసం బాండ్స్ విడుదల చేస్తే ఆర్ బిఐ నుంచి అందరికీ ఈమెయిల్ ద్వారా తప్పుడు ఫిర్యాదులు చేశారు. ఇటువంటి వారివల్లే ఎపి బ్రాండ్ పడిపోతుంది.



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**పట్టుదలతో పరిశ్రమలు రప్పిస్తున్నాం**

సిబిఎన్ 4.0 అంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. 2024లో గెలిచిన వెంటనే ఆదిత్య మిట్టల్‌తో జూమ్ కాల్‌లో చర్చించాను. ఎన్ ఎండిసి రా మెటీరియల్ కోసం సిఎంతో మాట్లాడి గ్రీన్ సిగ్నల్ ఇప్పించాను. ప్రధానితో ఈ విషయమై 3సార్లు చంద్రబాబు మాట్లాడారు. త్వరలో ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేస్తాం.

2029 నాటికి కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభమవుతుంది. భారతదేశంలోనే అతిపెద్ద డాటా సెంటర్ విశాఖకు రాబోతోంది. ముంబాయి వెళ్లి టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో చర్చలు జరిపామన్నారు. దాంతో టాటా పవర్, టిసిఎస్ రాష్ట్రానికి వచ్చాయి.

టాటా పవర్ 7గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటుచేయబోతోంది. దావోస్ కి వెళ్లినపుడు కాగ్నిజెంట్ సిఇఒను కలిశా. విశాఖవస్తే 99 పైసలకు భూమి ఇస్తామని టిసిఎస్ రావడంతో ఆ తర్వాత కాగ్నిజెంట్ వచ్చింది.

రాబోయే నాలుగేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. >>2





# మహిళల ఉచిత బస్సుకు 'స్త్రీశక్తి' పేరు

### 15 నుంచి అమలుకు సర్కార్ చర్యలు

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ అమలుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకానికి పేరు ఖరారైంది. మహిళాలోకం శక్తిని చాటేలా 'స్త్రీ శక్తి' అనే పేరును రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. పేరుకు తగ్గట్టుగానే పథకాన్ని శక్తివంతంగా, సమర్థంగా ఆమలు చేసేందుకు సర్కారు పక్కాగా చర్యలు తీసుకుంటోంది. జీరో ఫెయిర్ టికెట్ జారీ కోసం నేటి నుంచి ఆర్టీసీ సిబ్బందికి డిపోల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. సూపర్ సిక్స్‌లో >>2

# 31న కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు హంద్రీనీవా నీళ్లు

**విజయవాడ, జూలై31, ప్రభాతవార్త ప్రతినిధి:** సముద్రంలోకి వృధాగా పోతున్న నీటితో రిజర్వాయర్లు నింపాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులకు ఈ నీటిని తరలించాలని సిఎం దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సమర్ధ నీటి నిర్వహణపై జల వనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతీ నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ఉండాలని సిఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 771 టీఎంసీల మేర నీటినిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే మధ్య స్థాయి ప్రాజెక్టుల్లో 43 టీఎంసీలు, చిన్న నీటి చెరువుల్లో 67 టీఎంసీల మేర నీరు నిల్వ ఉందని తెలిపారు. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వాయర్లు, చెరువుల్లో 882 టీఎంసీల మేర నీరుఉన్నట్టు వివరించారు. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలు కొనసాగుతున్నందున రాయలసీమలోని ప్రాజెక్టులకు నీటిని తరలించే అంశంపై సీఎం అధికారులకు దిశా నిర్దేశంచేశారు. నదుల్లోకి ఇంకా ఎన్నిరోజుల పాటు ప్రవాహాలు కొనసాగే అవకాశం ఉందని ఆరా తీశారు. సోమశిల, కండలేరు, గండికోట,తదితర రిజర్వాయర్లన్నీ నింపాలని సిఎం ఆదేశించారు.



గురువారం సింగపూర్‌లో జెటిసి పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులతో మంత్రి నారాయణ

# అమరావతిలో అత్యాధునిక ప్రజా రవాణా వ్యవస్థ

### సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో మంత్రి నారాయణ భేటీ

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతికి ప్రజా రవాణా వ్యవస్థను అత్యంత ఆధునీకంగా ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ చేసారు.ఇందులో భాగంగా సింగపూర్‌లో రవాణా, రహదారి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్నారు. ఆ దిశలో సింగపూర్‌లో సంస్థల సహకారం తీసుకుంటున్నామన్నారు. సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణపర్యటన కొనసాగుతోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి ఆయన అధ్యయనం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో మంత్రి నారాయణతో పాటు సీఆర్డీయే కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలో రోడ్డు రవాణాపై వారితో చర్చించారు. సింగపూర్‌లో ఉపరితల రవాణా మౌలిక వసతుల కల్పనను ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ పర్యవేక్షిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ల ఏర్పాటును ఈ అథారిటీ పర్యవేక్షించనుంది. ఇక సింగపూర్‌లో జెటిసి పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్‌ను సైతం మంత్రి నారాయణ బృందం సందర్శించింది.

ఈ యూనిట్ సింగపూర్‌లోని మొట్టమొదటి వన్ స్టాప్ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్‌గా పని చేస్తుంది. అంటే.. లైవ్ చికెన్, చికెన్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, డెలివరీ చేస్తున్న విధానాలను ఈ బృందం అధ్యయనం చేసింది. ఇక చికెన్ వ్యర్థాలతో సైతం ఇతర ఉత్పత్తులను ఈ యూనిట్ తయారు చేస్తుంది. రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే ఈ తరహా యూనిట్లను ఏర్పాటు చేసే దిశా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. బ్రాండ్ ఎపి ప్రమోషన్ కోసం.. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమేలక్ష్యంగా జులై 26వ తేదీన సింగపూర్‌కు సిఎం చంద్రబాబు, >>2

# రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన



గురువారం నెల్లూరులో మీడియాతో మాజీ సిఎం జగన్

### సూపర్ సిక్స్‌ల పేరుతో ప్రజలకు వెన్నుపోటు
### ప్రెస్‌మీట్‌లు పెడితే కేసులు నమోదా?
### ప్రతి నియోకవర్గంలో బెల్ట్ షాపులు, ఎమ్మెల్యేలకు ముడుపులు: మాజీ సిఎం జగన్ విమర్శలు

**నెల్లూరు, జూలై 31 ప్రభాతవార్త:** ప్రజలు ప్రతిపక్ష నేతను కలవకుండా రోడ్లు అడ్డంగా తొవ్వించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంట్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందని విమర్శించారు. నేను వస్తున్నానని 2 వేల మంది పోలీసుల్ని మోహరించారు. డిఐజి కూడా నెల్లూరులో తిష్ట వేయడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.

ప్రతిపక్షనేతను చూస్తే ఎందుకయ్యా నీకంత భయం అని ఎద్దెవచేశారు. సూపర్ సిక్స్‌లపేరుతో చంద్రబాబు నాయుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. వైఎస్సార్సీ నేతలందర్ని అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారని ఈ దుర్మార్గపు పాలన ఎంతో కాలం కొనసాగదని ఆయన విమర్శించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై 14 కేసులు,మిథున్‌రెడ్డి అరెస్టు, వల్లభనేని వంశీ అరెస్టు, పేర్నినాని, ఆయన సతీమణిని కూడా అరెస్టు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొడుకును అరెస్టు చేయించాడు, చిన్నతనంలో జరిగిన సంఘటనను గుర్తు పెట్టుకొని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపైన కక్ష సాధిస్తున్నాడు. రైతు భరోసాని చంద్రబాబు నాయుడు కూని చేశారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ దిగజారిపోయింది. రెడ్‌బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో పరిపాలన సాగుతోంది. ప్రసన్న >>2





గురువారం ఆపరేషన్ ట్రేస్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిజిపి హరీష్ గుప్తా


# 'ఆపరేషన్ ట్రేస్'

### రాష్ట్రంలో తప్పిపోయిన బాలికలను గుర్తించే ప్రత్యేక కార్యక్రమం
### నేటి నుంచి స్పెషల్ డ్రైవ్

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తప్పిపోయిన బాలికలను గుర్తించి, వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం ఆపరేషన్ ట్రేస్ ప్రారంభమైందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను >>2

1-8pg2exHMNWJQE.qxd:1-8pg2exHMNWJQE.qxd 01/01/01 8:54 AM Page 1





గురువారం తులసీదాస్ జయంతి సందర్భంగా చిత్రకూట్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించిన యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# హరిత రాజధాని అమరావతి

>> చేశారు. 250 ఎకరాలప్రాంతంలో 10 వేల మంది నివసించేలా బిడదారి ఎస్టేట్ ను నిర్మించారన్నారు. అలాగే ప్రకృతిలో సేదదీరేలా వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రాజధానిలో నిర్మించే వివిధ పార్కుల్లో వివిధ దేశాల పేర్లను పెట్టటంతోపాటు ఆయా దేశాల్లో పెరిగే పుష్ప జాతుల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులకు ప్రకృతి పేర్లు కలిసొచ్చేలా పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు సహా కాలువల వ్యవస్థను కూడా అత్యంత సుందరంగా కనిపించేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. కృష్ణాతీరం ఇరువైపులా అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మార్చాలన్నారు. రహదారి మార్గాలకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. శాఖమూరు రిజర్వాయర్‌ను 50 ఎకరాల ప్రాంతంలో సిద్ధం చేస్తున్నట్టు ఎడిసి అధికారులు సిఎంకు వివరించారు. ఆ సరస్సు చుట్టూ గ్రీనింగ్‌తో పాటు సేదతీరేందుకు వీలుగా చెట్లను నాటాలని సిఎం సూచించారు. రహదారుల వెంట వెళ్తున్న వారు కూడా ప్రకృతిని ఆస్వాదించేలా బ్యూటిఫికేషన్ జరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్‌లను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. అయితే పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉండవల్లి కొండ ఉన్న ప్రాంతం నగరంలో మధ్యన ఉంటుందని ఎక్కడి నుంచి చూసినా పూలతో అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలని అన్నారు.

# 'ఆపరేషన్ ట్రేస్'

>> డిజిపి హరీష్ కుమార్ గుప్తా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ రూపంలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డిజిపి హరిష్ కుమార్‌గుప్తా మాట్లాడుతూ"బాలికల అపహరణలు, తప్పిపోవడాలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఆగష్టు 1వ తేదీ నుండి 31వతేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌ను చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం పూర్తి సమన్వయంతో ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమంలో పాల్గొంటుందన్నారు. కుటుంబాల నుండి దూరమైన బాలికలను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి, తిరిగి వారి కుటుంబాల వద్దకు చేర్చడమే ఆపరేషన్ ట్రేస లక్ష్యం" అని డిజిపి తెలిపారు. ట్రెస్‌లో టీ అంటే తప్పిన బాలికలను గుర్తించడం,ఆర్ అంటే గుర్తించిన కుటుంబాలను వారి కుటుంబాలకు అప్పగించడం,ఏ అంటే త్వరితగతిన వారికి మెడికల్ కేర్, ఆహారం, వసతి, దుస్తులు మరియు న్యాయసలహాలను ఏర్పాటు చేసి వారికి వయస్సు నిర్ధారణ పరీక్షలు మరియు గుర్తింపుకు సంబంధించిన పత్రాలను రూపొందించడం, వారిపై ఆకృత్యాలు జరిగినచో ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం ,సీ అంటే ఎన్జీవోల ద్వారా కౌన్సిలర్స్ ని నియమించి బాధిత బాలికలకు మానసిక సంబంధమైన సమస్యలకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం.ఇ అంటే ఎంపవర్‌మెంటని అంటే వారికి చదువు, స్కిల్ ట్రైనింగ్, కెరీర్ గైడెన్స్ మరియు ప్రభుత్వ వెల్ఫేర్ స్కీంలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆగష్టు నెల ఒకటి, రెండవ తారీఖుల్లో డేటా కలెక్షన్‌కై జిల్లా మరియు సబ్ డివిజన్ స్థాయిలో టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం.ఆగష్టు నెలలో 3వ తేదీ నుంచి, 10వ తేదీ వరకు ఎన్జీవోలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న షెల్టరేస్ట్ తనిఖీ చేయడం. సంబంధిత ఎఫ్ఐఆర్‌లను రీక్ష వేరిఫికేషన్ చేయడం, అందులో భాగంగా టెక్నాలజీని ఉపయోగించడం. ముఖాధారిత గుర్తింపు,ఆధార్,డీఎన్ఏ పరీక్షల ద్వారా వయస్సుకు సంబంధించిన సమాచారం సేకరించడం. సంబంధిత కుటుంబ సభ్యులతో మాట్లాడటం. ఆగష్టు నెలలో 11వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రైల్వేస్టేషనలలో, బస్టాండ్లలో, ప్రార్ధనా స్థలాల్లో మరియు రెడ్ లైట్ ఏరియాలలో ప్రత్యేక తనిఖీల ద్వారా తప్పిపోయిన బాలికలను గుర్తించడం మరియు ప్రజల యొక్క భాగస్వామ్యంతో "ఫైండ్ హర్ "అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. శక్తి యాప్‌లో 'రిపోర్ట్ మిస్సింగ్ చిల్డ్రెన్' అనే ఫీచర్ ద్వారా తప్పిపోయిన పిల్లల కోసం ఫిర్యాదు చేయవచ్చు మరియు ఆపద సమయంలో సహాయం కోసం ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులు తక్షణమే స్పంధించి సహాయం చేయగలరన్నారు. తప్పిపోయిన పిల్లలకు సంభంధించిన సమాచారాన్ని 112 నెంబర్ కి ఫోన్ చెయ్యడం ద్వారా లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181కి మరియు శక్తి వాట్స్ యాప్ నెంబర్ 7993485111కు సమాచారం ఇవ్వడం ద్వారా సహాయం పొందగలరన్నారు.

## విశాఖ రైల్వేజోన్ పిసిఎంఇగా
# అమిత్ గుప్తా

**గుంతకల్లు రైల్వే, జూలై 31,ప్రభాతవార్త :** భారతీయ రైల్వేలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ యాంత్రిక విభాగం ప్రిన్సిపల్ సిఎంఇగా అమిత్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్‌పాండే గురువారం ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే పిసిఎంఇగా పనిచేస్తున్న మధుసూదనరావు గురువారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో ఆగ్నేయ రైల్వేలో పనిచేస్తున్న బి జయ కుమార్‌రథ్‌ను నియమించారు. ప్రస్తుతం దక్షిణమధ్య రైల్వే చీఫ్ వర్క్‌షాప్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అమిత్ గుప్తాను దక్షిణ కోస్తా రైల్వే పిసిఎంఇగా, వెస్ట్‌సెంట్రల్ రైల్వేలో పనిచేస్తున్న మనీష్ అగర్వాల్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే పిసిఎంఇగా, ఈస్ట్ సెంట్రల్ రైల్వే సమస్తిపూర్ డిఆర్ఎంగా పనిచేస్తున్న వినయ్ శ్రీవాత్సవను సిఎల్‌డబ్ల్యు పిసిఎం ఇగా నియమించారు.

# ఎమర్జెన్సీ పాలన

>> ఆరు సార్లు ఎమ్మెల్యే ఇంటికి వచ్చి వారి ఇంటిని ధ్వంసం చేసి, 83 సంవత్సరాల ప్రసనన్న అమ్మను బెదిరించారు.ఆ సమయంలో ప్రసన్న ఉండిఉంటే ఆయనను చంపివేసివుండేవారు. స్టేట్‌మెంట్లు నచ్చక పోతే మనుషుల్ని చంపేందుకు ప్రయత్నించడం ఆటవిక సాంప్రదాయం కాదాని ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. లిక్కర్ మాఫీయాచేశారు. ప్రతి నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా ఉన్నాయి. జిల్లాలో సిలికామైన్స్,క్వాడ్జిలో లోకేష్‌కి ముడుపులు, ప్రతి నియోజకర్గంలో విచ్చలవిడిగా పేకాటక్లబ్‌లు, పోలీసులు, ఎమ్మెల్యేలు భాగస్వామ్యంతో పంపకాలు, అవినీతి ప్రశ్నిస్తే అరెస్టు ఇదా ప్రభుత్వం అని జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. మూడు సంవత్సరాలు అయిపోయిన తరువాత మా ప్రభుత్వమే వస్తుంది. చంద్రబాబునాయుడు మీరు వేసిన విత్తనమే రాబోయే రోజులలో వృక్షం అవుతుంది.ప్రతి అధి టకారికి చెబుతున్నా సప్తసముద్రాల అవతల ఉన్నా చట్టం ముందు నిలబెట్టి శిక్ష పడేలా చేస్తాం అన్నారు.

# రవాణా వ్యవస్థ

>> మంత్రులు నారా లోకేష్, టిజి భరత్, పి నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు రాజధాని అమరావతి నుంచి బయలుదేరి వెళ్లారు., ఈ పర్యటనలో భాగంగా సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు ప్రతినిధి బృందం సమావేశమైంది. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సిఇఒలు, పారిశ్రామికవేత్తలతో సైతం సమావేశం అయింది. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను ఈ సందర్భంగా వారికి సిఎం చంద్రబాబుతోపాటు ప్రతినిధి బృందం సోదాహరణంగా వివరించారు. అలాగే ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించింది. ఈ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం సింగపూర్ నుంచి ఏపీకి బయలుదేరి వచ్చారు. ఇంకా మంత్రి నారాయణ ప్రతినిధి బృందం సింగపూర్‌లో పర్యటిస్తుంది. రేపు, ఎల్లుండి కూడా సింగపూర్‌లో పలు ప్రాంతాలను సందర్శించనున్నారు.

## ఆర్థిక పునరుజ్జీవానికి బాట చూపిన
# సిఎం విదేశ పర్యటన
### రాష్ట్ర ప్రతిష్టను తుడిచిపెట్టే కుట్రలకు తెరలేపిన వైఎస్సార్సీ నేతలు: టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాత వార్త :** సిఎం చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన సత్ఫలితాలు ఇచ్చిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ పర్యటనలో సీఎం ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమై, రాష్ట్రంలోని మౌలిక రంగాలకు, విద్య, వైద్యం, పరిశ్రమ, నైపుణ్యాభివృద్ధి రంగాలకు పెట్టుబడులను ఆకర్షించేలా చర్చలు జరిపారని తెలిపారు. కృత్రిమ మేధస్సు నుంచి పచ్చ ఇంధనానికి.. నైపుణ్య వికాసం నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన దిశా నిర్దేశం విదేశీ పరిశ్రమల మెప్పును పొందిందని అన్నారు. ఈ అభివృద్ధి సంకేతాలను తట్టుకోలేక తాడేపల్లి తటాకంలో వర్షం కురిసిందని, రాష్ట్రానికి మేలు జరిగితే తట్టుకోలేని ఓ వర్గం మళ్లీ కుట్రల మకుటంతో రంగంలోకి దిగిందని అన్నారు."ఇది కేవలం చంద్రబాబు గారిపై వ్యతిరేకత కాదని.. ఏపీ ప్రజల ఆశయాలపై దాడి అని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే పబ్బం కోసం కొందరు పట్టుబట్టి తిప్పలు పెడుతున్నారని, గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ఇప్పుడు మళ్లీ మేధావుల పాదాలు రాష్ట్రానికి చేరుతున్నాయన్న సమయంలో ఈ కుట్రల రూపం కలిగింది," అని పల్లా అన్నారు.గతంలో లూలు సంస్థ, ఫ్రాంక్లిన్ వంటి ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి వెనక్కి నడవడానికి కారణమైన రాజకీయ అస్థిరత ఇప్పుడు మరోసారి పునరావృతమవుతుందా అన్నఆందోళన వ్యక్తమవుతోందనిఅన్నారు.పెట్టుబడులకి ఆకర్షణ రాకపోవచ్చు. కానీ అడ్డుగోలు ప్రచారాల వల్ల విదేశీ కంపెనీలు వెనక్కి తగ్గిపోతే, అది రాష్ట్రానికి మిగిలేది మళ్ళీ పశ్చాత్తాపమేనని అన్నారు.

# రేపటినుంచి 'అన్నదాతా సుఖీభవ'

>> రైతులకు నిధులే కాదు.. నీళ్లూ ఇస్తున్నామని చెప్పారు.

**ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం**

ఆగస్ట్ 2న అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. నాడు ఆర్థిక విధ్వంసం జరిగింది. ప్రతీ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నాం. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే అన్నదాత సుఖీభవను అమలు చేసి చూపించాం. పథకాలు అమలు చేస్తూ ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి. రాజకీయ నేతలు పాలసీలు మాత్రమే తయారు చేస్తారు... వాటిని అమలు చేసేది అధికారులే. వ్యవస్థలో అందరూ జావాబుదారీతనంతో వ్యవహరించాలి. అన్నదాత సుఖీభవ అందుకునే రైతులకు సెల్ ఫోన్లకు ఒకరోజు ముందే మనమిత్ర ద్వారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించండి. అని ముఖ్యమంత్రి అన్నారు.

**వ్యవసాయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం**

ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. బొప్పాయి ధర తగ్గిందని కథనాలు వస్తున్నాయి. వాటిపైనా సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలి. ఎరువుల విషయంలో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి... ఎక్కడా కొరత రానీయొద్దు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. గండికోట, బ్రహ్మంసాగర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టులను వందశాతం నీటితో నింపాలి. రిజర్వాయర్లలో ఎంత నీరు ఉందనే సమాచారం ఉండాలి. నీటి నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలి. భారత్‌పై అమెరికా 25 శాతం సుంకాలు విధించింది. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనాలి. ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం అందించిన సాయం, ఇతర వివరాలతో కరపత్రం రూపొందించి క్షేత్రస్థాయిలో ఇవ్వాల్టి అని ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచించారు.

**ఆగస్ట్ 2న ఒక్కో రైతుకు మొత్తం రూ.7,000 జమ**

ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 చొప్పున అందిస్తామన్న కూటమి హామీని అన్నదాత సుఖీభవ, "పీఎం కిసాన్" అమలుతో నెరవేర్చినట్టయ్యింది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14,000 ఇవ్వనుంది. మొదటి, రెండో విడత రూ.5 వేల చొప్పున, అలాగే మూడో విడత రూ.4 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. రూ.14 వేలను 3 విడతలుగా అందించాలని గతంలోనే నిర్ణయించారు. కేంద్రం మొదటివిడతగా రూ.2,000 చొప్పున రూ.831.51 కోట్లు రైతులకు సాయం చేయనుంది. దీంతో ఆగస్ట్ 2న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేసినట్టు అవుతుంది. మరోవైపు "అన్నదాత సుఖీభవ"కు సంబంధించి 59,750 గ్రీవెన్సులు నమోదుకాగా... వాటిలో 58,464 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాలను నివృత్తి చేసేందుకు 155251 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో ఉంచారు.

# రూ. 45 వేల కోట్లు!

>> **యువతకు ఉద్యోగాల కోసమే కంపెనీలకు భూములు..**

మేము భారతీ సిమెంట్స్, హెరిటేజ్‌కు భూములు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు ఇచ్చే టిసిఎస్, కాగ్నిజెంట్స్, డాటా సెంటర్ లకు ఇచ్చాం, ఎస్ఐపిబి పెట్టి మూడురోజుల్లో కేబినెట్ కు తెచ్చి ఐటి సంస్థలకు అనుమతులు ఇచ్చాం. ఎపికి పెట్టుబడులు రావాలి, 2029కల్లా ఉద్యోగాలు ఇవ్వాలన్న కండీషన్ తో భూములిచ్చాం. ప్రధాని మోడీజీ నుంచే మాకు 99 పైసలకు భూములు కేటాయించే ఐడియా వచ్చింది. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నపుడు పశ్చిమ బెంగాల్ అంగీకరించకపోతే టాటా మోటార్స్ నానో పరిశ్రమకు తక్కువ ధరకు భూములు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆ నిర్ణయం కరెక్టు అని చెప్పింది, వేలకోట్ల భూములు కట్టబెడుతున్నామని ఆరోపణలు చేసేవారు గత ప్రభుత్వంలో ఒక్క ఎకరం ఎందుకు అమ్మలేకపోయారు? లులూకి ఇచ్చిన భూమి ఆక్షన్‌కు పెడితే గతంలో ఒక్కడూ ముందుకు రాలేదు. వాళ్ల మాటవింటే రాష్ట్రం నష్టపోతుంది. పెట్టుబడుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. 1995లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని హేళన చేశారు. సైబర్ టవర్స్ నిర్మాణం తర్వాత హైదరాబాద్ రూపురేఖలు మారాయి. హాస్పిటాలిటీ, రిటైల్ రంగంలో మాగ్జిమమ్ జాబ్స్ వస్తాయి. రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో 50వేల హోటల్ రూమ్ లు రావాలని సిఎం డైరక్షన్ ఇచ్చారు. విశాఖ, తిరుపతి, కర్నూలు, అమరావతి, కాకినాడ, రాజమండ్రిలో పెద్దఎత్తున హోటల్స్ రాబోతున్నాయి. ఉద్యోగాల కల్పనే మా ప్రభుత్వ లక్ష్యం.. రాష్ట్రంలో గత14నెలల్లో పెద్దఎత్తున ఎంఎస్ఎంఇ పరిశ్రమల రిజిస్ట్రేషన్స్ జరిగాయి. త్వరలోనే ప్రోత్సాహకాలు విడుదల చేస్తాం. ఎంఎస్ ఎంఇల కోసం ఒక ప్రత్యేక మోడల్ వర్కవుట్ చేయమని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఒక నెలలో ఆ మోడల్ ను కేబినెట్ ముందుకు తెస్తామన్నారు.

**రాష్ట్రాభివృద్ధికి రోడ్ సింగపూర్ రోడ్ మ్యాప్..**

సింగపూర్ పారిశ్రామికవేత్తలతో జరిగిన చర్చల్లో చంద్రబాబు గారు మేము మీతో ఉన్నాం, కలసికట్టుగా పనిచేద్దామని భరోసా ఇచ్చారు, రాష్ట్రానివృద్ధి కోసం అద్భుతమైన రోడ్ మ్యాప్, ఫ్రేమ్ వర్క్ ఏర్పాటుచేశామని భరోసా చెప్పారు. అమరావతితోపాటు ఎస్ఇజడ్‌లు, పోర్టుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు పెడతామని వారు చెప్పారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఏదేశం మార్పునకు సిద్ధంగా ఉంటుందో ఆ దేశం ఎక్కువ ఉద్యోగాలను సాధిస్తుంది. అందుకే కరిక్యులమ్‌లో ఎఐ అండ్ ఎంఎల్ ఉండాలని ఉన్నత విద్య చైర్మన్ కు స్పష్టంగా చెప్పాం, క్వాంటమ్ కంప్యూటింగ్ తెస్తున్నాం.

**సెప్టెంబర్‌లో విశాఖకు టిసిఎస్!..**

ఈ యేడాది సెప్టెంబర్‌లో విశాఖపట్నంలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. అక్టోబర్‌లో కాగ్నిజెంట్ వస్తుంది. ఎపి బ్రాండ్ దెబ్బతీయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన సిఎం సింగపూర్ నుంచే ఆదేశాలు ఇచ్చారు. తప్పుడు ప్రచారం వల్ల స్టార్టప్ కంపెనీలకు అనుమానాలు వస్తాయి. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గతంలో ఆర్ బిఐ, సెబీకి మెయిల్స్ పంపారు, ఇప్పుడు సింగపూర్‌లో మినిస్టర్స్, సెక్రటరీలకు పంపారు, నిన్నకోర్టులో కేసువేశారు. అయితే చంద్రబాబు గురించి సింగపూర్ ప్రభుత్వానికి తెలుసు. అందుకే వారి ఫిర్యాదులను పక్కన బెట్టారు. పరిశ్రమలకు సంబందించి మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5వేల ఎకరాలు ఎందుకు అని ఆనాడు ప్రశ్నించారు. ఈరోజు భారత్ లోనే బెస్ట్ ఎయిర్ పోర్టుగా హైదరాబాద్ తయారైంది. వందేళ్లకు సరిపడా విస్తరించే అవకాశం కూడా ఉంది.

ప్రస్తుతం ఉన్న ఎయిర్ పోర్టు సరిపోకపోవడంతో బెంగుళూరులో రెండో ఎయిర్ పోర్టు కడుతున్నారు. ముందుచూపుతో ఆలోచించి చంద్రబాబుగారు సిఎంగా ఉన్నపుడు హైదరాబాద్‌లో అవుటర్ రింగ్ రోడ్డు, మెట్రో డిజైన్ చేశారు, బాబు గారి తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు వాటిని కొనసాగించారు, అదే హైదరాబాద్ అదృష్టం, జగన్ మాదిరిగా అక్కడ అడ్డుపడలేదు, జగన్ లాంటి నాయకుడు ఉండటం మన రాష్ట్ర దౌర్భాగ్యన్నారు,.ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్ర అభివృద్ధి ఆగదన్నారు.

## వారం - వర్జ్యం

01-08-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
అష్టమి పూర్తి
స్వాతి రా.3.41
వర్జ్యం : ఉ.9.57-11.44
దు.ఉ.10.38-12.15,
2) రా.11.51-12.43
రాహుకాలం – ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** జీవితభాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. కొత్త పెట్టుబడులు అనుకూలంగా వుంటాయి.

**వృషభం :** భూములకు సంబంధించి వివాదాలు తొలుగుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగాలలో హోదాలు లభిస్తాయి.

**కర్కాటకం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. దీర్ఘకాలిక రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్యంపట్ల మెలుకవ అవసరం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. కార్యాలయంలో ప్రతికూల వాతావరణం నెలకొంటుంది.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం.

**మకరం:** ఆర్థికపరమైన లావాదేవీలు సంతృప్తికరంగా సాగుతాయి. సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది.

**కుంభం:** కీలక వ్యవహారాలలో పూర్తి చేస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**మీనం :** ఇంటా బయిటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరపు బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వినతిపత్రం ఇస్తున్న బాలకృష్ణ

## హిందూపురం అభివృద్ధికి
# బాలయ్య మాస్టర్ ప్లాన్
### ఢిల్లీలో ఐదుగురు కేంద్ర మంత్రులతో భేటీ

**హిందూపురం జులై 31 ప్రభాతవార్త :** ఎపిలోనే హిందూపురం నియోజకవర్గాన్ని మోడల్ గా చేయాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు రంగంలోకి దిగారు. ఒకవైపు సినిమాల షూటింగ్ బిజీ షెడ్యూల్, మరోవైపు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ బాధ్యతలు ఉన్నప్పటికీ నిత్యం హిందూపురం అభివృద్ధి కోసమే తపన పడే బాలయ్య ఏకంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో కలిసి పురం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా బుధ, గురువారం ఢిల్లీలో బిజీ బిజీగా పర్యటించి లోకసభ స్పీకర్, ఐదుగురు కేంద్ర మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి, కార్మిక శాఖ మంత్రి మాండవీయ, హౌసింగ్ అండ్ అర్బన్ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ కట్టర్, పెట్రోలియం శాఖ మంత్రి హరదీప్ సింగ్‌లతో భేటీ అయ్యారు. జిల్లాలో అతిపెద్ద పట్టణమైన హిందూపురానికి 28 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించి ట్రాఫిక్ సమస్య తీర్చేందుకు రూపొందించిన ప్రణాళికను గడ్కరికి అందించారు. కొడికొండ శిర జాతీయ రహదారిని ప్రస్తుతం పులివెందుల కదిరి బెంగళూరు వెళ్లే మరో జాతీయ రహదారికి అనుసంధానం చేసేందుకు ప్రతిపాదనలను అందజేశారు. కగ్గలు వద్ద జాతీయ రహదారి నుంచి కొత్తగా కిరికేర, బేవనహళ్లి, సేవామందిరం, పరిగిలను కలుపుతూ లింక్ హైవేను ఏర్పాటు చేయాలని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు అయితే హిందూపురంలో భారీ వాహనాల వల్ల కలిగే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎక్కడలేని విధంగా హిందూపురం నియోజకవర్గంలోని తూముకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడ ప్రాంతంలో అత్యధికంగా పరిశ్రమలు ఉన్నందున వేలాదిమంది కార్మికుల కోసం ఈఎస్ఐ 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కార్మిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి లిఖితపూర్వకంగా బాలయ్య కోరారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో పేదలకు పెద్ద సంఖ్యలో ఇండ్ల నిర్మాణాన్ని కల్పించేందుకు హౌసింగ్ శాఖ నుంచి విరివిగా నిధుల మంజూరు చేయాలని ప్రత్యేకంగా ఆ శాఖ మంత్రిని కోరారు. కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోసం చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళల ఉచిత బస్సుకు 'స్త్రీశక్తి' పేరు

>> భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని ఆగస్టు 15 నుంచి అమల్లోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఎం చంద్రబాబు ఇప్పటికే పలుమార్లు సమీక్షించి సూచనలు చేశారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బస్సుల్లో ప్రయాణించే మహిళామణులకు జీరో ఫెయిర్ టికెట్ల జారీ కోసం ఆర్టీసీ సాఫ్ట్ వేర్‌లో మార్పులు చేసింది. టిమ్ యంత్రాలు సహా డిపోల్లోని యుటిఎస్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలకు వీటిని పంపి డ్రైవర్లు, కండక్టర్లకు జీరో ఫెయిర్ టికెట్ జారీపై శిక్షణ ఇవ్వనున్నారు.

మహిళలకు జీరో టికెట్ జారీ చేసేలా సులభంగా మార్పులు చేశారు. మహిళలకు ఫ్రీ టికెట్లు జారీ కోసం టిమ్ యంత్రాల్లో టికెట్ ఇష్యూ ఆప్షన్ లేదా స్టార్ కీ బటన్ సెలక్ట్ చేయాలని ఆర్టీసీ తెలిపింది. మొదట వెళ్లాల్సిన ఊరును క్లిక్ చేయాలి. తర్వాత ఉమెన్స్ ఫ్రీ టికెట్ ఆప్షన్ లేదా టిమ్ యంత్రంలో 8 బటన్ నొక్కితే చాలు వెంటనే టికెట్ సిద్ధమై ప్రింట్ వచ్చేస్తుంది. ప్రస్తుతం బస్సుల్లో జారీ చేసే టికెట్ పైనే అదనపు వివరాలతో మహిళా టికెట్ ముద్రించనున్నారు. స్త్రీ శక్తి అని పెద్ద అక్షరాలతో ముద్రించారు. ప్రభుత్వ రాయితీని టిక్కెట్ పై చూపిస్తారు. ప్రయాణించిన తేదీ, సమయంతో పాటు డ్రైవర్ కండక్టర్ ఐడీ నెంబర్, ప్రయాణించిన కిలోమీటర్లు, వాహనం నెంబర్ వంటి వివరాలను సమగ్రంగా ముద్రించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, అంతకన్నా ఎక్కువ మంది మహిళలు, ఆడపిల్లలతో పాటు ఒకే గమ్యస్థానానికి వెళ్తుంటే విడివిడిగా కాకుండా అందరికీ కలిపి ఒకే టికెట్ జారీ చేసేలా సాఫ్ట్ వేర్‌ను ఆర్టీసీ ఐటీ విభాగం సిద్ధం చేసింది. బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు వేగంగా టికెట్లు జారీ చేయడం ద్వారా సిబ్బందితో పాటు మహిళలకు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ఉమ్మడి జిల్లా పరిధిలో అమలు చేస్తామని చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారు.

# సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌కి షాక్

>> నిర్వహించిన ప్రతి సదస్సులో 350 మంది హాజరయ్యారని చూపారని, ఇదెలా సాధ్యమంటూ ప్రశ్నించింది. అన్ని సదస్సుల్లో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ లేకుండా ఎలా ఉంటారని విస్మయం సుప్రీం ధర్మాసనం వ్యక్తం చేసింది. ముఖ్యమైన పదవుల్లో ఉన్న అధికారులు అన్ని చూసుకోవాలి కదా, ఇష్టానుసారం చేస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీ చేసేందుకు అగ్నిఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు 59.93 లక్షల రూపాయల బిల్లులు చెల్లించేశారు. సిఐడి తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కోసం క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు కాంట్రాక్టు ఇచ్చి, 1.19 కోట్ల రూపాయలు చెల్లించారు.

దళితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన పేరిట నిధుల దుర్వినియోగం చేశారని, పనులు జరగకుండానే చెల్లింపులపై ఆధారాలను రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఒక ప్రైవేటు సంస్థతో కలిసి సంజయ్ దుర్వినియోగానికి పాల్పడ్డారని తేల్చింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సమర్పించిన నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు తెలిపారు.సదస్సులు మొత్తం సిఐడి అధికారులే నిర్వహించారని, క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరిట దోచేశారని పేర్కొన్నారు. దీనివలన ప్రభుత్వ ఖజానాకు సుమారు 2 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి 2 వేర్వేరు రిపోర్టులు సమర్పించింది. వాటి ఆధారంగా సంజయ్‌పై ఎసిబి కేసు నమోదు చేసింది.

# నష్టపరిహారం ఇప్పించిన ఉపలోకాయుక్త
### భూ సేకరణలో రైతుకు రూ.20 లక్షలు చెల్లింపు

**కర్నూలు, జూలై 31, ప్రభాతవార్త :** జాతీయ రహదారికి సంబంధించి సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించే విషయంలో లోకాయుక్త సంస్థ కీలకంగా వ్యవహరించారు. ఆ మేరకు లోకాయుక్తను ఆశ్రయించిన వ్యక్తి ఫిర్యాదును విచారించిన ఉపలోపయుక్త జస్టిస్.రజిని నష్టపరిహారం చెల్లించేలా ఆదేశాలు ఇచ్చారు. ప్రకాశం జిల్లా, సి.యస్ పురం మండలం, ముసునూరు గ్రామ పరిధిలో జరిగిన భూసేకరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ నష్టపరిహారం ఇప్పించింది. బెంగులూరుకడపవిజయవాడ ఆర్థిక కారిడార్ కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సేకరించిన ఎ.1.72 సెంట్లు భూమికి పరిహారం చెల్లించలేదని, ప్రకాశం జిల్లా కలెక్టరు మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) చర్యల తీసుకోలేదని ఫిర్యాదిదారుడు పి.ఓం శివయ్య లోకాయుక్త సంస్థ నందు ఆరోపించారు. అంతేకాక సదరు భూమిని పట్టా భూమిగా నిర్ధారిస్తూ, జిల్లా కలెక్టరు మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) నష్టపరిహారం కోసం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజని ఆదేశాల నేపథ్యంలో జిల్లా కలెక్టరు, మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) సమగ్ర నివేదికలు సమర్పించారు.

అందులో సదరు భూమి ప్రైవేట్ పట్టాభూమిగా గుర్తించబడిందని, నిషేధిత జాబితా నుండి తొలగించామని పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులలో తహశీల్దార్ అవసరమైన మార్పులు చేసారు. అనంతరం ఫిర్యాదిదారుడు ఓం శివయ్యకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్, ద్వారా రూ.20,11,645/లు భూమి నష్టపరిహారంగా చెల్లించారు.

# రైల్వేలో నేటి నుంచి స్వచ్ఛత అభియాన్

**గుంతకల్లు రైల్వే, జూలై 31,ప్రభాతవార్త** భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ రైల్వేలో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ఆదేశించారు. రైల్వేలోని రైల్వే స్టేషన్లు, రైళ్లు,రైల్వే కాలనీలలో, కార్యాలయాల్లో వివిధ విభాగాలకు సంబంధించిన డిపోలలో వర్క్‌షాప్‌లలో శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని తద్వారా రైల్వే పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, గార్బేజ్‌ను తొలగించాలని ఆయన తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇందులో భాగంగా తొలిదశలో ఆగస్టు 1నుంచి 15వరకు, మలి దశలో ఆగస్టు 16నుంచి అక్టోబరు 31వరకు దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్లు, డివిజన్లు,ఉత్పత్తి కర్మాగారాల్లో స్వచ్ఛత అభియాన్ పథకం అమలు చేయాలని ఆయన ఆదేశించారు.



# జగన్ ఉద్దేశపూర్వకంగా శాంతి భద్రతల పరిస్థితికి భంగం కలిగిస్తున్నారు

## - హోం మంత్రి అనిత

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:**వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై బల ప్రదర్శన కోసమే అన్నట్లు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యా నించారు.ఆయన ఉద్దేశపూర్వకంగా శాంతి భద్రతల పరిస్థితికి భంగం కలిగిస్తున్నారన్నారు. జగన్ మానసిక పరిస్థితిపై చర్చ జరగాలన్నారు. మహిళలపై నీచాతి నీచంగా మాట్లాడిన వ్యక్తిని జగన్ పరామర్శించడం జుగుప్సాకరంగా ఉందని ఆమె అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్ధిస్తూ న్నారా? అని హోంమంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుతో హోంమంత్రి అనిత సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, సిట్ దర్యాప్తు, ఇతర అంశాలపై ఈ సమావేవశంలో చర్చ జరిగింది. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు.

ప్రస్తుతం వైఎస్ జగన్ జైల్ యాత్రలు జరుగుతున్నాయి. రాష్ట్రం కోసం సీఎం చంద్రబాబు కష్టపడి దేశాలు పట్టుకు తిరుగు తుంటే.. జగన్ బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో తొక్కిపారేయ్యడం జరుగుతున్నాయి. జగన్ మానసిక పరిస్థితిపై చర్చ జరగాలి. మహిళలపై నీచాతి నీచంగా మాట్లాడిన వ్యక్తిని జగన్ పరామర్శించడం జుగుప్సాకరంగా ఉంది. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిని ధ్వంసం చేసిన వారిపై కేసులు పెట్టాము. ప్రసన్నకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చెల్లి అవుతారు. అయినా చెల్లి వరస అయ్యే మహిళపై నీచాతి నీచంగా మాట్లాడారు. అంటే ప్రసన్న మాటలని జగన్ సమర్ధి స్తూన్నారా? అని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. వైఎస్ జగన్ మానసిక పరిస్థితి దారుణంగా ఉంది. ఎలా ఉందంటే.. తల్లి, చెల్లిపై మాట్లాడినా కూడా నోరు మెదపని పరిస్థితి ఆయనది. మేం ప్రజాసేవ కోసం కుటుంబ సభ్యులను వదిలి వస్తున్నాం. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై గెలిస్తే విజయమా?. మాట్లాడితే జగన్ పోలీసులపై పడుతున్నారు. ఈ మధ్య జగన్ తన. పర్యటన సమాచారం పోలీస్ శాఖకు కూడా జగన్ చెప్పాలి. ఒక చనిపోయిన వారి ఇంటికి వెళ్లి బలప్రదర్శన చేస్తారా?. మీటింగ్ పెడతాము అంటే పర్మిషన్ ఇస్తాం.

# పదో తరగతి ప్రశ్నపత్రం వెయిటేజీలో మార్పులు

## - 'పరాఖ్' విధానంలో ప్రశ్నపత్రాల రూపకల్పన

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:**పదో తరగతి ప్రశ్నాపత్రాల్లో ప్రభుత్వ పరీక్షల విభాగం మార్పులు చేసింది.ఇప్పటి వరకు అకడమిక్ ప్రమాణాల ప్రకారం ప్రశ్నలు ఇస్తుండగా...ఇప్పెడు ఆరు లక్ష్యాలతో పరాఖ్ విధానంలో ప్రశ్నలు ఇవ్వనున్నారు. ఈ మేరకు కొత్త ప్రశ్నాపత్రాల బ్లూప్రింట్లను పరీక్షల విభాగం విడుదల చేసింది.నూతన విద్యా విధానం ప్రకారం సమగ్ర అభివృద్ధి కోసం జ్ఞానం, పనితీరు అంచనా,సమీక్ష విశ్లేషణ(పరాఖ్) ఆధారంగా ఈ ప్రశ్నాపత్రాలను రూపొందించారు. భాషేతర సబ్జెక్టుల్లో నాలెడ్జ్‌కు 20%,అవగాహనకు 25%,అన్వయానికి 20%,విశ్లేషణకు 15%,మూల్యాంకనానికి 10%,సృజనాత్మకతకు,10% చొప్పు వెయిటేజి ఇచ్చారు. ప్రశ్నాపత్రాల డిజైన్‌లో ఎలాంటి మార్పు చేయలేదు. గతంలో లనే ఒక్క మార్కు ప్రశ్నలు 12,రెండు మార్కులవి 8,నాలుగు మార్కులవి-8,8 మార్కులవి 5 ప్రశ్నలు ఇస్తారు.బాషా సబ్జెక్టులకు వచ్చేసరికి అవగాహన ప్రతిస్పందనకు 24%,వ్యక్తీకరణ సృజనాత్మకతకు 44%,బాషాంశాలకు 32%,వెయిటేజి ఇస్తారు. ఎనిమిది మార్కుల వ్యాసరూప ప్రశ్నలు 7,నాలుగు మార్కుల లఘు ప్రశ్నలు-3,రెండు మార్కుల అతి లఘు ప్రశ్నలు-9,ఒక్క మార్కు లక్ష్మాత్మక ప్రశ్నలు-14 ఇస్తారు.8,9 తరగతులకు సంబంధించి ప్రశ్నాపత్రాల డిజైన్‌లో మార్పులు చేశారు. 80 మార్కులకు రాత పరీక్ష,20 అంతర్గత మార్కులు ఉంటాయి.

# కరవు అంచనా తగ్గించేందుకు అంతరిక్ష సాంకేతిక సాధనాలు అభివృద్ధి కాలేదు

## రాజ్యసభలో ఎంపి రఘునాథరెడ్డికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్ సమాధానం

**రాజంపేట, జూలై 31 ప్రభాతవార్త** సాంప్రదాయకంగా కరువు పీడిత ప్రాంతాలలో కరువులను అంచనా వేయడానికి, మరియు తగ్గించడానికి ఇంకా అంతరిక్ష సాంకేతిక సాధనాలను అభివృద్ధి జరగలేదని కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ వెల్లడించారు. అయితే, వ్యవసాయ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర సంస్థల సహకారంతో ఇస్రో, డిఓఎస్ కరువు పర్యవేక్షణ దాని ప్రభావ అంచనా కోసం నాదామ్స్ వ్యవస్థను అభివృద్ధి చేసి అమలు చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి వ్యవసాయానికి అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం,దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, రాయలసీమలోని కరువు పీడిత ప్రాంతాలలో వ్యవసాయంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనాలను ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలు, కరువులను అంచనా వేయడానికి, తగ్గించడానికి అందుబాటులో ఉన్న అంతరిక్ష సాంకేతిక సాధనాల వివరాలను అడిగారు. అందుకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ పంట వాతావరణ పరిశీలన వ్యవస్థ కింద వాతావరణ, ఉపగ్రహ ఆధారిత ఉత్పత్తులను, నేల, తేమ సూచికలు, కరువు సూచికలు ఉత్పత్తి చేయడంలో అంతరిక్ష శాఖ, వ్యవసాయం,రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వంటి కరువు పీడిత ప్రాంతాలకు ప్రత్యేకంగా, ఈ డేటాసెట్‌లు వాతావరణ క్రమరాహిత్యాలను ముందస్తుగా గుర్తించడంలో, పంట పరిస్థితిని పర్యవేక్షించడంలో , పంట కాలంలో కరువు తీవ్రతను అంచనా వేయడంలో సహాయపడతాయని పేర్కొన్నారు.వాతావరణ, రిమోట్ సెన్సింగ్ , క్షేత్ర డేటాను నేషనల్ అగ్రికల్చరల్ డ్రౌట్ అసెస్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ ఉపయోగించి కరువును అంచనా వేయడానికి పర్యవేక్షించడానికి ఒక కార్యాచరణ పద్ధతిని అభివృద్ధి చేసిందని అన్నారు. ఈ పద్ధతిని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ యొక్క మహాలనోబిస్ జాతీయ పంట సూచన కేంద్రానికి బదిలీ చేసిందని వివరించారు. ఉపగ్రహ రిమోట్ సెన్సింగ్ , వాతావరణ డేటాను ఉపయోగించి ఆంధ్ర, రాయలసీమతో సహా జాతీయ స్థాయి జియోస్పేషియల్ కరువు అంచనా పోర్టల్ ను అభివృద్ధి చేసిందని తెలిపారు. ఈశాన్య ప్రాంతం అన్ని రాష్ట్రాలలో కాలక్రమ జియోస్పేషియల్ డేటాను ఉపయోగించి సీజనల్ వ్యవసాయ కరువు ప్రమాద మ్యాపింగ్ (రబీ సీజన్) నిర్వహించబడిందన్నారు. ఈ విధానం కరువు పీడిత జిల్లాలను గుర్తించడంలో దోహదపడిందన్నారు.

# మూడు జిల్లాల్లో పేద, బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు

## - విశాఖ, విజయనగరం, అనకాపల్లిలో 1941 ఎకరాల భూ సమీకరణకు అనుమతి

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:**పేదలు బలహీనవర్గాల ఇళ్ళ నిర్మాణం కోసం విశాఖ పట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో భూ సమీకరణ పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ నిర్ణయించింది. మూడు జిల్లాల్లో మొత్తం 1941.19 ఎకరాలు సమీకరించనున్నారు. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ) పరిధిలో భూ సమీకరణ కోసం విశాఖ కలెక్టర్ చైర మన్‌గా ప్రభుత్వం నియమించిన కమిటీ ఇటీవల నివేదిక ఇచ్చింది.విజయనగరం, అనకాపల్లిలో ఆయా జిల్లాల ఆర్డీఓలు అధికారాలు కల్పించారు. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలంలో గిడిజాల,శొంఠ్యాం, బీడీపాలెం, పద్మనాభం మండలం కొవ్వాడలో మొత్తం 1,132.90 ఎకరాలువిజయనగరం జిల్లా డెంకాడ మండలం మోదవలస,భోగాపురం మండలం రావాడలో 23.41 ఎకరాలు, అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలో అంతకాపల్లి, బాటతజం గాలపాలెం, ఎ.శిరసపల్లి, నల్లరేగుడుపాలెం,పైడివాడ అగ్రహారం,అనకాపల్లి మండలం తగరంపూడిలో మొత్తం 783.69 ఎకరాలుభూ సమీకరణ పథకంలో సేకరించిన భూములు అభివృద్ధి చేశాక ఎసైన్డ్ భూములపై ఎకరాకు 900 చదరపు గజాల ప్లాట్ కేటాయిస్తారు. పదేళ్ళకు పైగా ఆక్రమణలో ఉన్న భూములపై ఎకరాకు 450 చదరపు గజాల ప్లాట్ ఇస్తారు. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిలా ల్లోని ఆరు మండలాల్లో అందుబాటతులో ఉన్న భూముల వివరాలను నివేదికలో పేర్కొంది.

# బంగారు కుటుంబాలను ఆదుకొనేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త** బంగారు కుటుంబాలుగా తీర్చి దిద్దుటకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి పారిశ్రామిక వెత్త సహకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళ హస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన గురువారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో పారిశ్రామిక వెత్తలతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి 31 కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 'బంగారు కుటుంబాల' కార్యక్రమాలను పి4గా తీసుకు న్నారన్నారు. సమాజం లోనూ, ఆంధ్ర రాష్ట్రం లో పేదరికం లేని సమాజాన్ని తీర్చి దిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాలను చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలను ఆహ్వాని స్తున్నామని అలాగే పరిశ్రమల స్థాపనకు అన్ని వెసులుబాట్లు కల్పిస్తున్నామని అయితే ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు సిఎం లక్ష్య సాధనకు మనం అందరం సహకరిం చాలని పిలుపు నిచ్చారు. తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి పెద్ద పారిశ్రామిక హబ్‌గా ఉందని కాబట్టి ఇక్కడ ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా ఉండాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమాజంలోని రుగ్మతలను తొలగించుటకు పేద ధనిక అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలనే మహోన్నత లక్ష్యంతో సిఎం నిర్ణయించారు.ఈ కార్యక్రమాల్లో పరిశ్రమలు తమకు అందుబాటులో ఉంటే సిఆర్ఎస్ నిధులను కేటాయించాలని వివరించారు.

# పవిత్రతను దెబ్బతీసేలా రీల్స్ చేస్తే ఇక అంతే సంగతులు !

## - ఆలయం ముందు రీల్స్ నిషేధం - తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం కాపాడాలి



**తిరుమల,జూలై 31ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై భక్తులు ఆధ్యాత్మిక భావంతో మెలగాలని, పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడాలని తిరుమల తిరుపతిదేవస్థానం కోరింది. ఆధ్మాత్మిక వాతావరణం నెలకొనేలా చూస్తున్న టిటిడికి భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేసింది. తిరుమలలో ఆలయ పవిత్రతకు భంగం కలిగేలా రీల్స్ ,వీడియోలు చిత్రీకరిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి టిటిడి సిద్ధమైంది. ఇలాంటి తప్పులు చేయవద్దని భక్తులకు సూచించింది. తిరుపతి అలిపిరిలో,తిరుమలకొండపై రీల్స్ చేసి కొందరు సామాజికమాధ్యమాల్లో చేర్చడం(అప్‌లోడ్)పై తీవ్రంగా పరిగణించింది. దీనిపై టిటిడి సంచన నిర్ణయం కూడా తీసుకుంది. ఇష్టదైవమ్ ఆపదమొక్కులవాడి దర్శనానికి వచ్చి రీల్స్‌ఫోటో షూట్ చేస్తూ తోటి భక్తులకు పలువురు ఇబ్బందులు కలిగించారు. అంతేగాక ఆలయం ముందు, మాఢవీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు చేస్తూ, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో చేర్చడంపై టిటిడి తీవ్రంగా పరిగణించింది. గతంలో జరిగిన అనేక తప్పిదాలపై టిటిడి కేసులు నమోదు, భక్తులపట్ల సంయమనం ధోరణితో వ్యవహరించింది. అయితే ఈ రీల్స్ పిచ్చి పవిత్రతకు భంగం కలిగేలా, ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతినేలా మారింది. ఏకంగా ఆలయం ముందు రీల్స్‌చేయడాన్ని టిటిడి నిషేధించింది. దీనిపై టిటిడి విజిలెన్స్,పోలీసుశాఖలు గట్టి నిఘా ఉంచాయి.

# పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో 6వేలకు పైగా తరగతి గదుల నిర్మాణం

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో 'మన బడి-మన భవిష్యత్తు'కింద పనులు చేపట్టేందుకు రాష్ట్రపాఠశాల విద్య మౌలికసదుపాయాల కల్పన విభాగం చర్యలు చేపట్టింది. 2025-26 సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల ఆధారంగా అవసరమైన చోట్ల మొదటి ప్రాధాన్యతగా పనులు చేపట్టనుంది. ఇందుకోసం జాబితాను రూపొందించింది. పాఠశాల విద్యలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా మౌలిక సదుపాయాల అవసరాలు మారాయి. గత ప్రభుత్వంలో 3,4,5 తరగతులను 3,692 ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలకు మార్చారు.అందుకోసం అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టారు.

అయితే,వైకాపా ప్రభుత్వం సకాలంలో నిధులు ఇవ్వకపోవడంతో ఆ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఇప్పుడు 3,4,5 తరగతులను చాలా చోట్ల మళ్ళీ వెనక్కి తీసుకొచ్చారు. దాంతో ఆయా తరగతి గదుల అవసరాలు మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా 294 హైస్కూలు ప్లస్‌లలో ఇంటర్మీడియట్ కోసం ఒక్కో చోట మూడు తరగతి గదుల చొప్పున ప్రతిపాదించారు.

# ఆగస్ట్ 8న సౌభాగ్యం

## - సుమంగళిద్రవ్యాలు దాత సహకారంతో సిద్ధం

**తిరుమల,జూలై 31ప్రభాత వార్తప్రతి నిధి:** పవిత్రమైన శ్రావణ మాసంలో ఆగస్ట్ 8న శుక్రవారం వరలక్ష్మీ వ్రతం



పర్వదినం సందర్భంగా టిటిడి,హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సౌబాగ్యం నిర్వ హిస్తోంది. ఈ కార్యక్రమానికి అవసరమైన సుమంగళిద్రవ్యాల సామాగ్రిని ఓ దాత సహకారంతో సిద్ధంచేశారు. సౌభాగ్యం సామాగ్రికి గురువారం శ్వేత భవనంలో టిటిడి, డిపిపి అధికారులు, సిబ్బంది శ్రీవారి సేవకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిటిడి ఆధ్వర్యంలో రెండు తెలుగురాష్ట్రాల్లో నడుస్తున్న 51 ఆలయాల్లో సౌభాగ్యం పేరుతో మహిళలకు గాజులు ,పసుసు, కుంకుమ, అక్షింతలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సౌభాగ్యులకు గాజులు, పద్మావతిఅమ్మవారి కుంకుమప్యాకెట్లు, కంకణాలు, పసుపుదారాలు, పద్మావతి అమ్మ వారి లక్ష్మీఅష్టోత్తర శతరా మావళి పుస్తక ప్రసాదాలను అందించనున్నారు. 8లక్షలు గాజులు, 1.40లక్షలు కంకణాలు, 1.40లక్షలు పసుపుదారాలు, కుంకుమ ప్యాకె ట్లు, పుస్తకప్రసాదాలను అందించ నున్నారు.

# మాజీ సిఎం జగన్‌కు అట్టపెట్టెల లెక్క బాగా తెలుసు : మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతికి మాజీ సీఎం జగన్ పర్యాయపదమని ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. లిక్కర్ కుంభకోణంలో పెద్దఎత్తున డబ్బు పట్టుబడటంపై గురువారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి లోకేష్ పలు అంశాలపై స్పందించారు,అట్టపెట్టెల్లో పట్టుబడిన సొమ్ముపై ఆయన మాట్లాడుతూ ఇందులో ఎంతమొత్తంలో చేతులు మారాయో జగన్ ను అడిగితే లెక్కలు ఇస్తారు. ఏ పెట్టెలో ఎంత డబ్బు పడుతుందో ఆయనకు బాగా తెలుసు. గత ప్రభుత్వ హయాంలో అమాయకుల ప్రాణాలు బలిగొన్న కల్తీ మద్యంపై పోరాడాం. కూటమి ప్రభుత్వం వచ్చాక పారదర్శకమైన పాలసీ తెచ్చాం. లిక్కర్ కుంభకోణంలో నగదుతోపాటు పలు ఎకౌంట్లకు చెక్ ద్వారా డబ్బులు వెళ్లినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడైనా లిక్కర్ కంపెనీ 400 కోట్ల బంగారం కొంటుందా, లిక్కర్ బంగారంతో తయారుచేస్తారా? అవినీతి సొమ్ముతో కూడా అద్భుతమైన ఇన్వెస్టిమెంట్ చేయవచ్చని నిరూపించారు. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ కు ఇదొక గొప్ప ఉదాహరణ. అదాన్ డిస్టిలరీ నుంచి పిఎల్ ఆర్ కంపెనీకి డబ్బులు వెళ్లింది, అక్కడ నుంచి జగన్ కు వెళ్లింది. డబ్బు తమ ఎకౌంట్ కు వచ్చిన మాట నిజం కాదని పెద్దిరెడ్డిని చెప్పమనండి. పిఎల్‌ఆర్ సంస్థ ఒక అవినీతి కంపెనీ. లిక్కర్ కంపెనీ నుంచి పిఎల్ ఆర్ కు ఎందుకు డబ్బు వెళ్లింది అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. పెద్దిరెడ్డిపై వ్యక్తిగత కక్ష ఉంటే 2014 నుంచి 19 నడుమ బయట తిరిగే వారా? తప్పు చేశారు కనుకే ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ.రై. రైళ్ల యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ ప్రకటన PUB/0930

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్ హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా 22.08.2025 యొక్క 11.30 గం. వరకు బహిరంగ టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

టెండర్ తేదీ: 31.07.2025

క్ర.సం. నం.: 1, టెండర్ నం: Y/SG/36/2025-26/17, పని పేరు: హైదరాబాద్ డివిజన్-RDSO/RDPMS/FRS/2025 ప్రకారం రిమోట్ డయాగ్నోస్టిక్ అండ్ ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సిస్టమ్ (RDPMS) యొక్క ఏర్పాటు. వెర్షన్ 1.0 లేదా లేటెస్ట్ 7 స్టేషన్ల వద్ద (అనగా KQQ, MARIKHAL, DKC, MQN, MBMR, DTP & మరియు JCL మరియు 4 మిడ్ సెక్షన్ ఇంటర్‌లాక్ LC గేట్స్ నం.లు 60, 60A, 61, మరియు 70 హైదరాబాద్ డివిజన్ యొక్క SC DHNE సెక్షన్‌లోని పని. సుమారు విలువ (రూ): 6,41,49,620.56, బయానా (రూ): 4,70,800.00.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/హైదరాబాద్

టెండర్ ప్రకటన నం. NED/E-08, 09, 10 & 11/2025-26 తేదీ: 29.07.2025 PUB/0931

@www.ireps.gov.in క్రింది ఇ-టెండర్లకు ఆఫర్లు కోరబడుతున్నవి.

క్ర.సం. నం.: 1, NED/E-08/2025-26, పని పేరు: రౌటేగావ్ స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారం యొక్క మొత్తం పొడవు అంతా కవర్ అయ్యే విధంగా ప్లాట్‌ఫారంపై కవర్ యొక్క విస్తరణ. విద్యుత్ ఏర్పాటు. సుమారు విలువ (రూ): 25,12,679.50, బిడ్ సెక్యూరిటీ (రూ): 50,300.00, ఆఫర్ యొక్క చెల్లుబాటు: 60 రోజులు, పూర్తి చేయు కాలం: 12 నెలలు, అందుబాటులో వద్ద: www.ireps.gov.in నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద, ముగింపు తేదీ, సమయం: 20.08.2025 యొక్క 15.00 గం.

క్ర.సం. నం.: 2, NED/E-09/2025-26, పని పేరు: SELU స్టేషన్ వద్ద అన్ని ప్లాట్‌ఫారంల యొక్క మొత్తం పొడవు అంతా కవర్ అయ్యే విధంగా ప్లాట్‌ఫారంపై కవర్ యొక్క విస్తరణ. విద్యుత్ ఏర్పాటు. సుమారు విలువ (రూ): 20,58,845.50, బిడ్ సెక్యూరిటీ (రూ): 41,200.00, ఆఫర్ యొక్క చెల్లుబాటు: 60 రోజులు, పూర్తి చేయు కాలం: 12 నెలలు, వద్ద అందుబాటులో వద్ద: www.ireps.gov.in నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద, ముగింపు తేదీ, సమయం: 20.08.2025 యొక్క 15.00 గం.

క్ర.సం. నం.: 3, NED/E-10/2025-26, పని యొక్క పేరు: పర్భాని స్టేషన్ వద్ద అన్ని ప్లాట్‌ఫారంల యొక్క మొత్తం పొడవు అంతా కవర్ అయ్యే విధంగా ప్లాట్‌ఫారంపై కవర్ యొక్క విస్తరణ-విద్యుత్ ఏర్పాటు. సుమారు విలువ (రూ): 22,38,370.50, బిడ్ సెక్యూరిటీ (రూ): 44,800,00, ఆఫర్ యొక్క చెల్లుబాటు: 60 రోజులు, పూర్తి చేయు కాలం: 12 నెలలు, వద్ద అందుబాటులో : www.ireps.gov.in నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద, ముగింపు తేదీ, సమయం: 20.08.2025 యొక్క 15.00 గం.

క్ర.సం. నం.: 4, NED/E-11/2025-26, పని యొక్క పేరు: మన్వత్ స్టేషన్ వద్ద అన్ని ప్లాట్‌ఫారంల యొక్క మొత్తం పొడవు అంతా కవర్ అయ్యే విధంగా ప్లాట్‌ఫారంపై కవర్ యొక్క విస్తరణ-విద్యుత్ ఏర్పాటు. సుమారు విలువ (రూ): 16,69,089.00, బిడ్ సెక్యూరిటీ (రూ): 33,400,00, ఆఫర్ యొక్క చెల్లుబాటు: 60 రోజులు, పూర్తి చేయు కాలం: 12 నెలలు, వద్ద అందుబాటులో వద్ద: www.ireps.gov.in నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద, ముగింపు తేదీ, సమయం: 20.08.2025 యొక్క 15.00 గం.

టెండర్ డాక్యుమెంట్, అర్హతా ప్రమాణ వివరాలు, ప్రత్యేక నిబంధనలు వగైరాలకు పైన పేర్కొన్న విధంగా మా వెబ్‌సైట్ వీక్షించండి. ఆఫర్ యొక్క దాఖలుకు ముందే ఆన్‌లైన్ ప్రచురణ అయిన సవరణ ఏవైనా చెక్ చేసుకోవలసినదిగా ఇందుమూలముగా సూచిస్తున్నాము.

డివిజనల్ రైల్వే మేనేజర్ (విద్యుత్), నాందేడ్
A1147

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వం
క్రీడల యొక్క విభాగం
(యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధీనంలోని స్వతంత్ర సంస్థ)
SAI

రూమ్ నం.210, SAI-హెడ్ ఆఫీస్ బిల్డింగ్, SAI-హెడ్ క్వార్టర్, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం కాంప్లెక్స్ (ఈస్ట్ గేట్ నం.10) లోధి రోడ్, న్యూఢిల్లీ-110003

ఫైల్ నం.: 01-04001(02)/12/2024-HO-పర్సనల్ డివిజన్ తేది: 23.07.2025

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సీనియర్ లీడ్ (స్పోర్ట్ సైన్స్)ను కాంట్రాక్ట్ ప్రాతిపదికపై నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది

యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధీనంలోని స్వయంపాలిత సంస్థ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI), సీనియర్ లీడ్ (స్పోర్ట్స్ సైన్స్) యొక్క 01 ఉద్యోగానికి, 4 సంవత్సరాల గరిష్ట కాలానికి అర్హులైన, యోగ్యత మరియు ప్రేరణ గల భారతీయ పౌరుల నుండి కాంట్రాక్ట్ ప్రాతిపదికపై నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఉద్యోగం యొక్క వివరాలు మరియు ఇతర వివరాలు SAI వెబ్‌సైట్ http://sportsauthorityofindia.nic.in పై అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు చేయడానికి షెడ్యూల్ ఈ క్రింద ఇవ్వబడింది.

i. దరఖాస్తు ఫారం దాఖలు యొక్క తేది : 24.07.2025
ii. దరఖాస్తు ఫారం దాఖలుకు చివరి తేది : 07.08.2025 (సా.05.00 గం.)

డిప్యూటీ డైరెక్టర్
రిక్రూట్‌మెంట్ సెల్
SAI హెడ్ ఆఫీస్

CBC 47103/12/0003/2526



దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in

టెండరు నం. GTL-EM-04 & 05-2025-26 తేదీ: 30.07.2025 PUB/0921

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు ఈ క్రింది పనుల నిమిత్తం ఇ-టెండర్లను కోరుతున్నారు.

క్ర.సం.: 01. టెండర్ నం: GTL-EM-04-2025-26. పని యొక్క పేరు: DLS/గుంతకల్: ప్రస్తుతం ఉన్న HR బే, TM బే, మరియు TG బేలో ఫ్లోరింగ్ అభివృద్ధి కొరకు ప్రతిపాదన-విద్యుత్ ఏర్పాటు. సుమారు విలువ (రూ): 1,23,44,469.75.

క్ర.సం.: 02. టెండర్ నం: GTL-EM-05-2025-26. పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్ 1. తిరుపతి - పాతాల కార్యాలయం SSE-Pway బదులుగా స్టోర్ డిపోతో సహా తిరుపతి వద్ద SSE/P.Way యొక్క నిర్మాణానికి ప్రతిపాదన-విద్యుత్ ఏర్పాట్లు. 2) ADEN/RU పరిధి క్రింద RU, KHT, VKI & VDD స్టేషన్ల వద్ద సిబ్బంది క్వార్టర్స్‌లో వివిధ స్టాఫ్ సౌకర్యాల అభివృద్ధి-విద్యుత్ ఏర్పాట్లు. 3) ADEN/ATP సబ్ డివిజన్‌లో DMM & ATP వద్ద కాలనీలకు అభివృద్ధి-విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ (రూ): 63,68,221.12.

ముగింపు తేదీ మరియు సమయం : 19.08.2025 15:00 గం. వద్ద.

టెండర్ బిడ్డింగ్ కొరకు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క సవరణ ఏవైనా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును. టెండర్‌దారులచే ఉచితంగా టెండర్ డాక్యుమెంట్ http://www.ireps.gov.inకు నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

గమనిక : ఈ ఇ-టెండర్‌లో పాల్గొనుట/ బిడ్‌కు టెండర్‌దారుడు చెల్లుబాటు గల DSC కలిగి వుండవలెను. (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్).

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్.

నం. DY.CEE-GS-BZA-24-2025-26 తేదీ: 29.07.2025 PUB/0922

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు క్రింది పనుల కొరకు టెండరింగ్ యొక్క బహిరంగ టెండర్/సింగిల్ ప్యాకెట్ పద్ధతిలో ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.: 01. టెండర్ నం: BZA-GSU-Elec-24-2025-26. తేది: 28.07.2025. పని యొక్క వివరణ : BZA డివిజన్-విజయవాడ డివిజన్ యొక్క అనకాపల్లి యార్డ్ వద్ద OHE సవరింపు పనులు మరియు డౌన్‌సైడ్‌పై ప్రతిపాదిత అదనపు లూప్ లైన్ కొరకు రెగ్యులేటెడ్ OHE- కన్వెన్షనల్ టైప్ 25KV యొక్క ఏర్పాటు. టెండర్ విలువ (రూ): 2,04,24,286.10. బయానా : (రూ): 2,52,100.00. పూర్తి చేయు కాలం : 09 నెలలు, టెండర్ ఫారం ధర: (రూ): నిల్. ముగింపు యొక్క తేదీ, సమయం : 21.08.2025 మ.15:00గం.

1. బిడ్ డాక్యుమెంట్ కొరకు మరియు ఇతర వివరాలకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి.
2. బయానా యొక్క చెల్లింపు, IREPS లో ఆన్‌లైన్ అందుబాటులో చేసిన చెల్లింపు గేట్‌వే సౌకర్యాలు/నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించవలెను. (లేదా) బిడ్ సెక్యూరిటీకి బ్యాంక్ గ్యారంటీ, మేన్యువల్‌గా FA & CAO/Con/S.C. రైల్వే సికింద్రాబాద్ వారి యొక్క పేరిట దాఖలు చేయవచ్చును.
3. టెండర్‌దారులు, టెండర్ యొక్క ముగింపుకు ముందు పదిహేను రోజులలో టెండర్ దాఖలు/బిడ్డింగ్ కాలంలో ఆన్‌లైన్‌లో వారి ఆఫర్స్‌ను దాఖలు చేయవచ్చును.
4. టెండర్‌దారులు టెండర్ దాఖలు/బిడ్డింగ్ కాలం యొక్క ప్రారంభం యొక్క తేది వరకు (ఆన్‌లైన్ మాత్రమే జారీ) ఏ సవరణ కైనా పరిశీలించవలెను.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతిశక్తి, విజయవాడ.

ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా) PUB/0923

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ పద్ధతిలో ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.: 1. NIT NO: C/E.29/TRD/SC/35/2025-26, పని యొక్క పేరు: టెండర్ నం.: C/E.29/TRD/SC/35/2025-26 తేదీ: 07.07.2025 SC డివిజన్ : ASAF-RECH, HSP-NKD & YP-KMT సెక్షన్‌లో ABS పనులకు సరఫరా వద్ద 25KV యొక్క ఏర్పాటు. "SCRపై GD/GQ రూట్స్ (BPQ-MTMI 391 కిమీలు)పై బ్లాక్ ఆప్టిమైజేషన్ సిస్టమ్ మరియు ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్/ఇంటర్ ఫేసింగ్ సెంట్రలైజ్డ్ కంట్రోల్ సిస్టమ్ యొక్క ఏర్పాటు "(వర్క్ కోడ్: 008071)" విలువ :- అంచనా ధర (రూ): 3,15,27,711.30. పూర్తి చేయు కాలం : 120 రోజులు. ముగింపు యొక్క తేదీ, సమయం : 22.08.2025 మ.15:00గం.వద్ద

1. బిడ్ డాక్యుమెంట్ కొరకు మరియు ఇతర వివరాలకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.inకు లాగిన్ అవ్వండి.
2. టెండర్‌దారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మేన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
3. కాగోరు టెండర్‌దారులు అందరూ టెండర్ ఫారం ధర మరియు బయానాను ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా మాత్రమే చెల్లించవలెను.
4. ఎటువంటి కారణం చెప్పకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు రిజర్వ్ అయివున్నది.
5. కాగోరు టెండర్‌దారులు అందరూ, GSTIN గుర్తింపు నం.ను పొందవలసినదిగాను మరియు వారి ఆఫర్‌లతో సహా దాఖలు చేయవలసినదిగా సూచిస్తున్నాము.
6. టెండర్‌దారులు టెండర్‌దాఖలు కాలం యొక్క ప్రారంభం యొక్క తేది వరకు ఏవైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ అయినవి) పరిశీలించవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ TRD/సికింద్రాబాద్.
A1136

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

వార్త

కొందరు గొప్పవారుగా జన్మిస్తారు. మరి కొందరు గొప్పవారుగా జీవిస్తారు. ఇంకా కొందరు గొప్పవారుగా తయారవుతారు.

-ఫ్రాంక్లిన్

# రక్తసిక్తమవుతున్న రహదారులు

దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతాభావం పెరిగిపోతున్నది. అన్నెంపున్నెం ఎరుగుని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు. యేటా వేలాది మంది అసువులు భాస్తున్నారు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే 2001-2020 వరకు తొంభైఆరు లక్షల, అరవైరెండువేలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ఇరవైమూడు లక్షల, ఇరవైఐదువేల మంది మృత్యువాతపడినట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇక క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో దాదాపు ముప్ఫైవేల ప్రమాదాలుచోటు చేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యుతో పోరాడి రోడ్లపైనే ప్రాణం వదిలినవారెందరో ఉన్నారు. మొన్న శనివారం తెలంగాణలోని రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇలా సకాలంలో వైద్యం అందక తండ్రికూతురు ఇద్దరూ ప్రాణాలు వదిలిన హృదయవిదారక సంఘటన చోటు చేసుకున్నది. ఇంజినీరింగ్ కాలేజీలో చివరి సంవత్సరం చదువుతున్న ఏకైక కుమార్తెను కాలేజీ బస్సు ఎక్కించేందుకు ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయలుదేరి పట్టణ కూడలి వద్దకు వచ్చేసరికి ఒక ట్యాంకర్ ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో తీవ్ర గాయాలైన తండ్రి దూరంగా పడిపోగా కుమార్తె లారీ చక్రాల కింద ఇరుక్కుపోయింది. ఒకవైపు క్షతగాత్రుడైన తండ్రి, మరొకవైపు చక్రాల కింద నలిగిపోతూనే ఆ యువతి తమను కాపాడాలంటూ చేసిన ఆర్తనాదాలు చూపరులను కలచివేశాయి. ఒకపక్క తీవ్ర రక్తస్రావం అవుతున్నా తన ఇంటికి సమాచారం అందించాలని ఆమె తన సెల్‌ఫోన్‌ను అందించింది. ఆ తర్వాత అందరు కలిసి బయటకు తీసి ఆస్పత్రికి తరలించేలోపే తండ్రి కుమార్తెలు ఇద్దరూ మరణించారు. భర్తను, ఏకైక కుమార్తెను కోల్పోయిన ఆ ఇల్లాలు వేదనను వర్ణించడానికి మాటలు అందవు. అదే రోజు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ముగ్గురు పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు డిఎస్పీలు అక్కడికక్కడే మరణించగా మరొక అడిషనల్ ఎస్పీతోపాటు డ్రైవర్ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రెడ్డి చెరువు కట్టపై ఈ నెల పదమూడోతేదీ జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది కూలీలు మరణించగా మరో పన్నెండు మంది గాయపడ్డారు. రాజంపేట మండలం ఇస్కపల్లి గ్రామ పరిసరాల్లోనే తోటల నుంచి మామిడి కాయలు కోసుకొని మార్కెట్‌కు వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తాపడింది. పైభాగాన కూర్చొని ఉండడం వల్ల లారీ ఒక్కసారిగా తిరగబడడంతో మామిడి కాయలన్నీ వారిపై పడ్డాయి. ఊపిరి ఆడక కొందరు, మరికొందరు దెబ్బలతో మృతిచెందగా ఇంకొందరిని ఆస్పత్రికి తరలించారు. అక్కడ కూడా సకాలంలో సహాయం అంది ఉంటే మామిడి కాయల కింద ఉన్నవారిని బయటకు తీసే అవకాశంఉండేదని అంటున్నారు. అమెరికా లాంటి దేశాల్లో ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలా నిత్యం రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయిన వారిలో అధిక శాతం పద్దెనిమిదేళ్ల, ముప్ఫైయేళ్ల వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడో, చేతికి అంది వస్తున్న వారిని కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితి వింటుంటే ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు చూస్తుంటే ద్రవించని హృదయం ఉండదు. యేటా వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. అన్నిటికంటే ముఖ్యంగా మద్యం ఈ ప్రమాదాల్లో కీలక పాత్ర వహిస్తున్నది. చివరకు పిల్లలను స్కూళ్లకు తీసుకువెళ్లే బస్సుల వాహనదారులు కూడా కొందరు మద్యం మత్తులో ఉన్నారంటే ఏమనుకోవాలి. మొన్న ఈ మధ్య హైదరాబాద్ నగరవ్యాప్తంగా చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. ఇలా పిల్లలను పాఠశాలలకు చేరవేస్తున్న బస్సు డ్రైవర్లలో పద్నాలుగు మంది, ఆటో డ్రైవర్లలో ఇరవై ఆరు మంది పూర్తి మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించారు. ఇందులో కొందరు అయితే ఒళ్లు తెలియని పరిస్థితుల్లో ఉన్నట్లు కూడా సమాచారం. కేవలం మత్తు మైకంలో వాహనాలు తోలడం వల్ల దేశంలో 2022లో పదివేలకుపైగా ప్రమాదాలు జరిగితే 4,200మంది అసువులు బాశారు. మద్యం ద్వారా జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ప్రాణాలను లెక్క చేయడంలేదనిపిస్తున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించడం, లేక అలక్ష్యంతో వాహనాలు నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లో లాగా మరణానికి కారణమైన వాహన చోదకులు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

సందేహాన్ని ప్రశ్నించేవాడు ఆ సమయంలో మాత్రమే మూర్ఖుడు. అసలు ఎవరినీ ప్రశ్నించనివాడు జీవితాంతం మూర్ఖుడే.

జాన్సన్

మన శక్తియుక్తుల్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. వినాశనానికి కాదు.

షేక్స్పియర్

# గ్రామాల్లో కనిపించని ప్రభుత్వం!

ప్రజలు ఇవ్వనున్న ఫిర్యాదులకు 15 రోజుల్లోగా స్పందించాల్సిందే అన్న నియమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి. అధికారులు స్వయంగా సోషల్ మీడియాలో ప్రజల ఫిర్యాదులను చూసి స్పందించే విధంగా వ్యవస్థలు బలోపేతం చేయాలి. ఒక ప్రజాస్వామ్యంలో అధికారి పదవిలో ఉండడం మానవ సేవకే నిదర్శనం. ప్రజల కష్టాలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే అసలైన పబ్లిక్ సర్వీస్. నేరుగా ప్రజలను కలిసే అధికారులే నమ్మకాన్ని కలిగిస్తారు. వారి మాటలకు బలం వస్తుంది. వారు తీసుకునే చర్యలకు ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ప్రజలకు దగ్గరగా ఉండే విధానాలు, బాధ్యతాయుత పాలన లేకుంటే ప్రజాస్వామ్యమే ఖాళీ నినాదంగా మిగులుతుంది. అధికారులు కార్యాలయాల్లోనే కాకుండా ప్రజల మధ్యకు వెళ్లి, వారి బాధలు తెలుసుకొని, తక్షణమే స్పందించగలగాలి. అప్పుడే నిజమైన ప్రజాపాలన సాధ్యమవుతుంది.



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయ్యాయి. రాష్ట్ర ఏర్పాటు సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆశలు, కలలు వేరు. కానీ వాస్తవిక పాలన మరోలా ఉంది. పాలనావ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండాలని భావించి కొత్త జిల్లా కేంద్రాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేశారు. కానీ అసలు లక్ష్యం అయిన ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటిని పరిష్కరించడం అనే ప్రధాన అంశం మాత్రం అధికార యంత్రాంగానికి మరచిపోయిన పనిఅయింది. ఇప్పటి పరిపాలన వ్యవస్థలో అనేకమంది తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్లు వాస్తవంగా ప్రజల అవసరాలను ఎదుర్కొనాల్సిన బాధ్యతలు ఉన్నప్పటికీ, వారు కార్యాలయాల్లోనే పరిమితంఅవుతూ ప్రజలకు అందుబాటులో లేకపోవడం గమనార్హం. ప్రజా సమస్యలు తెలుసుకోవాలంటే తాము గ్రామాల్లోకి, బస్తీల్లోకి వెళ్లి పరిశీలించాల్సిన అవసరం ఉంది. కానీ చాలా మంది అధికారులు ఫీల్డ్ విసిట్‌లు చేయకుండా, ఎయిర్ కండీషన్ గదుల్లోంచే పరిపాలన నిర్వహిస్తున్న పరిస్థితి ఏర్పడింది. తహసీల్దార్ స్థాయి నుంచి కలెక్టర్ స్థాయి వరకు ఉన్న అధికారులలో కొందరు తప్ప మిగతావారంతా దాదాపు ఆఫీసులో పనులకే పరిమితం అవుతున్నారు. ఫలితంగాగ్రామాల్లో భూమి సమస్యలు, రేషన్ కార్డుల తడబాటు, సంక్షేమ పథకాల అమలులో తలెత్తుతున్న లోపాలు అధికారుల దృష్టికి రాకుండానే ఉంటున్నాయి. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినా, వాటిని కేవలం ఫైల్ నిప్పులు పేర్చే స్థాయిలో పరిష్కరించే ప్రయత్నమే జరుగుతోంది. ఇతరంగా చూస్తే, ప్రజలపై ప్రత్యక్ష నిఘా లేకపోవడం వల్ల స్థానిక అధికారులు, విలేజ్ సెక్రటరీలు, రెవెన్యూ సిబ్బంది తాము అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అవినీతి పెరుగుతోంది. పై స్థాయి అధికారులు ప్రజల మధ్యకి వస్తేనే అటువంటి లోపాలు వెలుగులోకి వస్తాయి. కానీ అధికారులు తమ భద్రత, కార్యాచలు, 'ప్రోటోకాల్'ల పేరిట బయటకు వెళ్లడం మానేయడం వల్ల ప్రజాస్వామ్య సంబంధ పరిపాలన దెబ్బతింటోంది. పదవుల్లో ఉండే ప్రతి అధికారికి ప్రజల పట్ల నైతిక బాధ్యత ఉంటుంది. కార్యాలయంలో కూర్చొని కాకుండా, వారంలో కనీసం రెండు రోజులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు స్వయంగా విన్నప్పుడే పరిపాలనలో నైతిక బలం ఏర్పడుతుంది. ప్రజలపై నేరుగా గమనిక పెడితేనే అర్థవంతమైన పాలన సాధ్యమవుతుంది. అధికారులు ఆఫీసుల్లో నుంచే పరిమితమైతే, పాలన అర్థాంతరంగా మారుతుంది. అధికారాల కొరత, స్టాఫ్ లేమి అనేది గ్రామీణ పాలనలో ఒక పెద్ద సమస్యగా మారుతోంది. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వల్ల ప్రజలకు అవసరమైన సేవలు ఆలస్యమవుతున్నాయి. పటేల్స్, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు లేకపోవడం వల్ల నిత్య సేవలు నిలిచిపోతున్నాయి. వ్యవసాయ శాఖలో వ్యవసాయ అధికారుల కొరత రైతులకు సలహాలు, సహాయం అందే విధానాన్ని తగ్గిస్తోంది. ఈ ఖాళీలు వెంటనే నింపకపోతే, ప్రజల పనులు పెండింగ్ అయ్యి, పాలనపై నమ్మకం తక్కువవుతుంది. ప్రభుత్వం దీన్ని అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రజలకు డిజిటల్ పాలన అందుబాటులోఉందా? ప్రభుత్వాలు 'డిజిటల్ ఇండియా' 'ఈగవర్నెన్' వంటి కార్యక్రమాలద్వారా పౌరులకు సేవలు వేగంగా, పారదర్శకంగా అందించాలన్న ఆశయంతో ముందుకొస్తున్నాయి. రేషన్, పెన్షన్, విద్య, ఆరోగ్య సేవలు ఇలా అన్నింటికీ సంబంధించి మొబైల్ యాప్‌లు, పోర్టల్స్ అందుబాటులోకి తీసుకువచ్చాయి. కానీ ఇవి నిజంగా గ్రామీణ ప్రజలకు ఉపయోగపడుతున్నాయా? గ్రామాల్లో



ఇప్పటికీ అనేకచోట్ల స్థిరమైన విద్యుత్ సరఫరాలేదు. మొబైల్ సిగ్నల్ బలహీనంగా ఉండటం, ఇంటర్నెట్ వేగం తక్కువగా ఉండటం వల్ల, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. ఒక వృద్ధుడు పెన్షన్‌కోసం అప్లైచేయాలన్నా, ఓ మహిళ రేషన్‌లో సమస్యకు ఫిర్యాదు చేయాలన్నా - అంగలార్చాల్సిందే. యాప్‌లలో లోడవ్వకపోవడం, ఒటిపిరాకపోవడం, సాంకేతిక సమస్యలు సాధారణమే. పైగా, చాలామంది గ్రామస్తులకు యాప్‌లు ఎలావాడాలో తెలీదు. ఈ నేపథ్యంలో, అధికారులు గ్రామాల్లోకి వచ్చి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పుడు మొబైల్‌యాప్ లేదా పోర్టల్ వాడలేకపోయినా, సమస్య ఎక్కడ చెప్పాలో గ్రామస్థులకు స్పష్టత లేదు. అధికారుల డిజిటల్ మాయాజాలం ప్రజలకు నిరాశను మిగులుస్తోంది. గ్రామీణ ప్రజల డిజిటల్ సౌకర్యాలపై నిజమైన అధ్యయనం లేకుండా, కేవలం గణాంకాల కోసం ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నట్టుగా చూపించడం ప్రమాదకరం. ప్రజలు తమ సమస్యల పరిష్కారాల కోసం అధికార కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, అక్కడ వారిని ఎదుర్కొనే విధానం మాత్రం నిరాశ కలిగించేలా మారుతోంది. అధికారుల తీరులో ప్రజల పట్ల గౌరవం కాకుండా, అధికారపు అహంకారం నిండిపోయినట్టుగా అనిపిస్తోంది. సమస్యలతో వచ్చిన పౌరులకు సరైనసమాధానం చెప్పకుండా, వారికి ఏకపక్షంగా తలుపులు మూసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపోటువలె మారుతోంది. ప్రజల సేవకులుగా ఉండాల్సిన వారు అధికార ధోరణితో ప్రవర్తించడం అసహనానికి దారితీస్తోంది. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం అత్యవసరం. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులుగా సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మండల స్థాయి నాయకులు పనిచేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అధికారులకు వినతుల రూపంలో అందజేస్తుంటారు. కానీ చాలా సందర్భాల్లో అధికారులు ఆ వినతులను పట్టించుకోవడం లేదు. ఇది ప్రజాప్రతినిధుల సామర్థ్యాన్ని ప్రశ్నించేలా చేస్తోంది. స్థానికంగా ఉండే సమస్యలు మంచినీటి కొరత, డ్రైనేజీ సమస్య, రహదారి మరమ్మతులు వంటి వాటికి సత్వర పరిష్కారం లభించకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే స్థానిక నేతల వినతులను అధికారులు గౌరవించకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంది. అందుకే అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలను సమర్థవంతంగా పరిశీలించి, వాటిపై స్పందించాల్సిన అవసరం ఉంది. అధికారులు ప్రజల వద్దకు రాకపోవడంతో, గ్రామాలు పట్టణాల స్థాయిలో నీటికొరత, డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల ఘోర స్థితిగతులు వంటి ప్రాథమిక సమస్యలే కలెక్టర్ దృష్టికి రాకుండా మిగిలిపోతున్నాయి. ఫీల్డ్‌లోకి వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకునే విధానం లేకపోవడం, మధ్యస్థాయి అధికారుల నివేదికలపై మాత్రమే ఆధారపడటం వల్ల సమస్యలు అసలు రూపంలో తెలియకపోతున్నాయి. దీనివల్లప్రజల ఇబ్బందులు పెరిగిపోతుండగా, పాలన మాత్రం ఫైలులపైనే నడుస్తోంది. ఇకధాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమవుతున్నాయి. రైతులు అనేక కష్టాలతో పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొచ్చినా, కొనుగోలు కేంద్రాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు వారి ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. వర్షాల కారణంగా ధాన్యం కొంతమేర తడిసిపోవడం సహజం. కానీ, అధికారులు సడలింపులు లేకుండా కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు మూడోపార్టీ వ్యాపారుల వద్ద కనీస ధరకు కూడా రాని ధరకు విక్రయించాల్సిన పరిస్థితిలో ఉన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద బాధ్యత వహించాల్సిన అధికారులు ఫీల్డ్‌కి రావడం లేదు. దీంతో రైతులు అక్కడ గంటల తరబడి నిలబడాల్సిన, వారి సమస్యలు వినడానికి ఎవరూ లేకపోవడం గమనార్హం. ప్రజలు ఇవ్వనున్న ఫిర్యాదులకు 15 రోజుల్లోగా స్పందించాల్సిందే అన్న నియమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి. అధికారులు స్వయంగా సోషల్ మీడియాలో ప్రజల ఫిర్యాదులను చూసి స్పందించే విధంగా వ్యవస్థలు బలోపేతం చేయాలి. ఒక ప్రజా స్వామ్యంలో అధికారి పదవిలో ఉండడం మానవ సేవకే నిదర్శనం. ప్రజలకష్టాలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే అసలైన పబ్లిక్ సర్వీస్. నేరుగా ప్రజలను కలిసే అధికారులే నమ్మకాన్ని కలిగిస్తారు. వారి మాటలకు బలం వస్తుంది. వారు తీసుకునే చర్యలకు ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ప్రజలకు దగ్గరగా ఉండే విధానాలు, బాధ్యతాయుత పాలన లేకుంటే ప్రజాస్వామ్యమే ఖాళీ నినాదంగా మిగులుతుంది. అధికారులు కార్యాలయాల్లోనే కాకుండా ప్రజలమధ్యకు వెళ్లి, వారి బాధలు తెలుసుకొని, తక్షణమే స్పందించగలగాలి. అప్పుడే నిజమైన ప్రజాపాలన సాధ్యమవుతుంది. ●

# సీనియర్ సిటిజన్ కార్డుల నిలిపివేత సమంజసమా!

డాక్టర్ నీలం సంపత్

అరవై ఏళ్ల పాటు వారి కుటుంబాలతో పాటు సమాజ నిర్మాణంలో క్రియాశీలక భూమికను నిర్వర్తించి, ఎనలేని సేవలు అందించిన వయోవృద్ధుల సంక్షేమం కోసం, వారితో పాటు రాష్ట్రంలో ప్రత్యేక కేటగిరికి చెందిన వికలాంగులు, ట్రాన్స్ జెండర్‌లకు సైతం ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేయడం ద్వారా ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోపాటు బస్ ప్రయాణంలో, రైలు ప్రయాణంలో, విమాన ప్రయాణంలోనూ నిర్దిష్ట రాయితీలను సమకూర్చాలనే ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమే. సదరు ప్రభుత్వ పథకాల అమలుకు, సదుపాయాలను అనుభవించడానికి సీనియర్ సిటిజన్ కార్డులను కలిగివుండాలనే షరతుని విధించి వాటి జారీబాధ్యతను జిల్లా మహిళా శిశు సంక్షేమ, వికలాంగుల ట్రాన్స్ జెండర్‌ల శాఖకు అప్పగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా నివసిస్తున్న వయోవృద్ధులైనా తమ నివాసాన్ని గుర్తించే ఆధార్ లేదా రేషన్ కార్డులతో పాటు వయస్సుని ధృవీకరించే స్కూల్ రికార్డుల ప్రకారం డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ, నగరపాలక సంస్థలు జారీ చేసే జననధృవీకరణ పత్రాలతో నిర్దిష్టదరఖాస్తు ఫారాన్ని సంబంధిత అధికారులకు సమర్పించడం ద్వారా సీనియర్ సిటిజన్ కార్డులను పొందవచ్చుననేది ప్రభుత్వ విధానం. ఈనేపథ్యంలో 3కోట్ల ఎనభై లక్షల పైచిలుకు జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో 11శాతంగా వున్న వయోవృద్ధులు ప్రారంభంలో సదరుకార్డులను పొందడానికి పెద్దగా ఆసక్తి చూపకపోవడం ఫలితంగా ప్రభుత్వం, ప్రింట్ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు సోషల్ మీడియాచేసిన విస్తృత ప్రచారం నేపథ్యంలో ఇటీవల సదరు కార్డులను పొందడం కోసం భారీ సంఖ్యలో వయోవృద్ధులు సంబంధిత శాఖ అధికారులను సంప్రదించడం ప్రారంభించారు. ప్రతిజిల్లాలో ఆయా జిల్లాల సంక్షేమ అధికారుల కార్యాలయాల్లో వందల సంఖ్యలో సీనియర్ సిటిజన్ కార్డులు సంతకాల కోసం కుప్పలు, కుప్పలుగా పడి వుంటున్నాయని అంటున్నారు. గత పదిహేను రోజుల క్రితం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సంబంధిత శాఖలో వున్న కార్డుల కోసం దరఖాస్తుదారులు జిల్లా అధికారులను సంప్రదించినప్పుడు ప్రభుత్వం సీనియర్ సిటిజన్ కార్డులను తాత్కాలికంగా నిలుపుదల చేయమని జూమ్ మీటింగ్‌లో రాష్ట్ర సంక్షేమ కమీషనం చెప్పినందున కార్డుల జారీని ఆపుతున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ ప్రక్రియను విజయవంతం చేయడం కోసం హెల్ప్ లైన్ నెంబర్‌ని నిర్వహిస్తుంది. సదరు నెంబర్‌ని సంప్రదించగా సీనియర్ సిటిజన్‌కార్డుల జారీ నిలుపుదలకు సంబంధించి తమ దగ్గర ఏ సమాచారం లేదని చెప్పడం అనేక అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర శాఖ అధికారుల నుండి ఎలాంటి వ్రాతపూర్వక ఉత్తర్వులు లేకపోయినా, కనీసం మౌఖిక ఆదేశాలు రాకపోయినా కేవలం జూమ్ మీటింగ్‌లో రాష్ట్రస్థాయి అధికారుల సూచనల ప్రస్తావనతో సీనియర్ సిటిజన్ కార్డుల జారీనిలుపుదల నిస్సందేహంగా వయోవృద్ధుల ప్రయోజనాలకు భంగం కలిగించడంతో పాటు వారిపట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగామారుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాల జారీతో సీనియర్ సిటిజన్ కార్డుల జారీ కొనసాగింపు లేదా రద్దుపట్లతమవైఖరిని స్పష్టంచేయాల్సిన అవసరం వుంది. ●

# ప్రజావాక్కు



## ఉద్యోగులకు బై బై చెప్పిన టాటా

ప్రముఖ ఐటీకంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఒకేసారి 12,200మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు ప్రకటించడం అందరినీ షాక్‌కి గురిచేసింది. ఆ సంఖ్య తన మొత్తం ఉద్యోగుల సంఖ్యలో రెండు శాతం. ఈ స్థాయిలో ఉద్యోగాలకు ఉద్వాసన పలకడం భవిష్యత్‌లో జాబ్ మార్కెట్‌లో జరగబోతున్నపరిణామాలకు తొలి సంకేతం. ప్రమాద హెచ్చరిక. ఉద్యోగాల తొలగింపు అన్నది ఒక ఐటీ రంగానికి, లేదాభారత్‌కి మాత్రమే సంబంధించిన కుదుపు కాదు. ప్రపంచవ్యాప్తంగా, అన్నిరంగాల్లో ఎదురవ్వబోయే కీలక మార్పులకు అద్దం పడుతుంది. ఐటీ రంగంలో ఇప్పటికే కృత్రిమ మేధప్రభావం వేగంఅందుకుంది. కోడింగ్‌లో ముప్పై శాతం మేరకు కృత్రిమ మేధ ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది. మిగతా రంగాల్లో కూడా దాని ప్రభావం విస్తృతమవుతోంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆరాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు గతప్రభుత్వం నాటిన చెట్లు, మొక్కలపై కూడా చూపిస్తున్నారు. గ్రామంలో ఎవరు ఎవరికి ఓటు వేసినా, వేయకపోయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనే భేదం లేకుండా మనకు ఓటు వేయమని వారిని ఏ ప్రభుత్వ పథకాలు ఇచ్చి వారిని ఆ ప్రభుత్వంపై మంచి అభిప్రాయం తీసుకురావాలని ఆలోచించాలి.

- పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

## వెల్‌నెస్ సెంటర్లో అందని సేవలు

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా హనుమకొండలోని మెటర్నిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేయబడ్డ వెల్ నెస్ సెంటర్‌లోనిత్యంవచ్చేవారికి పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు జర్నలిస్టులు నిత్యం వెల్‌నెస్ సెంటర్‌కి వస్తారు. కానీ అన్ని సేవలు అందుబాటులోకిరావడంలేదు. న్యూరో, పీడియాట్రిక్ డాక్టర్ లేకపోవడం వల్ల నానా యాతన పడుతున్నారు.

- కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఉన్నత వర్గాల వారికే ఉద్యోగాలా..

నిజానికిమ్యాథమెటిక్స్ ఎప్పుడూ ఇంగ్లీష్ మీడియంలోనే ఉన్నది. మాతృభాషలో అర్థం అవడానికి వీలుగా కొన్ని పదాలను కలుపుతూ ఉంటారు. ఇంగ్లీష్ టీచర్లు కూడా లెసన్స్ ఇంగ్లీష్ టు ఇంగ్లీష్‌లో చెప్పకుండా మాతృభాషలో ట్రెడిషనల్ టీచింగ్ ట్రాన్స్‌లేషన్ మెథడ్‌లోనే విద్యార్థినీవిద్యార్థులకు చేరువ కావడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. ప్లస్, మైనస్, ఈజీ ఈక్వల్ టు, ఎ స్క్వేర్, బి స్క్వేర్ మొదలగు పదాల్ని తెలుగులో ఎవరూ చెప్పలేరు. అవి ఇంగ్లీషులోనే చెబుతారు. ఫిజిక్స్ కూడా తెలుగు పదాలతో చెప్పలేరు సాధ్యమైనంత వరకు ఇంగ్లీష్ పదాలతో ఇంగ్లీష్ మీడియంలోనే చెబుతారు. నవోదయ, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మ్యాథమెటిక్స్ సైన్స్ ఇంగ్లీష్ మీడియంలో చెబుతూ సోషల్ స్టడీస్ మాతృభాషలో చెబుతారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ఖచ్చితంగా ఇంగ్లీష్ మీడియంలోనే ఉండాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## వృక్షో రక్షతి రక్షితః

శబ్ద, వాయుకాలుష్యంతో మానవుడు కకావికలం అవుతున్నాడు. ఇక పశుపక్ష్యాదుల సంగతి సరేసరి. ప్రకృతి అసమతుల్యత వైపుపయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడు మేలుకోలేదన్నవిషయం ఆందోళనకరం. ఇది ముమ్మాటికి మానవ తప్పిదం. మనం ఎంత భయంకర వాతావరణంలో ఉన్నామనేది ఏదో ఒకచోట పుడమి తల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం. అటవి సంపద, చెరువులు, భూగర్భజలాలు, ఇంకుడు గుంతలను పరిక్షించుకోవాలి. అభివృద్ధినెపంతో ఇష్టానుసారంగా పరిసరాలకు హాని తలపెట్టేపనులు ఇకనుంచి అయినా మానుకోవాలి. ప్రపంచ దేశాలకే పెను సవాళ్లుగా ఎదురవుతున్న గ్లోబల్ వార్మింగ్‌కై సమష్టి కృషితో ప్రయత్నించాలి.

-ఆర్.వెంకటేష్, బెంగళూరు

## పర్యవేక్షణ తప్పనిసరి

ప్రస్తుతం పాఠశాలలకు విద్యార్థులను చేరవేస్తున్న ఆటోల భద్రత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రైవేటు బస్సుల ఫీజులు భరించలేక, పల్లెలనుంచి సరైన రవాణా సౌకర్యాలు లేక చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటోల్లో పంపించక తప్పని పరిస్థితి. ఆటోడ్రైవర్ల అత్యాశ, అధికారుల పర్యవేక్షణాలోపం విద్యార్థుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నాయి. అతివేగం, ఎక్కువ మంది పిల్లలను ఎక్కిస్తే ఎక్కువ ఆదాయం అనే డ్రైవర్ల ఆలోచన ప్రధాన ప్రమాద కారణాలుగా మారుతున్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎపిలో బిసిల ఆశలు నెరవేరేనా!

కైలసాని శివప్రసాద్

తెలుగుదేశం పార్టీకి, రాష్ట్ర జనాభాలో 52 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతి జాతులవారికి విడదీయరాని అనుబంధం ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. 1982లో ఆవిర్భావం జరిగిన నాటి నుండి నేటివరకు గత 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ మనుగడకు, ఉన్నతికి ఉన్న బిసిల పాత్రను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. మా పార్టీ బిసిల పార్టీ అని స్వయంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానమే ప్రతినిత్యం చెపుతూ ఉంటుంది. ఈ వ్యాఖ్యలే టిడిపికి బిసిలకు ఉన్న అవినాభావ సంబంధానికి నిదర్శనంగా భావించవచ్చు. ఈ నాలుగన్నర దశాబ్దాలలో తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చెక్కు చెదరని రీతిలో పటిష్టంగా రూపుదిద్దుకుంది. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటివరకు సుమారు 23 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడం విశేషం. ప్రస్తుతం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉంది. ఇంకా నాలుగు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉంటుంది. అదేసమయంలో రాష్ట్ర రాజకీయాలతో పాటూ జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి తెలుగుదేశం పార్టీ చేరుకుంది. ఒక సందర్భంలో కొద్ది కాలం పాటూ దేశానికి దశ దిశ నిర్దేశించే పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా కూడా తెలుగుదేశం పార్టీ వ్యవహరించడం గొప్ప పరిణామం. జాతీయ స్థాయిలో లోక్‌సభ స్పీకర్, కేంద్రంలో మంత్రి పదవులు లాంటి ఉన్నత పదవులను అనేక పర్యాయాలు తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. ప్రధానమంత్రి, రాష్ట్రపతి లాంటి దేశ అత్యున్నత పదవుల నియామకాలలో కూడా తెలుగుదేశం పార్టీ చాలా క్రియాశీలకంగా వ్యవహరించింది. టిడిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలనలో అనుసరించిన సరికొత్త పంథా దేశానికే ఆదర్శంగా నిలిచింది. దేశంలో మొట్టమొదటి పర్యాయం రెండు రూపాయలకు కిలోబియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాలు, బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల కల్పన, మండల వ్యవస్థ ఏర్పాటు, పటేల్ పట్వారీ, రెడ్డి కరణం వ్యవస్థలను రద్దు చేయడం వంటి అనేక పాలనా సంస్కరణలు అమలు చేసి తెలుగుదేశం పార్టీ సంచలనం సృష్టించింది. సంక్షేమ పథకాలు, అభివృద్ధి సమ పాళ్లలో చేసి పాలనంటే ఇలా ఉండాలని టిడిపి దేశానికి చూపించింది. పాలనలో టిడిపి అనుసరిస్తున్న వైఖరినే దేశంలోని అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. అనేక విషయాలలో టిడిపి చూపిన దారిలోనే దేశాన్ని ఏలుతున్న పార్టీలు కూడా అనుసరించడం గమనార్హం. అదేవిధంగా పార్టీ వ్యవహారాలలో కూడా తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న నిర్ణయాత్మక నమూనా దేశంలోని జాతీయ రాజకీయ పార్టీలతో పాటూ, ప్రాంతీయ పార్టీలకు




మార్గదర్శకంగా మారిందని కచ్చితంగా చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీ అంతటి ఘనమైన చారిత్రిక నేపథ్యాన్ని పొందింది. కానీ గత నాలుగున్నర దశాబ్ధాలుగా టీడీపి జెండా మోస్తున్న వెనుకబడిన తరగతి జాతుల వారి జీవితాలలో మాత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో మార్పు రాకపోవడం బాధాకరం. నిజం చెప్పాలంటే బిసిల బ్రతుకులు నానాటికీ దిగజారిపోతున్నాయనేది నిర్వివాదాంశం. వెనుకబడిన తరగతి జాతుల వారందరి జీవనాధారం కులవృత్తులు. గత కొద్ది సంవత్సరాలుగా డ్రైవాష్, మెన్స్ బ్యూటీ పార్లర్, ఫ్యాబ్రిక్స్, రెడీమేడ్ డ్రస్‌లు లాంటి పేర్లతో దాదాపు బిసిల కుల వృత్తులన్నింటిలోకి కార్పొరేట్ సంస్థలతో పాటూ ఇతర పెట్టుబడిదారులు ప్రవేశించారు. దీంతో బిసిల బ్రతుకులు అగమ్యగోచరంగా తయారయ్యాయి. ఈదుర్భర పరిస్థితుల దృష్ట్యా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి బిసిలు తమ బ్రతుకులు బాగు చేస్తాయని, ప్రభుత్వాలపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా 2014-19 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారా చంద్రబాబు నాయుడిపై అధికంగా ఆశలు పెట్టుకొన్నారు. 2014 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధినేతగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బిసి డిక్లరేషన్ కూడా దానికి ఒక ప్రధాన కారణంగా తెలుస్తోంది. కానీ ఆ సమయంలో వారి ఆశలు అడియాశలు అయ్యాయి. 2019-24 మధ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన జగన్ మోహన్‌రెడ్డి బిసి కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడంతో బిసిల నోట్లో వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. దీంతో అప్పటి వరకు ప్రభుత్వం నుండి అందుతున్న అరకొర సాయం కూడా బిసిలకు అందకుండా పోయింది. 2024లో నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో బిసిల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్‌కు సారధ్యం వహిస్తున్నందువలన ఈ పర్యాయం తమ ఆశలు కచ్చితంగా నెరవేర్చి తమ జీవితాలలో వెలుగులు నింపుతారని బిసిలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మునుపటి కంటే ఎక్కువగా ఆశలు పెట్టుకోవడం గమనార్హం. బిసిలు చంద్రబాబు నాయుడుని కొత్త కోర్కెలు, గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. గతంలో ప్రకటించిన బిసి డిక్లరేషన్‌లో తెలుగుదేశం పార్టీ పొందుపరచిన హామీలు నెరవేర్చి తమను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి పరచమని బిసిలు కోరుతున్నారు. 2014 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బిసి డిక్లరేషన్ ద్వారా బిసి లకు ప్రతి సంవత్సరం 10 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడం, చేనేతలకు ప్రత్యేకంగా సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టడం, ఉద్యోగుల ప్రమోషన్లలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం, కాంట్రాక్టులలో బిసిలకు వాటా కల్పించడం, అన్నిరకాల నామినేటెడ్ పోస్టులలో 33 శాతం కేటాయించడం, స్థానిక సంస్థలలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను బిసి జనాభా ధామాషా ప్రకారం పెంచడం, ప్రతిసాధారణ ఎన్నికలలో 100శాసనసభా స్థానాలు కేటాయించడం, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక బడ్జెట్‌కొరకు, ప్రత్యేక బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటుకు, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడం కొరకు కృషి చేయడం వంటి ప్రధాన హామీలతో పాటూ ఇతర సంక్షేమ హామీలు అనేకం ఇవ్వడం జరిగినది. ఈ హామీలు అన్నీ నిజంగా నెరవేరిస్తే బిసిల జీవితాలలో వెలుగులు వస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ●

# కృష్ణానదికి పెరిగిన వరద

**కొల్లిపర,జూలై 31 ప్రభాతవార్త:** ప్రకాశం బ్యారేజీ నుండి 2 లక్షల 65 వేల క్యూసెక్కులు నీటిని కృష్ణానది దిగువకు విడుదల చేయటంతో మండల యంత్రాంగం అప్రమత్తం అయ్యారు.కొల్లిపర తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ..ఎస్ఐ కోటేశ్వరరావు,డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్ గురువారం మండలంలోని బొమ్మువానిపాలెం, కొల్లిపర,అన్నవరం గ్రామాల్లోని రేవులను సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు.కృష్ణానదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేసారు.పడవ నడిపే జాలర్లకు తగిన జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని ఆదేశించారు.వరద ఉధృతి కారణంగా లంక గ్రామాలకు ప్రజలు పడవలపై వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది.



అమరావతి వార్త

# లోగో పంపండి బహుమతి గెలవండి

**గుంటూరు తూర్పు, జులై 31 (ప్రభాతవార్త) :** మిషన్ గ్రీన్ గుంటూరు లోగో డిజైన్‌ల సమర్పణకు గడువు దగ్గర పడుతుందని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు., జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 5లోపు మీ సృజనాత్మక డిజైన్‌లను 9849908391 కు పంపవచ్చునన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ రహిత గుంటూరు లక్ష్యంగా పచ్చదనం పెంపు కోసం ఈ సీజన్‌లో 5లక్షల మొక్కలు నాటడం, పారిశుధ్య పనులలో మెరుగుదల వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేదం, నగరంలోక వచ్చే ప్రధాన మార్గాలు, జంక్షన్లు, ఐలాండ్స్, పార్క్‌లు, డివైడర్లపై పచ్చదనం పెంపు వంటి చర్యలు పగడ్బందీగా తీసుకుంటున్నామన్నారు. ఎఐ సాయం లేకుండా మీ సొంత నైపుణ్యంతో రూపొందించిన ఉత్తమ డిజైన్‌కు నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందజేస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# బలహీన వర్గాలను అండగా రాష్ట్ర ప్రభుత్వం,స్వచ్ఛంద సేవ సంస్థలు : కలెక్టర్ నాగలక్ష్మీ

**గుంటూరు, 31 జులై, ప్రభాతవార్త ప్రతినిధి**

షెడ్యూల్డ్ తెగల వారిని ఆదుకోవటానికి ఎవరు లేరని అనుకోవద్దని బలహీన వర్గాలను ఆదుకోటానికి వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సేవ సంస్థలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు.గురువారం ఉదయం పెదకాకాని మండలం నంబూరు



గ్రామంలోని ఎస్టీ (యానాది) కాలనీ వాసులకువర్షాలు పడుతున్నప్పుడు ఆసరాగా ఉండటానికి విలేజి రీ కన్స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ (జే.యం.జె స్వచ్ఛంద సేవాసంస్థలు పరదాపట్టాలను (టార్పాలిన్) పంపిణీ చేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.నంబూరు ఎస్టీ కాలనీ వాసులు ఇళ్ళ స్థలాలు లేక పడుతున్న బాధలు, కనీస అవసరాలు తీర్చుకొనే అవకాశాలులేవని, వర్షం పడినప్పుడు ఇళ్లల్లోకి నీరుచేరి పడుతున్న బాధలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళగా సమస్యలు స్వయంగా తెలుసికొనుటకు కలెక్టర్ కాలనీలో పర్యటించారు. అనంతరం జరిగిన సభలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ కాలనీలో పరిస్థితులు పరిశీలించడం జరిగిందని, ముందుగా ప్రభుత్వం ఏమైనా పథకాలు అమలుచేయాలంటే ఆధార్,రేషన్ కార్డులు కావాలని వాటిని ముందుగా ఇప్పిస్తానని తదుపరి ప్రభుత్వ పెంషన్లు ,తల్లికివందనం, ఆరోగ్య సేవలు నమోదు అవటానికి అవకాశం కల్పిస్తానన్నారు. చిన్న పిల్లలకి ఆధార్ కార్డులు ,స్కూల్ లో చేరేందుకు కుల ధృవీకరణ , ఇన్ కం సర్టిఫికెట్లు జారీ చేస్తామని, ఓటర్ కార్డులు మార్పు చేస్తామనితెలిపారు. పంచాయితీ సెక్రటరీ,ఎంపీడీవో కాలనీకి మంచినీటి సదుపాయం, కాలువలు, డ్రైనేజ్, శానిటేషన్‌రెగ్యులర్ గా పరిశీలించాలని ఆదేశించారు. ఎస్టీ కాలనీ వాసులు ముఖ్యముగా ఇళ్ల స్థలాలు కోరుతున్నారని, 65కుటుంబాలకు ఇవ్వటానికి రెండు ఏకరముల ప్రభుత్వ స్థలం కావాల్సి వుందన్నారు. ప్రస్తుతం ఈ కాలనీలోపట్టాలు పొందిన వారికి ఇళ్ళుకట్టుకోటానికి ప్రభుత్వం 2.5 లక్షల నుండి 3.25 లక్షల వరకు ప్రభుత్వంఇస్తుందని, దానితో ఇళ్ళు పూర్తి కాకుంటే వి.ఆర్.ఓ సంస్థ అధ్యక్షులు పాస్టర్ వేళంగిని రాజు పూర్తి చేయటానికిసాయం అందిస్తానని మాట ఇచ్చారని కలెక్టర్ అన్నారు. అనంతరం ఎస్టీ కాలనీ వాసులకు టార్పాలిన్ పట్టాలుకలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ డివిజినల్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ కలెక్టర్ ఎస్నాగలక్ష్మి తెలియజేసిన వాటిని 15 రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వం తరుపున ఏ ఏ పథకాలు వీరికి అందవలసి యున్నదో వాటిని అందించే ఏర్పాట్లు చేస్తామని, ముందుగా ఆధార్, రేషన్ కార్డులు, భర్త్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. ళి 5 జోన్ లో ఉన్న 24 మందిని అర్హులుగా పరిగణించిఇళ్ల స్థలాన్ని కేటాయించడం



జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి.డి ప్రసాద్, డిఎస్ డబ్ల్యూ ఎస్ మోహన్, పెద కాకాని మండలం ఎంపిడిఓశ్రీనివాసరావు, తాసీల్దార్ కృష్ణకాంత్, హౌసింగ్ ఏ.ఇ. రమేష్, పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసరావు, విలేజి రీకన్స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పాస్టర్ వేళంగినిరాజు, జే.ఎం.జె సంస్థ తరుపున సిస్టర్ మేరీకుమారి, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పై పట్టు బిగించిన తాలూకా పోలీసులు

# 13మంది అరెస్టు

**తెనాలి జూలై 31,(ప్రభాతవార్త) :** తెనాలి తాలూకా పోలీసులు గంజాయి ముఠాలపై పట్టు బిగించారు. తెనాలి డిఎస్పి బి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెనాలి డిఎస్.పి. జనార్ధన్ రావు మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు కొల్లిపర మండలం





బొమ్మువానిపాలెం వద్ద 13 మంది గంజాయి విక్రయాలు నిర్వహిస్తున్నట్టు సమాచారం ఉందని, నేతృత్వంలో తాలూకా సిఐ ఆర్. ఉమేష్, ఎస్సై కె. ఆనంద్, కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు తమ బృందాలతో, మెరుపు దాడులు నిర్వహించి, 13 విక్రయిదారులను కొనుగోలుదారులను అదుపులోకి



మంది గంజాయి విక్రయిదారులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 5కేజీల 200 గ్రాముల గంజాయి తో పాటు 80 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం తాలూకా స్టేషన్లో తీసుకున్నామన్నారు,వారిపై పీడి యాక్టు నమోదు చేస్తున్నామని, ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎస్పీ సతీష్ కుమార్ రివార్డులు ప్రకటించారని, అన్నారు. సందర్భంగా తాను కూడా వారిని అభినందిస్తు న్నానని డిఎస్పీ బి.జనార్ధన్‌రావు అన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ

# సంక్షేమ పథకాలు

**వినుకొండ,జులై31,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నా మని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం పట్టణంలోని 20వవార్డు కుమ్మరిబజార్‌లో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కూటమి నాయకులతో కలసి వార్డులోని ప్రతి



ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ ప థకాలు,అభివృద్ధి పనులు గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో రాష్ట్రం గాడితప్పితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమాన్ని సమపాళల్లో నడిస్తున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం పూర్తిగా నాశనం అయిందని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేశామని పేర్కొన్నారు. పింఛన్లు పెంపు,తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండరు పథకాలు అర్హులందరికీ అందించడం జరిగిందని చెప్పారు. వినుకొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పట్టణ తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం జరుగుతుందని అందకు ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తాం

## బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ

**బాపట్ల,జులై31,ప్రభాతవార్త:** రైతుల నుంచి మార్క్‌ఫెడ్ నాణ్యమైన పొగాకును కొనుగోలు చేస్తోందని జిల్లా కలెక్టర్ వెంకటమురళీతెలిపారు. జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లపై అధికారులతో కలెక్టర్ జె. వెంకట మురళీ మంగళవారం ఆరా



తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామన్నారు. మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేట్ కంపెనీలు కొనుగోలు చేస్తున్న పొగాకు రకాలపై కలెక్టర్ రేట్ ప్రాంగణంలో పొగాకు రకాలను పరిశీలించారు. రైతుల నుంచి మార్క్‌ఫెడ్ నాణ్యమైన పొగాకును కొనుగోలు చేస్తోందన్నారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో రూ.40 కోట్ల విలువైన బ్లాక్ బర్లీ కొనుగోళ్లు జరిగిందన్నారు. తొలి దశలో 14,800 టన్నుల కొనుగోలు లక్ష్యంగా ఉండగా, ఇప్పటికే 5,000 టన్నుల కొనుగోలు పూర్తయిందన్నారు. చిన్న, సన్నకారు రైతులు సుమారు 3వేల మంది తమ పొగాకును విక్రయించారన్నారు. త్వరలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని హామీ ఇచ్చారు.రైతులు ఎటువంటి అపోహలకు గురికావద్దన్నారు. రైతులు పండించిన చివరి ఆకు వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలో వెల్లంపల్లి, పొదిలి కొనుగోలు కేంద్రాల్లో కూడా బ్లాక్ బర్లీ కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోళ్లు జరుగుతున్నట్లు తెలిపారు.

# సాగర్‌కు తగ్గుతున్న వరద ఉధృతి

**విజయపురిసౌత్, జులై 31 ప్రభాతవార్త:** ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వస్తున్న వరద



ఉధృతి క్రమంగా తగ్గిన నేపథ్యంలో సాగర్ జలాశయం 26 క్రస్టుగేట్లు అయిదు అడుగుల మేర ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి 2,16,132 క్యూసెక్కుల నీరు వస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 585 అడుగులకు చేరింది. నాగార్జునసాగర్ జలాశయం నుంచి 2,43,409 క్యూసెక్కుల నీటిని కుడి, ఎడమ కాలువలు, ప్రధాన జలవిద్యుత్తు కేంద్రం ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు.

**పర్యటకుల సందడే సందడి**

సాగర్ అందాలను తిలకించేందుకు పర్యాటక ప్రేమికుల తాకిడి పెరిగింది. దీంతో వాహనాల రద్దీ కూడా పెరిగింది. పడిపోయిన బ్రిడ్జి దగ్గర, లాంచీస్టేషన్ పరిసర ప్రాంతాల్లో పర్యాటకులతో నిండిపోయింది. దీంతో కొద్దిగా వాహన రద్దీ, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు నదీ పరివాహక ప్రాంతాల దగ్గరకు పర్యాటకులను ఎవరినీ వెళ్లనివ్వకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## డ్రోన్‌ల వినియోగంలో ఎన్టీఆర్ పోలీసు కమీషనరేట్

# రాష్ట్రంలో ప్రథమ స్థానం

## డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,జులై 31,ప్రభాతవార్త:** డ్రోన్ల వినియోగంలో ఎన్టీఆర్ పోలీసు కమీషనరేట్ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని,సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. గురువారం విజయవాడ



సిపి కార్యాలయంలో సిపి రాజశేఖరబాబు అధ్వర్యంలో టెక్నాలజీ ఆధారిత ట్రాఫిక్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసేలా ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ విభాగానికి డ్రోన్లు,మోటారు వాహనాలు,బ్యాటన్లు,ఇతర ట్రాఫిక్ పరికరాలను అందించే కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తన చేతుల మీదుగా ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ విభాగానికి 14 డ్రోన్ కెమేరాలను,350 బ్యాటన్ లైట్స్‌ను,720 కాకి క్యాప్స్‌లను అందించారు. అనంతరం ఆయన 40 ట్రాఫిక్ పెట్రోలింగ్ మోటారు వాహనాలను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంను ఆయుధంగా చేసుకొని ఎన్టీఆర్ పోలీస్‌కమీషనరేట్ సాంకేతిక పరిజ్ఞానంలో దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. స్మార్ట్‌గా వ్యవహరిస్తూ టెక్నాలజీని ఉపయోగించి విజయవాడ సిటీ ట్రాఫిక్‌ను,నేరాలను నియంత్రణ చేయడంలో పోలీసు కమీషనర్ రాజశేఖరబాబు పని తీరు బాగుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధికారులు,సిబ్బంది ఛాలెంజ్‌గా తీసుకొని పని చేస్తున్నారని, ట్రాఫిక్ నియంత్రణలో అస్త్రం టూల్ ఉపయోగించడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్నేషనల్ యోగాడే సందర్భంగా విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో అస్త్రం టూల్ ఉపయోగించి ట్రాఫిక్ నియంత్రించడంతో ఎక్కడా ఏ చిన్న సంఘటన జరుగకుండా విజయవంతమైందన్నారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేసా మని,విజయవాడలో ట్రాఫిక్ జాబ్ అనేది చాలా టఫెస్ట్ జాబ్ అని ఉదయం నుండి రాత్రి వరకు నిలబడి ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి వస్తుందన్నారు. కాలుష్యం,ఎండ,వానలు లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. చాలా అంశాల్లో ఎన్టీఆర్ జిల్లా పోలీసుల పని తీరు అందరికీ ఆదర్శంగా ఉందన్నారు. సిసి కెమేరాలు,డ్రోన్‌ల ద్వారా నేరాలు చాలా వరకు తగ్గాయన్నారు. విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ఆంధ్రకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తారని ప్రశంసించారు. అన్ని జంక్షణ్లలో ఏఐ ఆధారిత ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట్‌కు ప్రభుత్వం దాతల సహకారంతో పలు సాంకేతిక పరమైన పరికరాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రతి లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్‌కు ఒక డ్రోన్ ఇచ్చామని,వాటిని ఉపయోగించి పలు అసాంఘిక కార్యకలాపాలను గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పుడు రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ ఉప్తా చేతుల మీదుగా ట్రాఫిక్ విభాగానికి 14 డ్రోన్లను అందిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో అస్త్రం టూల్ ద్వారా సరి కొత్త పనితీరు ఉంటుందన్నారు. కమీషనరేట్ పరిధిలో ప్రతి గ్రామంలో సిపి కెమేరా ఉండేలాగా వేల సంఖ్యలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఆధునిక టెక్నాలజీ ఉపయోగించడం వలన ట్రాఫిక్ నియంత్రణతో పాటు,నాలుగు కీలక చోరీ కేసులను ఛేధించామని,ఇప్పుడు డ్రోన్‌ల ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిస్తామన్నారు. డ్రోన్స్ వినియోగం కోసం ప్రత్యేకంగా కొంత మంది సిబ్బంది శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు.ఈ డ్రోన్లను కమాండ్ కంట్రతోల్‌కు అనుసంధానం చేశామని, అన్ని చోట్లా సిసి కెమేరాలతో రాంగ్ డ్రైవింగ్‌ను గుర్తించలేమని,ఇటువంటి ప్రాంతాలతో పాటు వారధి,బ్యారేజి వంటి ప్రాంతాల్లో డ్రోన్ల పనితీరుతో మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ట్రాఫిక్,పెట్రోలింగ్ వాహనాలు,14 డ్రోన్‌లు,బ్యాటిన్‌లు డిజిపి చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ క్రమంలో సిపి పోలీస్ కమీషనర్ వచ్చిన తర్వాత నగరంలో ట్రాఫిక్ నియంత్రణలో తర్వాత టెక్నాలజీ ఆధారంగా తీసుకున్న పలు సంస్కరణలను, నగరంలో ట్రాఫిక్ రద్దీ ఏ విధంగా తగ్గింది,తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం సహకరించిన దాతలను దుశ్శాలువ, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కెజివి సరిత,తిరుమలేశ్వరరెడ్డి,కెఎం మహేశ్వరరాజు, ఎబిటిఎస్ ఉదయరాణి,ట్రాఫిక్ ఏడిసిపి ఎవిఎల్ ప్రసన్న కుమార్,ఇతర పోలీసు అధికారులు,దాతలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి-4 పథకంలో అందరిని భాగస్వాములు చేయండి

## పల్నాడు జిల్లా కలెక్టర్

**ఫిరంగిపురం, జూలై 31 ప్రభాతవార్త :** స్వచ్ఛందంగా ముందుకు వచ్చినవారిని మాత్రమే పి-4 మార్గదర్శకులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన





అధికారులతో మాట్లాడారు. మార్గదర్శకులుగా చేరాలని ఎవరిని ఒత్తిడికి గురి చేయవద్దన్నారు. ఆర్థిక వనరులు, ఇతరులకు సహాయం చేయాలనే ఆసక్తి ఉన్నవారిని మాత్రమే ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు కలిపి రూ.7 వేలు అర్హులైన రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ప్రతి గ్రామంలో నిర్వహించాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డిఆర్ఓ మురళీ, ఆరోగ్య, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు డ్రోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చదలవాడ

నకరికల్లు, జూలై 31 ప్రభాతవార్త : రైతులకు ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో కిసాన్ డ్రోన్ గ్రూపుకు 80 శాతం సబ్సిడీతో డ్రోన్ పంపిణీ చేశామన్నారు. డ్రోన్ విలువ రూ.9.80 లక్షలు ఉంటుందని, ఇందులో 80 శాతం సబ్సిడీ



గురువారం డ్రోన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను కాపాడుకోవాలని ఈ సందర్భం గా ఆయన సూచించారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేస్తున్నారన్నారు. ఎన్ఎఫ్ఎస్ఎం పథకంలో ఇక్కుర్తి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. రామన్న పోతుందన్నారు. మిగిలిన 20 శాతం రూ.1.96 లక్షలు బ్యాంక్ రుణం మంజూరు చేసిందన్నారు. రైతులకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, ఏవో శాంతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల సేకరణలో ఇబ్బందులేమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జులై 31,ప్రభాతవార్త :** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, వ్యర్థాల సేకరణలో ఏమైనా ఇబ్బందులుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన తన పర్యటనలో భాగంగా కృష్ణలంక,సామిల్ రోడ్డు,పోస్టాఫీసు రోడ్డు,వెంకటరెడ్డి స్కూలు రోడ్డు,కృష్ణలంక సర్వీస్ రోడ్డులలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదన్నారు. కృష్ణలంక పారిశుద్ధ నిర్వహణ చేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి పనిముట్లు సరైనవి ఉన్నాయా లేదా,తోపుడు బళ్ళు సరిపడా ఉన్నాయా లేవా,వ్యర్థ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా,ప్రతి రోజు రోడ్లు పరిశుభ్రపరుస్తున్నారా లేదా డ్రైన్లలో వ్యర్థాలు తొలగిస్తున్నారా లేదా వంటి విషయాలపై ఆరా తీశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉన్నత స్థాయిని నిలబెట్టుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులు అందుకనుగుణంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.



## సాహిత్య జలపాతం రాచకొండ విశ్వనాథశాస్త్రి

**గుంటూరు కల్చరల్,జూలై 31,ప్రభాతవార్త :** మూడు దశాబ్దాల పాటు తెలుగు సాహిత్యంలో ఎన్నో మేలి పంటలు పండించిన రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనల నిండా సమాజ హృదయం ఉంటుందని,ఆయన సిసలైన ప్రజా రచయితని అవగాహన మనమూ పాడుదాం రండి ఆధ్వర్యంలో జరిగిన ప్రముఖ రచయిత రావిశా స్త్రి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నవారు నివాళులరి ్పంచారు.కార్యక్రమంలో ప్రముఖ విశ్లేషకులు ఏ.అమరాచారి మాట్లాడుతూ రాచకొండ విశ్వనాథ శాస్త్రి సామాన్యుల వెతలనీ,వ్యదలనీ,గాథలనీ బాధలనీ,అటు కోర్టుల బండారాన్ని,ఇటు ప్రభువుల దురాగతాన్ని తన రచనల్లో బాహాటంగా ఎండగట్టేడన్నారు.కళాసౌధ అధ్యక్షుడు బిళ్ళా అశోక్ మాట్లాడుతూ రావిశా స్త్రి ఎప్పుడు జనంతో ఉంటారు,వాళ్ళతో నిత్యం సంభాషిస్తూ ఉంటాడు,ఆయన రచనా వ్యాసంగానికి అదే జీవధాతువు అన్నారు.కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ,కవి వివి.రావ్,రచయిత జమదగ్ని,రావిశాస్త్రికి నివాళులర్పించారు.

# ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సిఎం పర్యటన దోహదం

## తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య

**రొంపిచర్ల, జూలై 31 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన దోహదం చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ కొరకు నిరంతరం కృషి చేసే ముఖ్యమంత్రి ఉండటం ప్రజలకు వరమన్నారు. చంద్రబాబు బ్రాండ్ కారణంగా సింగపూర్ నుండి పెట్టుబడులు పెద్ద ఎత్తున వచ్చేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. రాష్ట్రానికి రాజధాని అమరావతి



నిర్మించటంలో కూటమి ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమాలకు సింగపూర్ ప్రభుత్వం తన వంతు సహాయంతో పాటు రాష్ట్రంలో ఏర్పాటు చేసేపోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో భారీగా ఆ దేశ పెట్టుబడులు నియం చంద్రబాబు కృషితో రావటం జరుగుతుందన్నారు. దీని వలన మన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున లభిస్తాయన్నారు. ఒక వైపు చర్చల దశలో ఉన్న అక్కడి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి భాగస్వామ్యం అంగీకరం తెలపటం శుభపరిణామం అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల సాంకేతికత అందుబాటులోకి రావటం అభివృద్ధిలో పరుగులు పెట్టటం వంటివి మనకు మేలు చేసే పరిణామాలని ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య వివరించారు.

# ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్

**పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త:** ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటుందని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ అన్నారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో వైకల్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లలపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా వారు కూడా సామాన్యుల వలె తయారు



అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లలను ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం కూడా ఇలాంటి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారికి అవసరమైన పరికరాలు, తదితరాలను అందిస్తుందన్నారు. నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల నుంచి 80మంది పిల్లలను వారి తల్లిదండ్రులు వెంటబెట్టుకొని శిబిరానికి వచ్చారు. శిబిరానికి వచ్చిన చిన్నారులకు ఎలిమ్‌కో బృందం చిన్నారులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకరణాలు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా విభాగం సమన్వయకర్త ఎస్.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు జె.శివలక్ష్మి, ఐఈఆర్పీఎస్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలకు గుర్తింపు తెచ్చే పార్టీ జనసేన

## జిల్లా కార్యదర్శి దేశింశెట్టి సూర్య

**పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త:** కార్యకర్తలకు గుర్తింపు తెచ్చే, ఇచ్చే పార్టీ ఒక్క జనసేన పార్టీ మాత్రమేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దేశంశెట్టి సూర్య అన్నారు. మండల



పరిధిలోని చింతలపూడి, పట్టణంలోని 18,19వార్డుల్లో క్రియాశీల సభ్యత్వాలు తీసుకున్న కార్యకర్తలకు ఇంటింటికి వెళ్ళి ఇన్సూరెన్సు బాండ్లను, ఐడి కార్డులతో కూడిన సభ్య నమోదు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కార్యకర్తల కుటుంబాలకు భరోసాగా ఉండటం కోసమే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా బీమాతో కూడిన జనసేన క్రియాశీల సభ్యత్వాలను తీసుకొచ్చారన్నారు. ఎంతో బాధ్యతతో క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేశామని అంతే బాధ్యతగా ఇన్సూరెన్సు బాండ్లను తదితరాలను అందజేస్తున్నామన్నారు. జనసేన పార్టీ గ్రామ, వార్డు, బూత్ స్థాయిలో బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. అతి త్వరలో ఐదవ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభ మవుతుందని, ప్రతి ఒక్కరూ భాగస్వాములై సభ్యత్వాలను రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పక్కాగా జరుగుతున్నాయన్నారు. గత వైకాపా హయాంలో విధ్వంస పాలన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమూరి చందు, గుడివాడ బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీలో మౌలిక వసతులు కల్పించండి -ప్రజా సంఘాలు

**ఫిరంగిపురం, జూలై 31 ప్రభాతవార్త :** చిలకలూరిపేటరోడ్డులోని టిడ్కో హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ప్రజా సంఘాల నాయకులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, మస్తాన్‌వలి ప్రభుత్వానికి గురువారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం కాలనీ ఏర్పాటు చేసినప్పటికీ కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెద్దచెరువు నుండి క్రిందకు వచ్చే కత్వా నుండి మురుగునీరు భారీగా ఈ కాలనీపైకి వస్తున్నాయన్నారు. డ్రైన్లు లేకపోవడంతో గుంటల్లో నీరు నిలిచి దుర్వాసన వస్తుందన్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. కత్వాచెరువు నుండి వచ్చే నీళ్ళు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకున్న కూటమి ప్రభుత్వం

## వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకతను మూటకట్టుకుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ



నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండలంలోని శేకూరు, వీరానాయకునిపాలెం, శలపాడు గ్రామాల్లో గురువారం రాత్రి బాబూ షూరిటీ...మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వ పథకాలు ఏ మేరకు అందాయో అడిగి తెలుసుకొన్నారు. కూటమి ప్రభుత్వం ఇస్తామన్న ఆడబిడ్డ నిధి నెలకు రూ.15వందలు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20వేలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగభృతి ఏడాది అయినా అందించకుండానే అన్నీ ఇచ్చామని మంత్రులు చెప్తున్నారన్నారు. ఈ విధంగా చెప్పడం అంటే ప్రజలను మోసం చేయడం కాదా..? అని ప్రశ్నించారు. పేదల మనిషి జగనన్న ఐదేళ్ళ పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చారన్నారు. రెండు సంవత్సరాలు కరోనాతో ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా పథకాలను పక్కాగా అమలు చేశారన్నారు. నాలుగు దశాబ్దాలు అనుభవం అంటున్న చంద్రబాబు హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎన్నికల ముందు బటన్ నొక్కడం ఏముంది...ముసలమ్మ నొక్కిదంటూ ఎద్దేవా చేసిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు నొక్కలేకపోతున్నారో ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబు పాలన అంతా మోసాల మయమన్నారు. చంద్రబాబు ఎప్పుడే నిజం చెప్పడని, అధికారంలోకి వచ్చేందుకు అనేక అలవికాని హామీలను ఇస్తారని, అధికారంలోకి వచ్చాక వాటి గురించి పట్టించుకోరన్నారు. ఇప్పటికే ప్రజలంతా కూటమికి ఎందుకు ఓట్లేశామా..? అని ప్రశ్నించుకొంటున్నారన్నారు. చంద్రబాబు పథకాలు అమలు చేసినా అర్హులందరికీ అందవని కొందరికి మాత్రమేనన్నారు. చంద్రబాబుకు భగవంతుడు మంచి బుద్దిని ప్రసాదించి పథకాలన్నీ అమలు అయ్యేవిధంగా చూడాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాతంగి శ్యామల, శ్యాంబాబు, ఆళ్ళ శ్రీరామ్‌రెడ్డి, ముత్యమేశ్వరరావు, కొక్కిలిగడ్డ కిరణ్, భాస్కరరెడ్డి, చిర్రా అక్కిరెడ్డి, కటివరపు ఆశాజ్యోతి, శేషిరెడ్డి, శంకరరావు, జయపాల్‌రెడ్డి, యాతం మమత, తోమాటి శశికుమార్, గాలి వంశీ, మత్తయి సుమన్, చెన్నుపల్లి శ్రావణ్, గాలి సందీప్, శ్రీను, మాతంగి కుమార్, శశి, దొడ్డ శేషు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

## తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను అలవరచుకుని ఉన్నతులుగా ఎదగాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆశీర్వదించారు. స్థానిక నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో గురువారం ఇన్వెస్టర్స్ సెర్మనీ(విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యవసనాలకు అలవాటుపడకుండా చక్కగా చదివి సత్ప్రవర్తన కలిగిన విద్యార్థులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి విద్య ద్వారానే గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. పాఠశాల స్థాయిలోని విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం అనే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అబ్బుతాయన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విధంగా నడుచుకున్నట్లయితే విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు. మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలామ్ చెప్పినట్లుగా కలలు కనండి...వాటిని సాకారం అయ్యేవరకు విశ్రమించవద్దని చెప్పారన్నారు.



ఈ నినాదాన్ని విద్యార్థులు ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా విషయ పరిజ్ఞానం కోసం చదవాలన్నారు. ఏ విషయంలోనైనా అనర్గళంగా మాట్లాడగలిగే విధంగా విద్యార్థులు తయారు కావాలన్నారు. ఈ విషయంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎన్నికైన నాయకులకు అభినందనలు తెలిపారు. అనంతరం స్కూల్ యాజమాన్యం తహశీల్దార్ జియావుల్ హక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు జానీబేగ్, స్కూల్ ఏజిఎం శివనాగరాజు, ప్రిన్సిపాల్ భార్గవిదేవి, కోఆర్డినేటర్లు తిరుమలరావు, బేబిరాణి, ఖమర్ జహాన్, ఆర్ఎస్‌టి శ్రీను, ఎస్ఎస్‌టి పోలిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూజెండ్ల ఎంఈవోగా కాకర్ల సత్యనారాయణ బాధ్యతలు

**నూజెండ్ల, జులై 31,ప్రభాతవార్త:** సంతమాగులూరు గవర్నమెంట్ హై స్కూల్ నందు ఇంగ్లీష్ అసిస్టెంట్‌గా



పని చేస్తున్న కాకర్ల సత్యనారాయణ నూజెండ్ల మండల విద్యాశాఖాధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ఆయన్ను కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రవిచంద్ర,ఆఫీస్ సిబ్బంది,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్వేయర్లకు స్వమిత్వ సర్వేపై శిక్షణ

**నూజెండ్ల, జులై31,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, విలేజ్ సర్వేయర్లకు స్వమిత్వ శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎంపిపి మేడం జయరామిరెడ్డి, ఎంపిడివో ఉమాదేవి, డిప్యూటి



ఎంపిడివో సత్యనారాయణ,మండల సర్వేయర్ చండీరాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి, ఎంపిడివోలు సర్వే ప్రాధాన్యత, ముఖ్య ఉద్దేశ్యాలను తెలియజేశారు. పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలని ఎంపిపి పేర్కొన్నారు. గృహ యజమానులకు హక్కుల రికార్డులను అందించడం తద్వారా బహుళ ప్రయోజనాలు కల్పించడమే సర్వే లక్ష్యమని ఎంపిడివో తెలిపారు.

# పల్నాడు జిల్లా స్థాయి ఆట్యా-పాట్యా జూనియర్ మీట్‌లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

**రొంపిచర్ల, జూలై 31 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా స్థాయి ఆట్యా-పాట్యా జూనియర్ మీట్‌లో స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలవిద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అసోయేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి మీట్‌లో పాల్గొనేందుకు



నిర్వహించిన పోటీలలో కళాశాల తరుపున పాల్గొన్న ముగ్గురు ఎంపిక కావటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు,, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావులు తెలిపారు. బాలకల విభాగంలో బోరుగడ్డ సౌజన్య, షేక్ నజ్మా లు బాలుర విభాగంలో కాసా శ్రీనివాసరావులు మంచి ప్రతిభతో రాష్ట్ర పోటీలకు ఎంపిక కావటం జరిగిందన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కె రామ కోటేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, పి కృష్ణారావు, అచ్యుతరావు, పిడి రాయల ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి ఫార్మశీ కళాశాలలో స్నాతకోత్సవ వేడుకలు

**రొంపిచర్ల, జూలై 31 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఫార్మశీ కళాశాలలో బుధవారం స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ వీసీ కె గంగధర్ రావు, డా.అమిత్ అస్తానా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.




విద్యుర్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ ఫార్మశీ రంగం భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందన్నారు. ఫార్మాసిస్టుగా మాత్రమే కాకుండా పరిశోధకులుగా పరిశ్రమలలో ఎదిగే అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు.ఇండియాప్రపంచానికి ఔషధాలను పంపిణి చేసే ప్రముఖ దేశంగా ఎదుగుతుందన్నారు. సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలతో తమ కళాశాల విద్యార్థులు ముందుకు వెళ్తుతున్నారని పేర్కొన్నారు. సమాజానికి అవసరమైన నిపుణులు తమ కళాశాల నుండి పెద్ద సంఖ్యలో వస్తున్నారని వివరించారు. వేడుకలలో విద్యార్థులకు డీగ్రీలు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భార్గవ భూషణ్‌రావు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కే-రిడ్జ్ పాఠశాలలో ఎన్నికల నిర్వహణ పై అవగాహన

**నకరికల్లు, జూలై 31 ప్రభాతవార్త :** స్థానిక కే-రిడ్జ్ పాఠశాలలో ఎన్నికల నిర్వహణ పై అవగాహన కార్యక్రమం విద్యార్థులకు గురువారం నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌కి సంబంధించి ఎన్నికలు జరిగిన్నట్లు తెలిపారు. ఓటు బలమైన హక్కుగా తెలిపారు. ఎన్నికలలో పాల్గొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవటానికి ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని ఈ సందర్భంగా ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో టి విజయరాజు, హేమలత, బాబురావు, లక్ష్మణ్, అయ్యన్నలతో పాటుప్రిన్సిపాల్ బర్నబాస్, డైరెక్టర్ కె.నాసరయ్య, క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ పాల్గొని పర్యవేక్షించారు.

# రవాణాశాఖ కార్యాలయంలో మ్యాక్స్‌విజన్ ఉచిత కంటి వైద్యశిబిరం

**నకరికల్లు, జూలై 31 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో గురువారం డాక్టర్ రామలింగారెడ్డి




మ్యాక్స్ విజన్‌హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు డ్రైవర్లకు నిర్వహించారు. జిల్లా రవాణాశాఖధికారి జి సంజీవ్‌కుమార్ శిబిరంప్రారంభించారు. డాక్టర్ చెంచిరెడ్డి వారి హాస్పిటల్ సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్లకు అవసరమైన కంటి సమస్యలపరీక్షలు,పరిష్కారాలు, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్ళజోళ్లు అందించారు. కంటి చూపు లోపాల పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. కార్యక్రమంలో ఏఎంవిఐలు మనీషా, వంశీకృష్ణ, ఏవో సురేష్‌లు, మ్యాక్స్ విజన్ కో-అర్డినేటర్ వీరయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టణంలో రామ్‌రాజ్ కాటన్ స్టోర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నకరికల్లు, జూలై 31 ప్రభాతవార్త :** పట్టణంలోని మోర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్‌రాజ్ కాటన్ నూతన వస్త్ర దుకాణాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రారంభించారు. టిడిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి స్వాతిచౌదరి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ సాంప్రదాయ, నాణ్యమైన కాటన్ వస్త్రాలు ఆధునిక డిజైన్‌లతో లభించడం సంతోషమన్నారు. స్థానికులకు ఈ షోరూమ్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కాటన్ స్టోర్ నిర్వాహకులు వేముల వెంకటేశ్వరరావు, కస్తూరి విశాల్, జగదీశ్వర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారతదేశ సంస్కృతి, వారసత్వ విలువలను పెంచే ఆశయంతో ప్రజలకు అందుబాటులోకి ఈ వస్త్రా దుకాణాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాలో రెండు షోరూమ్‌లను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, నల్లపాటి రాము, కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన గణపవరం హైస్కూల్ ఉపాధ్యాయురాలు పద్మావతిని సత్కరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల, జులై31,ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలోని శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆదిరాల పద్మావతి గురువారం పదవి



విరమణ చేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఆమెకు అభినందన, వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. పదవి విరమణ చేసిన పద్మావతిని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మావతి గడచిన 36 సంవత్సరాల సుధీర్ఘకాలంలో జిల్లాలో ఎన్నో పాఠశాలలలో ఇంగ్లీషు ఉపాధ్యాయురాలిగి పనిచేసిన ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది,వారి భవిష్యత్‌కు బాటలు వేసిన పద్మావతికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణనాయక్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గణపవరం గ్రామ పార్టీ అధ్యక్షులు కెల్లంపల్లి అచ్చియ్య, టిడిపి నాయకులు గంగా శ్రీనివాసరావు, కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పద్మావతిని సత్కరించారు.


# 8వ వార్డులో సిసి రోడ్డు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

**చిలకలూరిపేటటౌన్, జులై31,ప్రభాతవార్త:** పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని యాదవుల బజార్‌నందు విజయాడైరినుండి సుభాని కిచిడి వరకు రోడ్డు ఎత్తు పెంచే కార్యక్రమాన్ని ఆ వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి శంకుస్థాపన చేశారు. మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వార్డు ఇన్‌చార్జి మురకొండ మల్లిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు తనుబొద్దు హరిబాబురెడ్డి, కొత్త కోటేశ్వరరావు, గంగాధర్, బాలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా నాయకులు చంద్ర ఆదినారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జుల్లై 31, ప్రభాతవార్త:** మండలంలోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర ఆదినారాయణ ఇటీవల మృతిచెందారు. కాగా ఆయన పెదకర్మను పట్టణంలోని నన్నపనేని కన్వెన్షన్ నందు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొని చంద్ర ఆదినారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, పిల్లి కోటి, కందుల రమణ, పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



# చంద్ర ఆదినారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, జులై31,ప్రభాతవార్త:** మండలం



లోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ఆదినారాయణ ఈ నెల 21వతేదిన మరణించారు. కాగా ఆయన పెదకర్మను పట్టణంలోని నన్నపనేని కన్వెన్షన్ నందు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాజశేఖర్‌తో పాటు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, చాపలమడుగు గోవర్ధన్ తదితరులు పాల్గొని ఆదినారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# 3న స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ జిల్లాస్థాయి విస్తృత సమావేశం

**గుంటూరు విద్య, జూలై 31,ప్రభాతవార్త :** 3వ తేది ఆదివారం స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ జిల్లాస్థాయి విస్తృత సమావేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరగనుందని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ తెలిపారు.స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్‌ను వివిధ జిల్లాల్లో మరింత బలోపేత దిశగా చేయడానికి,ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నాయకత్వాన్ని మరింతగా బలపరచడానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు.రానున్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టంగా నడపడానికి కార్యకర్తలను నాయకులను సమాయత్తం చేయడానికి ఈ సమావేశంలో దిశా నిర్ధేశం చేయడం జరుగుతుందన్నారు.షెడ్యూల్ కులాల ప్రజల ఆర్థిక సామాజికి సాంఘీక అభివృద్ధి ధ్యేయంగా స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ మొదటి నుంటి ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.ఎస్సీల ఉప వర్గీకరణలో మాదిగ ప్రజలకు సామాజిక న్యాయం అందించడానికి స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ చేసిన కృషి ఎనలేనిదన్నారు.ప్రతి కార్యకర్త నాయకులు ఈ విషయంలో కిందిస్థాయి నుంచి పోరాటం చేశారని వారి సేవలు మరువలేనివని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.3వ తేదిన జరిగే సమావేశానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు హాజరు కావాలని,వారు సూచనలు సలహాలు ఇవ్వాలని ఏసుబాబు మాదిగ విజ్ఞప్తి చేశారు.

# ఆర్వీఆర్ జేసి లో "సాల్వేజ్ ఆఫ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ఇన్ ఇండియా" పై సెమినార్

**గుంటూరు విద్య, జులై 31,ప్రభాతవార్త :** వ్యర్థాల రీసైక్లింగ్ విధానంలో సాంకేతిక ఆవిష్కరణ దిశగా విద్యార్థులు ఆలోచనలు చేయాలని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కంపెనీ సీనియర్ మేనేజర్ పి.రవి శంకర్ పేర్కొన్నారు .స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్ జేసి ఇంజనీరింగ్



కళాశాల్లో "సాల్వేజ్ ఆఫ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ఇన్ ఇండియా" అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని,జిందాల్ కంపెనీలో జరిగే రీసైక్లింట్ ప్రక్రియను,తద్వారా ఉత్పత్తయ్యే పవర్ సప్లయి విధానాన్ని వివరించారు.అభివృద్ధి చెందిన దేశాల్లో సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వ్యర్థాల విభజన,రీసైక్లింగ్,కంపోస్టింగ్ వంటి పద్దతులు విస్తృతంగా అమలు జరుగుతున్నందున, మనదేశంలో ప్రతిరోజు లక్షల టన్నుల్లో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో కాకుండా రీసైక్లింగ్ జరిగే ప్రాంతాలకు డంపింగ్ చేయడం ద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి జరపవచ్చని పేర్కొన్నారు. వ్యర్థాల రీసైక్లింగ్ ప్రక్రియ పర్యావరణాన్ని రక్షించే ప్రధాన మార్గమని స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా అభివృద్ధి చెందిన దేశాలకు ధీటుగా మన దేశాన్ని అగ్రస్థానంలో ఉంచేందుకకు విద్యార్థులు ముందుకు రావాలని సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,డాక్టర్ కె.రవీంద్ర,డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కంపెనీ జనరల్ మేనేజర్ పి.రామకృష్ణ,కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఏ.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

# జాన్ క్రిస్టియన్ ఫెడ్రిక్ హయ్యర్ కు ఘన నివాళులు

**గుంటూరు విద్య, జులై 31,ప్రభాతవార్త :** ఆంధ్రా సౌవార్తిక లూథరన్ సంఘం 184వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూలై 21, 2025 గురువారం ఏఈఎల్‌సి కార్యాలయ ఆవరణలో సంఘ స్థాపకుడు రెవ.డాక్టర్ జాన్ క్రిస్టియన్ ఫెడరిక్ హైయ్యార్ పరిచర్యను స్మరించుకుంటూ ఏఈఎల్‌సీ సిబ్బంది,ఫాదర్ హైయ్యార్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఫాదర్ హైయ్యర్ సేవా స్ఫూర్తితో ఉత్తేజింపబడి ఏఈఎల్‌సి ట్రినిటీ లూథరన్ సంఘ (కుగ్లర్ హస్పటల్) ప్రతినిధులైన గ్రేస్ సుదర్శనం,రెవ.జె.దైవాశీర్వాదం,బత్తుల లెనిన్ సహాకారంతో 50మంది హెచ్ఐవి పిల్లలకు నెలకు సరిపడు పౌష్టికాహార కిట్‌లను అందించారు.

# కలవరాన్ని సృష్టిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు

**గుంటూరు కల్చరల్, జూలై 31,ప్రభాతవార్త :** సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కోటి ఆశలతో ఆరంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.టిసిఎస్ ఒక్కటే 12వేల మందిని ఇంటికి పంపనుందని పిడుగులాంటి ప్రకటన టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేపిందని,ఒక్క టిసిఎస్ కాదు,ఇన్‌ఫోసిస్,హెచ్‌సిఎల్,విప్రో వంటి సంస్థలు అదేబాటలో ఉన్నాయని వార్తలొస్తున్నాయని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలు పటిష్టంగా అమలయ్యే లా చూడాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమగళం విప్పాలని విజ్ఞప్తి చేస్తుంది.

# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచిత వైద్య ఉపకరణాల నిర్ధారణ శిబిరం

**కొల్లూరు, జులై 31 (ప్రభాతవార్త) :** ప్రత్యేక అవసరముల గల విద్యార్థులకు, వేమూరు నియోజకవర్గస్థాయి ఉచిత వైద్య ఉపకరణాల నిర్ధారణ శిబిరం గురువారం మండల కేంద్రమైన



కొల్లూరులోని బిఎస్ఎఫ్ పాఠశాలలో దివ్యాంగుల కోసం ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం సమగ్ర శిక్ష, అలింక వారి ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంపునకు వేమూరు నియోజకవర్గంలోని దివ్యాంగులు 195మంది విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, వీరితో పాటు నియోజకవర్గంలోని అమృతలూరు, చుండూరు, వేమూరు, భట్టిప్రోలు, కొల్లూరు మండలంలో ఐఈ ఆర్పిలు స్పెషల్ ఎడ్యుకేటర్స్, ఎంఈవో 12 హాజరు కావడం జరిగింది. ఈ క్యాంపు ద్వారా గుర్తించిన దివ్యాంగులకు ఎయిడ్స్ అండ్ అప్లై మరియు యుడిఐడి కార్డ్స్ అందించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంప్ సందర్భంగా విచ్చేసిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తల్లిదండ్రునో ఉద్దేశించి మట్ట జ్యోత్స్న అయ్యి కో ఆర్డినేటర్ బాపట్ల సమగ్ర శిక్ష మాట్లాడుతూ నియోజకవర్గంలోని తల్లిదండ్రులు పిల్లలకు అందిస్తున్నామన్నారు. ఉపకరణాలు వైద్య సేవలు భవితా కేంద్రంలో ద్వారా అందింపబడుతున్న ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ స్పీచ్ తెరఫీ ప్రత్యేక విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న అలవెన్సులు పొందడంలో తల్లిదండ్రులు అవగాహన కలిగి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి దండ్రి తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. ఎంఈవో మండల విద్యాశాఖ అధికారి వేమూరి సౌభాగ్యజ్యోతి మాట్లాడుతూ మండలంలోని ఐఆర్పిలు మే నెలలో నిర్వహించిన సర్వే ఆధారంగా ప్రతి ఒక్క విద్యార్థి సర్టిఫికెట్ యుడిఐడి కార్డులతో పాటు వారి వైకల్యమును అధిగమించుటకు ఏర్పాటు చేయబడిన ఉపకరణాల నిర్ధారణ శిబిరం నందు విద్యార్థులకు కావలసిన సహకారాన్ని పొందుతారని తెలియజేశారు. నిర్ధారణ శిబిరమునకు వేమూరు నియోజకవర్గంలోని 195మంది ప్రత్యేక అవసరములు గల పిల్లలకు వినికిడి యంత్రములు రైస్ సైకిల్ వీల్ ఛైర్స్ రెం లీటర్స్‌లకు అవసరమైన విద్యార్థి అవసరమైన విద్యార్థులుగా గుర్తించి ఉన్నతాధికారులకు సమర్పించి తదుపరి ఉపకరణముల అందజేత కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.

# వైకాపా కారంపూడి మండల యువజన అధ్యక్షుడిగా చిలుకూరి

**కారంపూడి, జులై 31 ప్రభాతవార్త:** కారంపూడి మండల వైసీపీ యువజన అధ్యక్షుడిగా చిలుకూరి చంద్రశేఖరరెడ్డి నియమితులయ్యారు. చిలుకూరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ కారంపూడి మండలంలోని అన్ని వర్గాల యువత, నాయకులు నుంచి మంచి పేరు సంపాదించారు. పార్టీకి అభిమానిగా ఉన్న అతని సేవలను గుర్తించిన అధిష్ఠానం మండల యువజన అధ్యక్షునిగా నియమించింది. మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మండల యువజన అధ్యక్షునిగా



వరుసగా నాలుగోసారి నియమించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానన్నారు. రామకృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ షేక్ షఫీ, వైసీపీ నేతలు, కార్యకర్తలు, యువత ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# మాల మహాసభ మాచర్ల నియోజకవర్గ కన్వీనరుగా మైలా శ్రీనివాసరావు

**కారంపూడి, జులై 31 ప్రభాతవార్త:** మాల మహాసభ మాచర్ల నియోజకవర్గ కన్వీనరుగా మైలా శ్రీనివాసరావును నియమిస్తూ మాలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ మాలల సంక్షేమానికి అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా నాయకులకు, నియోజకవర్గ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ కన్వీనరుగా నియమితులైన శ్రీనివాసరావును స్థానిక మాలమహాసభ నాయకులు కలిసి అభినందించారు.

# సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలి

**బాపట్ల, జులై31, ప్రభాతవార్త:** వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన, ముందస్తు ప్రణాళిక అంశాలపై ఆర్డీవోలతో గురువారం ఆయన ముందస్తు సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణపై సూక్ష్మ స్థాయిలో సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. కృష్ణానది వరద అకస్మాత్తుగా వస్తే మునిగే ప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాల వివరాలు, జనాభా వివరాలు సేకరించాలన్నారు. తీర ప్రాంతంలో ఉన్న బాపట్ల జిల్లాకు తుపాను హెచ్చరికలు వస్తే ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో గుర్తించాలన్నారు. దెబ్బతినే గృహాలు, ప్రాంతాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. అలాగే భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు, జలమయం అయ్యే గృహాల వివరాలు ముందస్తుగా గుర్తించాలన్నారు. వరద, తుపాను, భారీ వర్షాలకు నష్టాలు, ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై వేరువేరుగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కృష్ణానది ఎగువ ప్రాంతాలలో వర్షాలు అధికంగా కురవడం, డ్యాములలోకి వరద నీరు చేరుతుందన్నారు. ఈ నేపథ్యంలో వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. 14 నివాస ప్రాంతాలు మునిగే అవకాశం ఉందన్నారు. కృష్ణానది కరకట్ట బలహీనంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో బలోపేతం చేయడానికి అన్ని చర్యలు



తీసుకుంటున్నామన్నారు. ఆ ప్రాంతాలలో గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు చిన్నారులను గుర్తించి వివరాలు పంపాలన్నారు. మర బోట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలు ముందుస్తుగా గుర్తించాలని ఆయన తెలిపారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, పునరావాస కేంద్రాలలో పది రోజులు భోజన సదుపాయాలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి 30 కుటుంబాలకు ఒక ఉద్యోగి అందుబాటులో ఉండేలా నియామకాలు చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతానికి ఒక మండల అధికారిని నియమించాలన్నారు.

ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, సిపిఓ షాలెంరాజు, సంబంధిత విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీతదితరులు పాల్గొన్నారు.

# వైకాపానాయకులు పోలీసు వ్యవస్థపై విమర్శలు మానుకోవాలి :దివ్వెల

**సత్తెనపల్లి టౌన్, జులై 31, ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో ని వై.సి.పి నాయకులు ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ మీద పోలీసులను మితిమీరిన వ్యాఖ్యల ద్వారా పరుష పదజాలం ప్రయోగించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అనితెలుగుదేశం పార్టీఉపాధ్యక్షులు సత్తెనపల్లి పట్టణ దివ్వెల శ్రీనివాసరావుప్రెస్ నోట్ తెలియజేశారు వై.సి.పి ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పుడు, దానికి ముందు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు మరియు ప్రస్తుతం వై.సి.పి పార్టీ వాళ్ళు చేసే మరియు చేపట్టే ప్రతి కార్యక్రమంలో ఇదే పోలీసులు నిద్రాహారాలు మాని మీకు రక్షణ గా నిలుస్తుంటే అదే పోలీస్ యంత్రాంగం పై వై.సి.పి నాయకులు వాడుతున్న భాషను మరియు వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. చట్ట పరిధిలో వారి యొక్క నిబంధనల ప్రకారం పనిచేస్తున్న వారిని మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ యొక్క అవినీతి మరియు అక్రమాలను వెలికితీస్తున్న అధికారులను టార్గెట్ చేసి మాట్లాడడం రాజ్యాంగం మరియు ఈ



ప్రజాస్వామ్య వ్యవస్థ పై వై.సి.పి నాయకులకు ఎలాంటి చిత్తశుద్ధి గౌరవ భావం లేదని అన్నారు. అనేకచోట్ల పోలీసు లు మా ప్రత్యర్థులు అన్నట్లుగా వై.సి.పి నాయకుల తీరు ఉన్నది అని అన్నారు. మనం ప్రశాంతంగా నిద్రపోవాలన్న ,ప్రశాంత జీవనం కొనసాగిం చాలి అన్నా ప్రతి ఒక్కరికి పోలీస్ యంత్రాంగం కావాలి కానీ ఆ వ్యవస్థ కు సపోర్ట్ ఇవ్వకపోగా వారిమీద అనవసరమైన నిందలు వేయడం సరైనది కాదు అనీ మీ యొక్క ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలం ఇదే పోలీస్ యంత్రాంగానికి ఎంత దుర్వినియోగ పరిచారో యావత్ ప్రజలు గమనించారు. ఏదైనా పోలీస్ అధికారులు తీరు చట్టవ్యతిరేకం అని అనిపిస్తే మీరు న్యాయ వ్యవస్థను ఆశ్రయించండి అంతే కానీ పోలీస్ వ్యవస్థ మీద అనవసరమైన నిందలు మాని హుందా తనంతో కూడిన ప్రతిపక్ష పాత్ర పోషించాలి అని తెలిపారు.

# వైకాపా కారంపూడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా దారివేముల కిరణ్

**కారంపూడి, జులై 31 ప్రభాతవార్త:** వైసీపీ కారంపూడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నరమాలపాడు గ్రామానికి చెందిన దారివేముల కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. కిరణ్ మొదటి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ మండలంలోని పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ ఆయనకు కారంపూడి మండల ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి



కేటాయించింది. తన నియామకానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు జాన్ పాల్‌నాయక్‌లకు కిరణ్ ధన్యవాదాలు తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన కిరణ్‌ను కారంపూడి మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొమెరా అంకారావు, బీసీ నాయకులు, బొంకూరి నాగేశ్వరరావు తదితర వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యాంగం ద్వారా బాలల హక్కులు పటిష్టం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై 31, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం, బాలల న్యాయవ్యవస్థ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని ప్రవేట్ న్యాయ



బోధనా సంస్థ డైరెక్టర్ శిరీష రెడ్డి అన్నారు. వర్సిటీలో గురువారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ విభాగంలో భారత రాజ్యాంగం–జువెనైల్ జస్టిస్ అనే అంశంపై ఎల్ఎల్‌బి హానర్స్ విద్యార్థుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయ విభాగాధిపతి ప్రొఫెసర్ యస్.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో కొన్ని అంశాలను వివరించారు. ఆర్టికల్ 15, 21, 24,39 (ఇ) (ఎఫ్), 45, 47లలో పొందుపర్చిన అంశాల ద్వారా బాలలకు ఎన్నో హక్కులు, రక్షణ సూత్రాలు కల్పించబడ్డాయన్నారు. వక్తగా పాల్గొన్న శిరీష రెడ్డి మాట్లాడుతూ నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ వయస్సు ఉన్న బాలలు నేరం చేయడానికి అసమర్థులను డోలి, ఫార్భ్ అనే సూత్రం స్పష్టం చేస్తుందని తెలిపారు. రాజ్యాంగం, బాలల హక్కులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.వెంకటరమణ, డాక్టర్ యస్.చంద్రశేఖర్, డాక్టర్ చెన్నం సతీష్, డాక్టర్ ఘంటా సతీష్‌కుమార్, డాక్టర్ కె.శివరాం, పి.కుమారి, డాక్టర్ జ్యోతి సంపూర్ణ, అబిలాష్, గోపీనాథన్, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# బిగ్‌హెల్ప్ సంస్థ మరో ముందడుగు!

## గోల్డెన్ స్టార్ అవార్డుతో విద్యార్థులకు ప్రోత్సాహం

**విజయపురిసౌత్, జులై 31 ప్రభాతవార్త:** విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతి తరగతిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ఛైర్మన్, ఫౌండర్ చాంద్‌పాషా వారి విధంగా అన్ని క్లాసుల్లో కలిపి 50 మంది విద్యార్థులకు ప్రతినెలా గోల్డెన్ స్టార్ అవార్డును బిగ్‌హెల్ప్ సంస్థ విద్యార్థులకు ఇచ్చి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేవిధంగా చేయడం ఈ గోల్డెన్‌స్టార్ అవార్డు ముఖ్య ఉద్దేశం




తల్లిదండ్రులు, అన్నయ్య పేరు మీద 'నన్నిధార్థ్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ప్రైజ్ మనీని విద్యార్థులకు గురువారం అందజేశారు. హెచ్ఎం డి.జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు. అలాగే 20 మంది విద్యార్థులకు స్టేషనరీ ఐటమ్స్ ఉచితంగా అందజేశారు. బిగ్ హెల్ప్ సంస్థ దత్తత తీసుకున్న అన్ని పాఠశాలల్లో ఈ సంవత్సరం నుంచి గోల్డెన్ స్టార్ అవార్డు ప్రవేశపెట్టారు. ఈ అవార్డును ప్రతి నెలా జరిగే పరీక్షల్లో ప్రతి తరగతిలో ఫస్ట్ వచ్చిన, మొదటి పది ర్యాంకుల విద్యార్థులకు గోల్డెన్ స్టార్ అవార్డును అందజేశారు. ఈ అని చాంద్‌పాషా తెలిపారు. ప్రధానోపాధ్యాయులు డి.జ్యోతి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన, తల్లిదండ్రులు లేని విద్యార్థులను దత్తత తీసుకుని ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం బృహత్తరమైన కార్యక్రమమని, ఇలాంటి అవార్డులను అందిపుచ్చుకుని విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలన్నారు. సంస్థ ఛైర్మన్ చాంద్‌పాషాకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో వలంటీర్లను నియమించి ప్రోత్సహించినందుకుగాను పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

## ఎంపీపీ భీమవరపు పద్మావతి

**కొల్లిపర, జూలై 31 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు జీవితాన్ని ఇస్తే.. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దటంలో కీలకపాత్ర వహిస్తారని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈవో సాల్మన్‌రాజు పదవీ విరమణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎంఈవో ఝాన్సీలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో పద్మావతి మాట్లాడుతూ అత్యంత ప్రధానమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు. డీఈవో సిహెచ్ రేణుక మాట్లాడుతూ సాల్మన్‌రాజు మితభాషి అని చెబుతూ ఆయన కష్టపడి పనిచేసే తత్వం ఉన్న మనిషి అని కొనియాడారు. ఇదిలా ఉంటే ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యనందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సాల్మన్‌రాజు దంపతులను ప్రజా



ప్రతినిధులు, అధికారులు ఉపాధ్యాయులు పూలమాలలు.. శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శాంతకుమారి, ఎంఈవోలు లక్ష్మీనారాయణ, జయబాబు, యూటిఎఫ్ అధ్యక్షుడు ప్రతాప్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత జయ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్లో, ప్లాట్ల క్రమబద్ధీకరణ : కమిషనర్

**సత్తెనపల్లి టౌన్, జులై 31, ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని అనధికార లేఅవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ యన్. ఆనందకుమార్ పత్రిక ప్రకటనలు తెలిపారు. పట్టణ పరిధిలోని అనధికార లేఅవుట్ల లోని ప్లాట్లను క్రమబద్ధీకరించ ుకొనేందుకు లేఅవుట్



రెగ్యులైజేషన్ స్కీమ్ కోసం ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందన్నారు. అనధికారిక లేఅవుట్లలోని ప్లాట్ రిజిస్ట్రేషన్ జూన్ 30వ తేదీ లోపు జరిగి ఉంటే వాటిని క్రమబద్ధీకరించుకునందుకు అవకాశం కల్పించారన్నారు. పట్టణ పరిధిలోని లేఅవుట్ల యజమానులు, ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గతంలో 2019 అక్టోబర్ వరకు ఇచ్చిన అవకాశాన్ని మరో ఆరు సంవత్సరాలు పొడిగిస్తూ ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. టి పిఓ పి.రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం అక్టోబర్ 23 వరకు లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఉందనిఅప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. క్రమబద్ధీకరణ చేసుకోని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇతర వివరాలకు తమ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగంలో సంప్రదించి పూర్తి వివరాలు సత్తెనపల్లి పురపాలక సంఘంమున్సిపల్ సందర్శించాలి తెలిపారు .

# కోయవారిపాలెం గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

**ప్రత్తిపాడు జూలై 31, (ప్రభాతవార్త):** మండలం పరిధిలోని కోయవారిపాలెం గ్రామంలో నియోజకవర్గ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్



అదేశాలు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చల్లా హనుమంతు యాదవ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గడప గడపకు తిరుగుతూ కరపత్రాలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ హనుమంత్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అనే పథకాలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రజలు చేత ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మనల్ని మోసం చేసిన విధానాన్ని ప్రజలందరూ అర్థం చేసుకొని సరైన సమయంలో మంచి గుణపాఠం చెప్పాలని గ్రామస్తులును కోరారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి పరమారెడ్డి, వాడపల్లి ఫ్రాన్సిస్, మూలే శ్రీనివాస్ రెడ్డి, షేక్ సలాం, బాపతు గోవింద్ రెడ్డి, వాసిమల్ల ప్రసాద్, జొన్నలగడ్డ చిన్నోడు, గండు నాగరాజు, వాసిమల్ల సన్నీ, వాసిమల్ల రత్నబాబు, కొక్కెర తిరుపతి స్వామి, గొట్టిపాటి సామ్రాజ్యం పాల్గొన్నారు.

# దావులూరు స్మశానవాటిక అభివృద్ధికి రూ.8 లక్షలు నిధులు మంజూరు

కొల్లిపర, జూలై 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని దావులూరులో స్మశానవాటిక నందు దహనవాటిక నిర్మాణానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రోద్భలంతో.. జిల్లా పరిషత్ ఛైర్మన్ కత్తెర క్రిష్టియానా సహకారంతో జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.8 లక్షల నిధులు మంజూరు చేసారు. దీంతో గురువారం గ్రామ సర్పంచ్ అంబటి సంధ్యారాణి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కోటా మార్కండేయులు ,ఎంపీటీసీ అద్దంకి బోసుబాబు శంఖుస్థాపన చేసారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగార్జున, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీచౌక్‌లో వినాయకచవితి పందిరి పనులు ప్రారంభం

**సత్తెనపల్లి, జూలై 31 ప్రభాతవార్త :** పట్టణంలోని గాంధీచౌక్‌లో విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద గురువారం వినాయకచవితి సందర్భంగా మండప ఏర్పాటు పనులు గురువారం ప్రారంభించారు. గణేష్ ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం పెద్దలు విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎలాంటి విఘ్నాలు లేకుండా గణేష్ ఉత్సవాలు విజయవంతం కావాలని స్వామివారికి టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు.

# కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్‌లో బెలూన్ ట్యూబ్‌ఆఫ్ ప్లాస్టీ సర్జరీ

**ఫిరంగిపురం, జూలై 31 ప్రభాతవార్త :** పట్టణంలోని కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్‌లో బెలూన్ ట్యూబ్‌ఆఫ్ ప్లాస్టీ అనే అరుదైన సర్జరీని నిర్వహించారు. వివరాలను ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. బెలూన్‌తో ముక్కు ఆపరేషన్ చేయడం అరుదుగా జరుగుతుందన్నారు. సైనస్ ఇన్‌ఫెక్షన్‌తో బాధ పడుతున్నవారికి, చెవిలో దిమ్ముగా ఉండేవారికి, చెవి ఇన్‌ఫెక్షన్ వంటి వాటికి బెలూన్ ట్యూబ్ ఆఫ్



ప్లాస్టీ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. చెవి నుండి ముక్కుకు వెంటిలేషన్ ట్యూబ్ కనెక్షన్ ఉంటుందని, ఆ ట్యూబ్‌లో వచ్చే ఇన్‌ఫెక్షన్‌కి ఈ పద్ధతి మంచి ఫలితాన్ని అందిస్తుందన్నారు. పల్నాడు జిల్లాలోనే మొదటిసారిగా ఇటువంటి సర్జరీ నిర్వహించడం సంతోషమన్నారు. సర్జరీలో డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ కంజుల శ్రీవర్షిణి, డాక్టర్ విష్ణురాజు తదితరులు పాల్గొన్నారు.

# 2న ఉచిత కంటి శుక్లాల వైద్య శిబిరం

**గురజాల, జూలై 31 ప్రభాతవార్త:** పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ ఆగష్టు 2వ తేదీన శ్రీకాంత్ నర్సింగ్ హోం వైద్యశాల వ్యవస్థాపకుడు డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామమూర్తి ప్రథమ వర్ధంతి, ఉచిత కంటి శుక్లాల వైద్య శిభిరం నిర్వహించనున్నారు. నర్సింగ్ హోం పలువురికి జీవనోపాధి కల్పిస్తోంది. పలువురిని కాంపౌండర్లుగా తీర్చిదిద్దింది. పట్టణంలోని శ్రీరాంపురం రోడ్డులో ఉన్న నర్సింగ్‌హోంను ఆధునీకరించడంతోపాటు అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చి వైద్య సేవలు అందిస్తున్నారు. నర్సింగ్ హోంలో డాక్టర్ శ్రీనివాస్ (ఎంఎస్), డాక్టర్ మీనా (గైనకాలజిస్ట్)లు వైద్య సేవలను అందిస్తున్నారు. అలాగే 2007లో చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలకు డాక్టర్ శ్రీనివాస్ పునాది వేశ్యారు. ఉచిత వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు, ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తూ దివ్యాంగులకు, వృద్ధులకు చేయూత అందించారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ శ్రీరామమూర్తి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చల్లగుండ్ల గార్డెన్స్‌లో శంకర కంటి ఆసుపత్రి, అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిభిరంలో పాల్గొనే రోగులు ఆధార్, రేషన్‌కార్డు, ఆరోగ్య శ్రీకార్డుల జిరాక్స్‌లను తీసుకురావాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య శిబిరం జరుగుతుందన్నారు.

# తెదేపా పట్టణాధ్యక్ష పదవి ఎవరికి దక్కేనో..?

**పొన్నూరు, జూలై 31, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అంటిపెట్టుకుని సేవలందిస్తున్న సామాజిక వర్గాల్లో పట్టణ మైనార్టీ సంఘాలు ముందు వరుసలో ఉన్నాయి. పట్టణ ముస్లీం ఓటు బ్యాంకును కాపాడుకోవడంలో కూడా తెలుగుదేశం పార్టీ తనైన శైలిని ప్రదర్శిస్తూ ఇప్పటి వరకు కొనసాగుతుంది. ఇతర పార్టీలు ఓటు బ్యాంకును కొల్లగొట్లేందుకు ఎన్నిక ఎత్తుగడలు వేసినప్పటికీ మేజర్ ఓటర్లను సాధించలేక పోయిందని చెప్పవచ్చు. అయితే ఈ సామాజిక వర్గం గత రెండు దఫాలుగా మునిసిపల్ ఎన్నికల్లో ఛైర్మన్ పదవిని ఆశిస్తూ తెలుగుదేశం పార్టీపై ఒత్తిడి తెస్తూ వచ్చినప్పటికీ, ఎప్పటికప్పుడు ఆయా పార్టీల ఎత్తుగడలకు పావులు కదుపుతూ ముసల్మానులకు ఛైర్మన్ పదవిని కట్టబెట్టలేకపోయింది. ముఖ్యంగా రిజర్వేషన్ కేటగిరిలో కొన్ని సామాజిక వర్గాలకు ఈ పదవిని కట్టబెడుతూ ఇప్పటి వరకు నెట్టుకొచ్చింది. ఈ సమీకరణాలను దృష్టిలో పెట్టుకున్న పార్టీ అదిష్టానం వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటి ఛైర్మన్ పదవిని ముస్లీంలకు కేటాయించారు. అందునా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతున్న పఠాన్ అహమ్మద్‌ఖాన్ సతీమణికి ఈ పదవి దక్కింది. దీంతో ఆయా వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఇదే మొదటి సారిగా ఇంతటి హోదా కలిగిన పదవిని ముస్లీంలు దక్కించు కోవడంలో ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బలమైన పదవులు దక్కించుకునే ప్రయత్నంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ శ్రేణులు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక నియోజకవర్గంలో పొన్నూరు మునిసిపాలిటీ ఎన్నిక ఘనమైనది. మునిసిపాలిటీ విస్తరణలో భాగంగా ఎన్నికల అంశం న్యాయస్థాన పరిధిలో ఉండడం వల్ల రెండు సార్లుగా ఎన్నిక జరగలేదు. ఇక ఎన్నికలు కనుక వస్తే ఇక్కడ ప్రధానంగా వున్న అధికార పక్ష కూటమి, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు కూడా ముస్లీం మైనార్టీలకు ఛైర్మన్ అభ్యర్థులను ఇచ్చే అవకాశం ఉంది. ముఖ్యాంశాన్ని పరిశీలించినట్లయితే టిడిపి పట్టణాధ్యక్షుడిగా వున్న పఠాన్ అహమ్మద్‌ఖాన్ పదవి నుంచి వైదొలగాల్సి ఉంటుంది. పట్టణాధ్యక్ష పదవి ఆ పార్టీలో ఎవరికి దక్కుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్ష పదవిని కట్టబెట్టాక, సమర్థవంతమైన నాయకత్వాన్ని తెరమీదకు తేవాలనే ఆలోచనలో వైసీపి కూడా పావులు కదపడం గమనార్హం. అయితే ఇప్పటికే టిడిపి ఇరు పేర్లను పరిగణలోకి తీసుకున్నట్లు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉన్నప్పటికీ పదవి ఒక్కరికే దక్కుతుందనే సత్యాన్ని గ్రహించాల్సి ఉంది. అయితే ఎవరూ కూడా పార్టీలో తమ పేర్లను అదిష్టానం ఎదుట వ్యక్తపరచకపోవడం గమనార్హం. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కొన్ని పేర్లను విశ్లేషించి ఫలితాలను తన వద్దే ఉంచుకున్నట్లు తెలుస్తుంది. రేపో, మాపో పదవి దక్కించుకోగల సమర్థులెవరని పార్టీ శ్రేణులు చర్చించుకొంటున్నాయి.

# డిప్యూటీ ఎంపిడివో పదవీ విరమణ

**సత్తెనపల్లి, జూలై 31 ప్రభాతవార్త :** సత్తెనపల్లి డిప్యూటీ ఎంపిడివో అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమాన్ని స్థానిక మన్నెం రెసిడెన్సీలో నిర్వహించారు. రాజుపాలెం ఎంపిడివో జి.సత్యనారాయణ, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీనివాసరెడ్డి దంపతులను ఈ సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు యలవర్తిపాటి షేక్ జైబున్నీబి, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అనధికార లేఅవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణ

**సత్తెనపల్లి, జూలై 31 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని అనధికార లేఅవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని మున్సిపల్ కమిషనర్ ఎన్.ఆనంద్‌కుమార్ గురువారం తెలియజేశారు. అనధికార లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. లేఅవుట్ రెగ్యూలైజేషన్ స్కీమ్ కోసం జూన్ 30 తేలోపు రిజిస్ట్రేషన్ జరిగి ఉంటే అటువంటి వాటికి ఇది మంచి అవకాశం అన్నారు. 2019 అక్టోబర్ వరకు ఇచ్చిన అవకాశాన్ని మరో ఆరు సంవత్సరాలు ప్రభుత్వం పొడిగించిందన్నారు. ఇతర వివరాల కొరకు పట్టణ ప్రణాళికా విభాగంలో సంప్రదించాలన్నారు.

## జగన్ పెయిడ్ రాజకీయాలతో రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్నారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జులై31,ప్రభాతవార్త:** పరామర్శలు, పలకరింపుల ముసుగులో రాష్ట్రంలో అలజడులు లేపి, శాంతి భద్రతల సమస్యలు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే తన పన్నాగాలు పారడంలేదన్న అసూయ జగన్‌లో కనిపిస్తుందని, ఆ ద్వేషంతోనే ఆయన ప్రభుత్వంపై, పోలీస్ వ్యవస్థపై అభాండాలు వేస్తూ, దుష్ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్‌విఎస్‌సివిఎస్ హైస్కూల్ ప్రాంగణంలో రూ 50లక్షల యంపి నిధులతో





నిర్మించ తలపెట్టిన మూడు తరగతి క్లాస్ రూమ్స్ నిర్మాణానికి రాష్ట్ర పంచాయితీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజతో కలసి ప్రత్తిపాటి గురువారం శంకుస్థాపన చేశారు.

**విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి విద్యాభ్యాసం చేయండి**

పాఠశాలలో శంకుస్థాపన అనంతరం తరగతి గదులన్నింటిని ఎమ్మెల్యే ప్రత్తిపాటి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజలు పరిశీలించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట విద్యాసంఘం కమిటీ సభ్యులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధి లోపం లేకుండా పనిచేయాలని వారికి సూచించారు. ప్రతి విద్యార్థి మేధస్సు, ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి,వారు గ్రహించే విధంగా సరళతరంగా విద్యాబోధన చేయాలన్నారు. నాడు-నేడు పేరుతో గత పాలకులు విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తే, రాష్ట్ర విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతో లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు.

**తన దోపిడీకి సహకరించినవారిని కాపాడుకోవాలనే జగన్ వచ్చి అబద్ధాలు చెపుతున్నారు:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రుల బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన ఫలప్రదమైందని ప్రత్తిపాటి వివరించారు. రాష్ట్రంలోని అవకాశాలు, మానవ, ప్రకృతి వనరుల లభ్యతను పారిశ్రామిక వేత్తలకు, సింగపూర్ ప్రభుత్వానికి వివరించడంలో ఏపి ప్రభుత్వం విజయవంతమైందని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని తట్టుకోలేకే జగన్, నెలలో రెండు మూడుసార్లు పేయింగ్ గెస్ట్‌లా రాష్ట్రానికి వచ్చి స్వార్థ రాజకీయాలు చేస్తున్నారన్నారు. పేయింగ్ గెస్ట్ చేస్తున్న పెయిడ్ రాజకీయాలను ప్రజలు నమ్మడంలేదని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వంపై ఆయన చేస్తున్న ఆరోపణలన్నీ అబద్ధాలేనని అన్నారు. కేవలం తన హయంలో జరిగిన దోపిడీ, అవినీతిపై కూటమి ప్రభుత్వం చేస్తున్న సమగ్ర విచారణను అడ్డుకోవాలి, తన దోపిడికి సహకరించిన ప్రతి ఒక్కరిని కాపాడుకోవాలన్న దురుద్దేశంతోనే జగన్ వచ్చి అబద్ధాలు చెపుతున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంఘం అధ్యక్షులు తెల్ల సుబ్బారావు, కార్యదర్శి మైలవరపు శివానందకుమార్, కోశాధికారి బచ్చు రామలింగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, విద్యాసంఘం సభ్యులు, విద్యాసంఘం సభ్యులు కందిమళ్ల అంజిబాబు, ముత్తినేని వెంకటేశ్వర్లు, రామమల్లు సూర్యారావు, అన్నె రత్నప్రభాకర్, తేలప్రోలు వీరయ్యచౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, టిడిపి నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, కొత్త కోటేశ్వరరావు, టిడిపి కౌన్సిలర్లు కంచర్ల కరుణ, కూనల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల దత్తత త్వరగా పూర్తి చేయాలి

**బాపట్ల, జులై31,ప్రభాతవార్త:** బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం పై కలెక్టర్ లకు వీడియో కాన్ఫరెన్స్ గురువారం చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ విజయవాడ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్,సానుకూల ప్రజా దృక్పథం, నీటిపారుదల సమస్యల పై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కలెక్టర్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్న క్యాంటీన్లో, భోజనం యొక్క నాణ్యత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రేపల్లె,అద్దంకి,చీరాల మున్సిపల్ కమీషనర్లతో సమన్వయం చేసుకొని అన్న క్యాంటీన్ల నిర్వహణను, ప్రజా స్పందనను మెరుగుపరచాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ కు సూచనలు చేశారు. జిల్లాలోని నీటిపారుల శాఖకు సంబంధించి 18 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, 22 పంచాయతీరాజ్ కు సంబంధించి ట్యాంకులు, బాపట్ల అర్బన్ లో ఒక సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, 131 త్రాగునీటి ట్యాంకులు ఉన్నాయని వాటి మరమ్మత్తులు, పునరుద్ధరణకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచనలు చేశారు. ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు నీటితో నింపి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, సిపిఓ షోరూం రాజు, డిఆర్‌డిపిడి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఎస్సీ మురళీకృష్ణ,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బస్ డ్రైవర్స్,క్లీనర్లకు ఇన్సూరెన్స్ చేయించండి : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ, జులై31,ప్రభాతవార్త:** హైర్ బస్సుల్లో డ్రైవర్లకు,క్లీనర్ల రక్షణకు ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వ చీఫ్‌విప్,సీనియర్ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సూచించారు. హైర్ బస్ డ్రైవర్స్,క్లీనర్స్ యూనియన్ పదవ వార్షికోత్సవ వేడుకలు ఆర్టిసి డిపో నందు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. డ్రైవర్లు, క్లీనర్ల కుటుంబాలకు రక్షణ ఉండాలని రూ.5లక్షలు ఇన్సూరెన్స్ చేయించాలని చెప్పారు. ప్రభుత్వం ఆర్టిసిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో ఆర్టిసి కార్మికుల



సంక్షేమం గూర్చి పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు అండగా నిలుద్దాం : వైద్యులతో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, జులై 31 (ప్రభాతవార్త) :** బంగారు కుటుంబాలకు అందించే చిన్న సాయమైనా అది వారి జీవన పురోభివృద్ధికి బాసటగా నిలుస్తుందని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం పీ-4కార్యక్రమానికి సంబంధించి మార్గదర్శకులను గుర్తించేందుకు గాను మునిసిపల్ అడిషనల్ కమీషనర్ ఓబులేశుతో కలిసి నగరంలోని వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 25వే బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే పీ-4లక్ష్యమని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో దేశానికే రోల్‌మోడల్‌గా నిలువబోతుందని పేర్కొన్నారు.



ఇలాంటి మహత్తర విజనరీ కార్యక్రమంలో తమ వంతు సాయమందించే అవకాశం రావడం అదృష్టమన్నారు. నిరుపేద కుటుంబాలకు కేవలం ఆర్థికంగానే సాయం అందించాల్సిన అవసరం లేదని, వైద్య పరంగా చేయూతనివ్వడం కూడా పీ-4లో భాగమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు వైద్యుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా ఆర్థిక అంతరాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.

## మాచర్ల నియోజకవర్గానికి 716 స్పౌజ్ పింఛన్లు : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, జులై 31 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలో కొత్తగా 716 స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. గతంలో భర్త పింఛను తీసుకుంటూ, మరణిస్తే ఆ కుటుంబానికి ఆ పింఛను ఆగిపోయేది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భర్త చనిపోతే ఎన్టీఆర్ భరోసా సామాజిక



పింఛనును భార్యకు వర్తింపజేస్తూ స్పౌజ్ పింఛను పథకాన్ని తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో పింఛను కోసం ఇబ్బంది పడుతూ, స్పౌజ్ పథకానికి అర్హులైన వారిని గుర్తించి, నివేదిక ప్రభుత్వానికి పంపగా, వారందరికీ ఆగస్టు 1న పింఛను నగదు అందేలా చంద్రబాబు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.

## మాచర్ల నియోజకవర్గాన్ని ప్రథమస్థానంలో నిలపాలి : గౌతమ్‌రెడ్డి



**మాచర్ల, జులై 31 ప్రభాతవార్త:** సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తనయుడు, యువ నాయకులు జూలకంటి గౌతమ్‌రెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రస్థాయిలో నియోజకవర్గం 5వ ర్యాంకును సాధించిన సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కారాల్యయంలో పార్టీ శ్రేణులు, కౌన్సిలర్లు నిర్వహించిన వేడుకల్లో గౌతమ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారీ కేకును కట్ చేసి, సుపరిపాలనను సమర్థవంతంగా నిర్వహించిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలకు, పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం ఎలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినా విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కేడర్ ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. అధినేత చంద్రబాబు, బ్రహ్మానందరెడ్డి ఆదేశాలను శిరోధార్యంగా భావించి, ఎంతో నిబద్ధతతో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అధిష్టానం దిశానిర్దేశంతో భవిష్యత్తులో పార్టీ అభ్యున్నతికి మరెన్నో ఉన్నతమైన కార్యక్రమాల్లో భాగస్వాములై పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, ఛైర్మన్ మదార్‌సాహెబ్, మాజీ ఛైర్మన్ పోలూరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ పెద్ద కొడుకు చంద్రబాబు

### తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరు తూర్పు, జులై 31 (ప్రభాతవార్త) :** పించన్ల ద్వారా అవ్వతాతలను సీఎం చంద్రబాబునాయుడు పెద్దకొడుకులా ఆదుకుంటున్నారు. ఎవరి మీద ఆధారపడకుండా



ప్రభుత్వం ద్వారా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఆస్పత్రుల్లో వసతులు కల్పించి పేదల వైద్యానికి పెద్దపీట వేస్తున్నారు. అందుకే ప్రజలంతా పెద్ద మనస్సుతో ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకుంటున్నారని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. నగరంలోని 11వ డివిజన్‌లో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ప్రజలందరినీ పలకరిస్తూ ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ వంటి వారి నాయకత్వం రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలికిందని నసీర్ తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో నిందివెలుగు బ్రిడ్జి నిర్మాణం అభివృద్ధికి మైలురాయి అని పేర్కొన్నారు. గత వైఎస్‌ఆర్ సీపీ ప్రభుత్వం నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా వేయలేదని, అభివృద్ధిపై అప్పటి నాయకులకు ఉన్న చిత్తశుద్ది ఏంటో ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సింగపూర్ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెట్టుబడుల వరద రాబోతుందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా మారనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్పీ జాదా, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇన్‌చార్జి పఠాన్ జమీర్, డివిజన్ అధ్యక్షులు ఉస్మాన్, మజారుద్దీన్, ముజీబ్, మల్లిఖా, అమనుల్లా ఖాన్, ఇలియాజ్, ఆదిల్, సల్మా, టైలర్, జానీ, శంషుద్దీన్, ఆటోజాని, దేవా, చిన్న, ఇలియాజ్, ఖలీల్, భాయ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన రిటైర్డ్ ఏఎస్ఐ

### పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

గుంటూరు తూర్పు, జులై 31 (ప్రభాతవార్త) : రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీతోనే ఉజ్వల భవిష్యత్తు అని, సీఎం చంద్రబాబునాయుడు విజనరీ నచ్చడంతో పార్టీలో చేరుతున్నామని రిటైర్డ్



ఏఎస్ఐ గుడిపల్లి ఏడుకొండలు తెలిపారు. స్థానిక తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో గుడిపల్లి ఏడుకొండలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుడిపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ తూర్పు నియోజక వర్గంలో ఇప్పటి వరకు కనీవినీ ఎరుగని అభివృద్ధి చూస్తున్నామని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే నసీర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయన తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ విధానాలు నచ్చటంతోనే పార్టీలో చేరుతున్నానని ఈ సందర్భంగా వెల్లడించారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ఐదేళ్ళలో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశారని, కేవలం ఏడాదిలోనే పాలన ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజలు కూడా పార్టీ విధానాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతుండటం సంతోషకరమని పేర్కొన్నారు.

### ఎన్నారై మెడికల్ కాలేజ్ మైదానంలో

## క్రీడా పోటీలు

**మంగళగిరి జులై 31 ప్రభాతవార్త :**

ఎన్నారై మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ మైదానంలో గురువారం రణక్షేత్ర క్రీడా పోటీలు




ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వలన శారీరక, మానసిక మరియు సామాజిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. క్రీడలు ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతాయని, జట్టుకృషి నాయకత్వ నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. టేబుల్ టెన్నిస్, వాలీబాల్, చెస్, రన్నింగ్, బాస్కెట్ బాల్, లాంగ్ జంప్, కబడ్డీ పోటీలు, క్యారమ్స్ మొదలగు పోటీలు జరగుతున్నాయి. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా నిర్వహించటం సరికాదు

**మంగళగిరి, జులై 31, ప్రభాతవార్త:** పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పండుగగా జరపడానికి వ్యతిరేకంగా భారత హేతువాద సంఘ అధ్యక్షులు నార్ని వెంకటసుబ్బయ్య తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గురువారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవాల కోసమై రాష్ట్ర ప్రభుత్వం 862 జీవో జారీ చేయడాన్ని నిరసిస్తూ జీవో కాపీలను చించివేశారు. మతం, దేవుడు వ్యక్తిగత విషయాలుగా ఉండాలని, ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు. 2001లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని కోరారు. అలాగే, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రసాద్, కల్తీ సరుకులు అమ్మే రాందేవ్ బాబాకు ప్రభుత్వ భూములు కట్టబెట్టడాన్ని నిలిపివేయాలని, సుప్రీం కోర్టు ఆయనపై పలుమార్లు చివాట్లు పెట్టిందని విమర్శించారు.

## ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం పాలకవర్గ ఎన్నికలకు 12నామినేషన్లు

**గుంటూరు తూర్పు, జులై 31 (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు గురువారం 12నామినేషన్లు వచ్చాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి.శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మరియు ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 29వ తేదిన విడుదల చేసిన ఎన్నికల షెడ్యూలు ప్రకారం 30నుండి ఆగస్టు 1వరకు పాలకవర్గ ఎన్నికల నామినేషన్లు స్వీకరణ జరుగుతున్నాయని తెలియజేశారు. 30వ తేదిన వివిధ పదవులకు 5నామినేషన్లు వచ్చాయన్నారు. గురువారం 12నామినేషన్లు వచ్చాయని, వాటిలో వైస్ ప్రెసిడెంట్‌కి 2 నామినేషన్, ఎగ్జిక్యూటివ్ బాడిమెంబర్స్ పురుషుల నుండి 4నామినేషన్లు, ఎగ్జిక్యూటివ్ బాడిమెండర్స్ మహిళల నుండి 1 నామినేషను వచ్చాయని తెలియజేశారు. 30, 31తేదీల్లో 17నామినేషన్లు వచ్చాయని, ఆగస్టు 1న కూడా నామినేషన్లు వేయుటకు అవకాశం ఉన్నందున, ఎన్నికలలో పాల్గొనుటకు ఆసక్తి కలిగిన సభ్యులు నామినేషన్లు వేయవచ్చునని తెలియజేశారు.

## రాంకూరి సేవలు కొనియాడదగినవి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జులై31, ప్రభాతవార్త:** వర్సిటీలో 40 ఏళ్ళుగా వివిధ విభాగాల్లో విధులు నిర్వహించిన రాంకూరి చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈకార్యక్రమంలో తాత్కాలిక వీసి ఆచార్య గంగాధరరావు, తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలో పాల్గొని చంద్రశేఖర్ దంపతులను ఘనంగా సన్మానించారు. రెక్టార్ మాట్లాడుతూ చంద్రశేఖర్ చేసిన సేవలు కొనియాడదగినవి అన్నారు. ఉద్యోగులు అంకిత భావంతో పనిచేసి వర్సిటీని ప్రగతిపథంలో నిలపాలన్నారు. వికాస కార్యదర్శి జవ్వాజి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నీలపు ప్రసాద్, కోశాధికారి కె.యేషయ్య, ఎడ్ల రాధాకృష్ణ, వికాస పూర్వ కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, సభ్యులు శ్రీను, శశిధర్, నాగరాజు, ఎన్.శ్రీనివాసరావు, నూతక్కి వెంకటేశ్వర్లు, దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, నీలకంఠేశ్వరరావు, రాజకుమార్, టిఎన్‌టియుసి నాయకులు కోడూరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి

## ఘనంగా సన్మానం

**బాపట్ల, జులై31,ప్రభాతవార్త:** పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని పదవీ విరమణ పొందిన పోలీసులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. గురువారం పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. ఈ సందర్భంగా ఎస్పీ పదవీవిరమణ పొందిన పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, పోలీస్ సిబ్బందికి ప్రత్యేకముగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారి పిల్లల చదువులు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం




అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు, ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సమక్షంలో పదవీవిరమణ పొందిన పోలీసు సిబ్బందికి లకు పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన కాటూరి శ్రీనివాసరావు 1983 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ హోదాలలో సుమారు 42 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించినారు. బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఆరవ వెంకట సత్యనారాయణ రెడ్డి 1992 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ హోదాలలో సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించినారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు వివిధ పదోన్నతులు పొందినారు. బాపట్ల జిల్లా భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన రావూరి వెంకట శివ రెడ్డయ్య 1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ సివిల్ విభాగానికి కన్వర్షన్పై పై వచ్చారు. వివిద హోదాలలో సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించినారు.

## సుందరరావు సేవలు ప్రశంసనీయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జులై31, ప్రభాతవార్త:** వర్సిటీలో సహాయ ఆడిట్ ఆఫీసర్‌గా ఎస్.సుందరరావు అందించిన సేవలు అభినందనీయమని తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు కొనియాడారు. గురువారం పదవీవిరమణ చేసిన సుందరరావును వీసి ఘనంగా సన్మానించారు. వర్సిటీ ఉద్యోగులలో ఒకరిగా కలిసిపోయి విధులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, తాత్కాలిక ఒఎస్‌డి ఆచార్య రవికుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ నాగలక్ష్మి, ఆడిట్ ఆఫీసర్ శ్రీకాంత్, విశ్రాంత సహాయ ఆడిట్ ఆఫీసర్ ఆదిశేషయ్య, వికాస కార్యదర్శి జె.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## టిటిడి దేవస్థానంలో మహా పూర్ణాహుతి


**విజయవాడ, జులై 31,ప్రభాతవార్త :** టిటిడికి అనుబంధంగా ఉన్న విజయవాడ,పున్నమ్మతోట లోని టిటిడి,వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం నుండి అష్టబంధన జీర్ణోద్దారణ మహా సంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి అష్టబంధన మహా సంప్రోక్షణ చేపట్టడం ఆచారంగా వస్తోంది. ఈ సందర్భంగా గురువారం ఉదయం 7.30 గంటల నుండి 9 గంటల వరకు మహా పూర్ణాహుతి, ఆలయ ప్రవేశం అనంతరం 11.25 నుండి 12.24 వరకు కుంభాత్ బింబ సమారోహణం, కళావాహనం, ప్రథమ కాలార్చనం, మహాసంప్రోక్షణ, అక్షతా



రోహణ,బ్రహ్మఘోషఆచార్య రుత్విక్ బహుమానం, యజమాన ఆశీర్వచనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 6వేల మంది వరకు భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీవారి సేవకులు,వాలంటీర్లు,మహిళా సేవకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు మల్లిఖార్జునరావు,లలిత, తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు,ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణ,శశికిరణ్, ఆనందకృష్ణ,భక్తులు,న్యాయవాదులు విజయ్‌కుమార్, పడవల ఏడుకొండలు, వీరంకి ప్రసాద్,సంజీవరెడ్డి, రాజేశ్వరి, తులసి, శివశ్రీ,శాంతిశ్రీ,మణి,మురళి దంపతులు,వెన్నా నారాయణరావు, వేణు, వెంకటేశ్వరరావు,ప్రసాద్‌రెడ్డి, అప్పారావు,సీతారామయ్య,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,వేదపండితులు పాల్గొని శ్రీవారికి విశేష పూజాదికాలను నిర్వహించారు.

## అన్న క్యాంటీన్‌లోకి వచ్చే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు

**విజయవాడ కార్పొరేషన్, జులై 31,ప్రభాతవార్త:** స్పెషల్లీ ఏబుల్డ్ వ్యక్తుల కోసం గాంధీనగర్,ధర్నాచౌక్, అన్న క్యాంటీన్‌లలో ఏర్పాటు చేసిన ర్యాంపు నిర్మాణాలను గురువారం మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్‌లోకి వచ్చే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో స్పెషల్లీ ఏబుల్డ్ కోసం




ర్యాంపు నిర్మించామని తెలిపారు. నగర పరిధిలోని 11 అన్నా కార్యంటీన్‌లలో ఈ ర్యాంపులు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.

## పునఃనిర్మాణ పనులను పరిశీలించిన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీంబేగ్

**విజయవాడ, జులై 31,ప్రభాతవార్త :** తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ హసీం బేగ్ ఇంగ్లీషుపాలెంలో పేరున్న పైజానే గౌసే అజం దస్తగిరి జెండా పునర్నిర్మాణం జరుగుతున్న సందర్భంగా దగ్గరుండి అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. జెండా కమిటీ సభ్యులతో కలిసి ఈ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు జెండా కమిటీ సభ్యులు కూడ పాల్గొన్నారు.



1-8Pg5.qxd:1-8Pg5.qxd 01/01/01 8:48 AM Page 1



# ఉత్తరాదిని ఊపేస్తున్న భారీ వర్షాలు





## హిమాచల్‌లో ఇప్పటివరకూ 170 మంది మృతి

### 301 రహదారుల్లో రాకపోకలు నిలిపివేత

### రాజస్థాన్, ఢిల్లీల్లోను కుంభవృష్టి

**సిమ్లా,జూలై 31:** ఉత్తరాది రాష్ట్రాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్‌లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్‌లో భారీ వర్షాల కారణంగా భారీ సంఖ్యలో ప్రాణ నష్టం సంభవించింది. కొండచరియలు విరిగిపడటం వల్ల పలు రహదారులను బ్లాక్ చేశారు. అలాగే మరో రెండు రోజులపాటు భారీవర్షాలు కరిసే అవకాశముందని భారతవాతావరణశాఖ అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్ అత్యవసర విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపిన వివరాలు ప్రకారం జులై 31 ఉదయం 10గంటలకు నాటికి మొత్తం 301 రహదారులు ఇప్పటికే బ్లాక్ చేశారు. 436 విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురయ్యాయి. 254 నీటి సరఫరా పథకాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇక జూన్ 20న మొదలైన వర్షాల కారణంగా 170మంది మరణించారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్ట్, విద్యుదాఘాతం వంటి ఘటనల కారణంగా 94 మంది మరణించారు. రోడ్డు ప్రమాదాల్లో 76 మంది మృతి చెందినట్లు రాష్ట్ర విపత్తు కేంద్రం తెలిపింది. వర్షాల కారణంగా 400కు పైగా ఇళ్లు, 1,627 గోశాలలు, రోడ్లు, విద్యుత్ లైన్లు, నీటి వ్యవస్థలతోసహా ప్రభుత్వ ఆస్తులు గణనీయంగా దెబ్బతిన్నాయి. 2,743 హెక్టార్ల పంటలు నాశనమయ్యాయి. 680 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 22,900 పశువులు మృతి చెందినట్లు రాష్ట్ర విపత్తు కేంద్రం పేర్కొంది. అలాగే కొండచరియలు విరిగిపడటం, వరదలకు గురయ్యే ప్రాంతాల్లో అవసరమైతే తప్ప ప్రయామాలు చేయొద్దని రాష్ట్ర విపత్తు కేంద్రం సూచించింది. ప్రస్తుతం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని సూచించిందిపేర్కొంది. ఇక రాజస్థాన్‌లో వచ్చే 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

ముఖ్యంగా అజ్మీర్, జయ్‌పుర్, బీకనేర్, జోధ్‌పూర్ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కోటా, ఉదయపుర్, భరత్‌పుర్ ప్రాంతాల్లోని కొన్ని చోట్ల మోస్తరునుంచి భారీవర్షం కురవొచ్చని తెలిపింది. ఆగస్టు 1న భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆగస్టు 2 నుంచి తేలిపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. రానున్న 24గంటల్లో తూర్పు రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని సూచించి. రాజస్థాన్‌లోని ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రటించింది. దీంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు అధికారులు. కొన్ని ప్రాంతాల్లో ఆగస్టు 2వరకు సెలవులు ప్రకటించారు. రాజస్థాన్‌లో జూన్ 15 నుంచి ఇప్పటి వరకు 80మంది మరణించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. గడచిన కొన్ని రోజులగా దేశరాజధాని ఢిల్లీలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. అయితే గురువారం కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. రోజంతా తేలికపాటి జల్లులతో ఉంటుందని అంచనా వేసింది.



## బిజెపితో ఒపిఎస్ తెగతెంపులు

### స్టాలిన్‌తో మార్నింగ్‌వాక్ .. వెనువెంటనే తన నిర్ణయం వెల్లడి

**చెన్నై,జూలై 31:** తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, అన్నాడిఎంకే బహిష్కృత నేత ఓపిఎస్‌గా పిలుచుకునే ఓ పన్నీర్ సెల్వం ఎన్డీయేతో తెగదెంపులు చేసుకున్నట్టు గురువారం ప్రకటించారు. గతేడాది పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఒపిఎస్ బిజెపి నాయకత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరిన విషయం తెలిసిందే. అయితే, తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌తో మార్నింగ్ వాక్ సందర్భంగా సమావేశమైన కొద్ది గంటల్లోనే పన్నీర్ సెల్వం ఈ ప్రకటన చేయడం గమనార్హం. అదే సమయంలో, వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్‌లో తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఈ పరిణామం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గత కొద్దిరోజుల నుంచి కేంద్ర ప్రభుత్వంపై పన్నీర్‌సెల్వం తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా తమిళనాడుకు 'సమగ్ర శిక్షాభియాన్' నిధులను విడుదల చేయకపోవడంపై ఆయన మండి పడ్డారు. విద్యార్థులు, ఉపాధ్యాయులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని ఒపిఎస్ ఆగ్రహంవ్యక్తం చేశారు. కాగా, 2022లోనే అన్నా డిఎంకే నుంచి పన్నీర్ సెల్వంను బహిష్కరించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు ఎన్నికల్లో అధికార డిఎంకే, నటుడు విజయం కొత్త పార్టీ టివికే, బిజెపి అన్నాడిఎంకే కూటమిమధ్య త్రిముఖ పోరు తప్పదని భావిస్తున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ పెట్టిన విజయ్‌కు ఇవే తొలి ఎన్నికలు.

## ఐర్లాండ్‌లో మరో జాత్యహంకార దాడి

**డబ్లిన్,జూలై 31:** ఐర్లాండ్‌లో జాత్యహంకార దాడి ఘటన చోటుచేసుకుంది. డబ్లిన్‌లో భారత్‌కు చెందిన ఓ వ్యక్తిపై అక్కడి కొందరు యువకులు దాడికి పాల్పడ్డారు. సంతోశ్ యాదవ్ అనే వ్యక్తి లెట్టర్‌కెన్ని సిటీలో ఉన్న విసార్ ల్యాబ్ అండ్ టెక్నాలజీ కంపెనీలో సీనియర్ డేటా అనలిస్టుగా పనిచేస్తున్నాడు. తనపై జరిగిన దాడిగురించి ఆయన తన లింక్డిన్ ప్రొఫైల్‌లో పోస్టు చేశారు. తల, ముఖం, మెడ, ఛాతి, చేతులు, కాళ్లపై యువకులు దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఈ ఘటనపై ఆయన సుదీర్ఘమైన పోస్టు చేశారు. భారతీయ సంతతి వ్యక్తులపై ఐర్లాండ్‌లో దాడులు పెరుగుతున్నట్లు అతను పేర్కొన్నారు.

డిన్నర్ చేసిన తర్వాత తన అపార్ట్‌మెంట్ వద్ద వాకింగ్ చేస్తున్న సమయంలో ఆరుగురు వ్యక్తులు అటాక్ చేసినట్లు సంతోశ్ యాదవ్ తెలిపారు. తన కంటి అద్దాలను తీసివేసి.. నిర్దాక్షిణ్యంగా తల, మెడపై దాడి చేశారన్నారు. రోడ్డుపైనే రక్తం కారుతున్న దశలో తనను వదిలేయడంతో అంబులెన్స్‌కు ఫోన్ చేశానని, వాళ్లు ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు. తన దవడ ఎముక విరిగినట్లు మెడికల్ బృందం పేర్కొన్నట్లు తన పోస్టులో తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఇదే కోవలో డబ్లిన్‌లోనే ఓ భారతీయుడిపై దాడి జరిగింది. చిన్న పిల్లలతో అనుచితంగా ప్రవర్తించాడనే నెపంతో ఒక గుంపు భారత వ్యక్తిపై దాడికి పాల్పడింది. ఈ ఘటన జరిగిన వారం తర్వాత మళ్లీ ఇప్పుడు మరో జాత్యహంకార దాడి వెలుగులోకి వచ్చింది.

## పహల్గాం ఉగ్రదాడి లష్కరే తోయిబా పనే!

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ,జూలై 31:** పహల్గాం ఉగ్రదాడిలో లష్కరే తోయిబా హస్తం ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. ఆపరేషన్ మహదేవ్ చేపట్టి అంతం చేసిన ముగ్గురు ఉగ్రవాదులు ఆ ఉగ్రసంస్థకు చెందినవారేనని స్పష్టం చేశారు. వాస్తవానికి పహల్గాం దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల తలపై కాల్చి చంపాలని ప్రజలు కోరుకున్నారని, యాదృచ్ఛికంగా ఆ ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు తలపైనే గురిచూసి కాల్చాయని ఆయన రాజ్యసభలో చెప్పారు. మహిళలు, పిల్లల ముందు మతం అడిగి మరీ చంపేశారని, ఇంత అనాగరిక నేరం ఇంతకు ముందు ఎన్నడూ జరగలేదని అమిత్‌షా అన్నారు. కాంగ్రెస్‌కు జాతీయ భద్రత కంటే రాజకీయాలే ముఖ్యమైపోయాని అమిత్ షా విమర్శలు గుప్పించారు. ఓటు బ్యాంకు రాజకీయాలతో కాంగ్రెస్ సంతృప్తి పడుతోందని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాక్‌ఆక్రమిత కాశ్మీర్‌లను పాకిస్థాన్‌కు ఇచ్చేసిందని, కానీ బీజేపీ దానిని తిరిగి భారత్‌లో చేరుస్తుందని అమిత్‌షా స్పష్టం చేశారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల వల్లే ఉగ్రవాదం వృద్ధి చెందిందని ఆయన విమర్శించారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఉంటే, ఉగ్రవాదులపై చర్య తీసుకునే బదులు పత్రాలను పంపి ఉండేదని ఆయన ఆరోపించారు. భారత్‌లో ఉగ్రవాదం పూర్తిగా అంతరించే దిశలో ఉందని, అది కచ్చితంగా అంతం అవుతుందని అమిత్‌షా అన్నారు. హిందువులు ఎప్పటికీ ఉగ్రవాదులు కాలేరని, ఈ విషయాన్ని ప్రపంచానికి గర్వంగా ప్రకటిస్తున్నానని తెలిపారు. మరోవైపు అమిత్‌షా మాట్లాడడం ప్రారంభించగానే ప్రతిపక్ష పార్టీలు నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడాలని డిమాండ్ చేశాయి. కానీ సభాధ్యక్షులు విపక్షాల డిమాండ్‌ను అంగీకరించలేదు. దీంతో వారు వాకౌట్‌చేశారు. అమిత్‌షా ప్రసంగాన్ని కొనసాగిస్తూ, కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర హోంమంత్రి చిదంబరంపై విమర్శలు గుప్పించారు. చిదంబరం నా రాజీనామా కోరారు. పహల్గాంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందినవారని రుజువు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు ఆపరేషన్ సిందూర్ సమర్థతను కూడా చిదంబరం సవాల్ చేశారు. అంటే కాంగ్రెస్‌కు జాతీయ భద్రత కన్నా రాజకీయాలు ముఖ్యం. అది ఓటు బ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాల్లో మునిగిపోయింది. కాంగ్రెస్ మనస్తత్వాన్ని చిదంబరం ప్రపంచానికి బహిర్గతం చేశారు. ఓటు బ్యాంకు కోసం వారు పాకిస్థాన్, లష్కరే తోయిబాతో సహా ఉగ్రవాదులు అందరికీ మద్దతు ఇస్తారని అమిత్‌షా విమర్శలతో ధ్వజమెత్తారు. శివాజీ మహారాజ్ మొఘలులపై పోరాడినప్పుడు, ఆయన యుద్ధ నినాదం హరహర మహాదేవ్. వాస్తవానికి భారతీయ సైనికులు వివిధ యుద్ధ నినాదాలు మతాలపై ఆధారపడి ఉంటాయి. అయితే వాటికి హిందూ, ముస్లింలతో సంబంధంలేదు. ఉగ్రవాదులను తుదముట్టించేందుకు మన సిఆర్‌పిఎఫ్, సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసులు చాలా కృషి చేశారు. కష్టతరమైన భూభాగంలో ఉంటూ, డ్రోన్‌ల ద్వారా పంపే ఆహారాన్ని తిన్నారు. ఇలా ఉగ్రవాదులను వెంబడించి వారికి తుదముట్టించారని రాజ్యసభలో హోంమంత్రి వివరించారు.

## మాలేగాం పేలుళ్లకేసులో ఏడుగురు నిందితులు నిర్దోషులే

### ముంబయి ఎన్ఐఎ కోర్టు తీర్పు



**ముంబయి,జూలై 31:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో ముంబయిలోని ఎన్ఐఎ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు నిందితులను నిర్దోషులుగా తేల్చింది. మాజీ ఎంపీ సాధ్వి ప్రజ్ఞా సింగ్ సహా మిగిలిన నిందితులు నేరం చేశారని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడిం చింది. మాలేగావ్‌లో బైకులోనే బాంబు పెట్టినట్లు ఎన్ఐఎ నిరూపించలేక పోయిందని కోర్టు పేర్కొంది.

మాజీ సాధ్వి ప్రజ్ఞాసింగ్‌కు సొంత బైకు ఉన్నట్లు ఆధారాల్లేవని న్యాయస్థానం పేర్కొంది. మరో నిందితుడు కర్నల్ ప్రసాద్ పురోహిత్ ఇంట్లో ఆర్డీఎక్స్ ఉన్నట్లు ఆధారాల్లే వని వివరించింది. ఘటనాస్థలం నుంచి వేలి ముద్రలు, డిఎన్ఎ నమూనాలను సేకరించలేదని తెలిపింది. నిందితుల మధ్య సమావేశాలు జరిగినట్లు, కుట్ర పన్నినట్లు దర్యాప్తు సంస్థ నిరూపించలేక పోయిందని పేర్కొంది. ఈ కేసులో తీవ్రవాద నిరోధక చట్టం చేర్చడానికి వీల్లేదని, అది చెల్లదని తీర్పులో స్పష్టంచేసింది. 2008 సెప్టెంబర్ 29న మాలేగావ్‌లో మసీదు వద్ద పార్క్ చేసిన బైకులో బాంబు పేలి ఆరుగురు దుర్మరణం చెందారు. 100 మందికిపైగా గాయ పడ్డారు. ఈ కేసులో బిజెపి నాయకురాలు, మాజీ ఎంపీ ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్, రిటైర్డ్ మేజర్ రమేష్ ఉపాధ్యాయ, అజయ్ రాహిర్కర్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి నిందితులుగాఉన్నారు.

17 సంవత్సరాల తర్వాత ఈ కేసులో తీర్పు వెలువరించిన ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు నిందితులు అందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో 2018లో ప్రారంభమైనవిచారణ 2025 ఏప్రిల్ 19న ముగియగా, ఆ రోజే తీర్పును రిజర్వుచేసిన న్యాయస్థానం గురువారం వెలువరించింది.

ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్ఐఎ, నిందితులకు తగినశిక్ష విధించాలని వాదించింది. ముస్లిం జనాభా గణనీయంగాఉన్న మాలేగావ్‌లో ఈ పేలుడు ద్వారా ముస్లిం సమాజంలోని ఒక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నించారని ఎన్ఐఏ ఆరోపించింది. మతపరమైన ఇందుకు కచ్చితమైనా, నిరూపించదగిన ఆధారాలు ఉన్నట్లు ఎన్ఐఎ వాదించింది. నిందితులు కుట్రలో నేరుగా పాల్గొన్నారని తెలిపింది. రంజాన్ మాసంలో, నవరాత్రికి ముందు పేలుడు జరపడం ద్వారా ముస్లిం సమాజంలోని మతకలహాల భయం సృష్టించాలనే ఉద్దేశంతోనే నిందితులు ఈ చర్యకు పాల్పడినట్లు ఎన్ఐఎ తెలిపింది.

## చైనాలో మెరుపు వరదలు

### కొట్టుకుపోయిన రూ. 12 కోట్ల బంగారం

### వెతుకులాటకు వీధుల్లో ఎగబడిన స్థానిక జనం!



**బీజింగ్, జూలై 31:** చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీ పడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీలో జూలై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్ర తీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణలోకి చొచ్చుకువచ్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి.

అయితే ఆ వరదల్లో కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్స్‌లో రీసైకిల్ చేసిన బంగారంతోపాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 12 కోట్ల పైమాటే) ఉంటుందని వెల్లడించారు.

బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కిలో బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.




## ట్రంప్ నిజం చెప్పినా తీరుమారని మోడీ

### లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,జూలై 31:** భారత ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీగా మారిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చేసిన వ్యాఖ్యలపై లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. భారత్ డెడ్ ఎకానమీ అని ప్రపంచంలో ప్రతి ఒక్కరికి తెలిసిపోయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి మినహా ప్రతి ఒక్కరికి ఈ విషయం తెలుసని ఎద్దేవా చేశారు. కేవలం ఒక అదానీకి సాయం చేసేందుకు భారత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని బిజెపిపై మండిపడ్డారు. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం కుదిరితే ట్రంప్ చెప్పినట్లే మోడీ చేస్తారు. మన ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా ధ్వంసంచేస్తుంది. దేశాన్ని పూర్తిగా నాశనం చేస్తున్నారు. నేనే కాల్పుల విరమణ చేశానని ట్రంప్ దాదాపు ముప్పయి 32 సార్లు చెప్పారు. దీంతో పాటు 5 ఇండియన్ జెట్లు కూడా కూలాయని అన్నారు. ఇప్పుడు వచ్చి ఏకంగా 25శాతం సుంకాలు వేస్తున్నానని ప్రకటించారు. వీటన్నింటికి ప్రధాని మోడీ సమాధానం చెప్పలేకపోతున్నారు, ఎవరి చెప్పుచేతల్లో ఆయన ఉన్నట్లని విపక్ష నేత రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. విదేశాంగ మంత్రి పార్లమెంట్‌లో మాట్లాడుతూ మనకు అద్భుతమైన విదేశాంగ విధానం ఉందని చెప్పారు. ఒకవైపు అమెరికా దూషిస్తుంది. మరో వైపు చైనా మనవెనుకపడుతుంది. మీరు ప్రపంచ వ్యాప్తంగా అఖిలపక్ష బృందాలను పంపినా ఒక్క దేశం కూడా పాకిస్థాన్ వైఖరిని ఖండించలేదు. ప్రధాని మెడీ తన ప్రసంగంలో ఎక్కడా ట్రంప్, చైనా పేరు ఎత్తలేదు. పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాకిస్థాన్ ఆర్మీ చీఫ్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి భోజనం చేసి భారీ విజయాన్ని సాధించామని అంటున్నారని రాహుల్ మండిపడ్డారు.

## భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'

### డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్, జూలై 31:** భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని కూడా తెలిపారు. తాజాగా రష్యా, భారత్‌లను ఉద్దేశిస్తూ ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ట్రూత్ సోషల్‌లో ఆయన ఓ పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నామన్నారు. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా రష్యా, యుఎస్‌లు కలిసి ఎలాంటి వ్యాపారం చేయట్లేదని ట్రంప్ స్పష్టం చేశారు. తర్వాత ఆ దేశ మాజీ అధ్యక్షుడు దిమిత్రి మద్వెదేవ్‌పై విరుచుకుపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారి తీయొచ్చని దిమిత్రి హెచ్చరించడంపై ట్రంప్ స్పందిస్తూ.. ఆయన ఇంకా అధ్యక్షుడిననే అనుకుంటున్నారని విమర్శించారు. ఆయనప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్చరించారు. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తాయని భారత్‌తోపాటు పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత దిగుమతులపై 25 శాతం సుంకంతోపాటు, పెనాల్టీలుకూడా విధించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూఢిల్లీ ఒకటని ఆరోపించారు. ఆగస్టు 1నుంచి ఈనిర్ణయం అమలులోకి వస్తుందన్నారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యుఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. ఈ సుంకాలపై భారత్ స్పందిస్తూ.. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## సంక్షిప్తంగా..

### డెల్టా విమానంలో కుదుపులు.. అత్యవసర ల్యాండింగ్

**వాషింగ్టన్, జూలై 31:** డెల్టా ఎయిర్‌లైన్‌కు చెందిన విమానం కుదుపులకు లోనైంది. దీంతో ఈ విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. అసలేం జరిగిదంటే.. బుధవారం డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన డిఎల్56 విమానం సాల్ట్ లేక్ సిటీ నుంచి ఆమ్‌స్టర్‌డామ్‌కు బయలుదేరింది. ఈ క్రమంలో విమానం ఒక్కసారిగా కుదుపులకు లోనైంది. దీంతో విమానాన్ని మినియాపొలిస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనలో 25 మందికిపైగా ప్రయాణికులకు గాయాలైనట్లు తెలుస్తోంది. దీంతో వెంటనే వైద్య సిబ్బంది క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి.. చికిత్స అందించారు. ఈ ఘటన సమయంలో విమానంలో 275 మంది ప్రయాణికులు, 13 మంది సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. డెల్టా ఎయిర్‌లైన్స్ కూడా దీన్ని ధ్రువీకరించింది. అయితే ఈ కుదుపులకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపింది.

### అండమాన్, నికోబార్‌లోని పోర్ట్‌బ్లెయిర్‌లో ఇడి దాడులు!

**న్యూఢిల్లీ, జులై 31:** ఓ మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అండమాన్ నికోబార్ దీవుల్లో సోదాలు నిర్వహించారు. ఈ దీవుల్లో ఇడి తనిఖీలు చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఓ సహకారబ్యాంకు రుణాల వ్యవహారంలో అవకతవకలకు పాల్పడినట్లు స్థానిక కాంగ్రెస్ మాజీ ఎంపి కుల్దీప్‌రాయ్‌శర్మ తదితరులపై ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఇడి అధికారులు పోర్ట్‌బ్లెయిర్ పరిసరాల్లోని తొమ్మిది ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. కోల్‌కతాలోనూ తనిఖీలు కొనసాగాయి. అండమాన్ నికోబార్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు ద్వారా రుణాలు, ఓవర్‌డ్రాఫ్ట్ మంజూరులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు 15 షెల్ సంస్థలు సృష్టించి బ్యాంకు నుంచి రూ.200 కోట్లకుపైగా రుణాలను మోసపూరితంగా తీసుకున్నారని అధికారులు వెల్లడించారు.

### రూ. 800 కోట్ల భూమి కబ్జా: కర్ణాటక లోకాయుక్తకు ఫిర్యాదు

**బెంగళూరు, జూలై 31:** కర్ణాటక రాజధాని బెంగళూరులో రూ. 800 కోట్ల విలువైన 108 ఎకరాల భూమిని కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌సి బాలకృష్ణ కబ్జా చేశారని బిజెపి నేత ఎన్ఆర్ రమేశ్ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సన్నిహితుడు యశ్వంత్‌పూర్ ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్, పలువురు ప్రభుత్వ అధికారులకు ఈ కబ్జాలో హస్తం ఉందని రమేశ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రమేశ్ లోకాయుక్తకు చేసిన ఫిర్యాదు ప్రకారం.. బెంగళూరు సౌత్ తాలూకాలోని తవరకేరె హొబ్లిలోని సర్వే నంబర్లు 233, 234, 235, 236లలో గల 108 ఎకరాల భూమి కబ్జాకు గురైంది. అందులో రూ. 165 కోట్ల విలువ చేసే 26 ఎకరాల భూమిలో ఇప్పటికే నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. కెంగెరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఈ యేడాది ఏప్రిల్ 3న ఈ రిజిస్ట్రేషన్ జరిగింది. యశ్వంత్‌పూర్ నియోజకవర్గం కురుబరహల్లి గ్రామంలోని 158 సర్వే నంబర్‌లో మరికొంత భూమి కబ్జాకు గురైంది. మొత్తం 130.29 ఎకరాల ఈ భూమి విలువ రూ. 800 కోట్లు ఉంటుంది. అంటే అక్కడ ఒక్కో ఎకరా రూ. 6 కోట్ల చొప్పున పలుకుతోంది.

### చీటింగ్‌కేసులో తమిళనటుడు అరెస్టు!



**చెన్నై,జూలై 31:** తమిళ నటుడు ఎస్. శ్రీనివాసన్‌ను ఒక భారీ మోసం కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.1000 కోట్ల లోన్ ఇప్పిస్తానని చెప్పి ఒక సంస్థ నుంచి రూ. 5 కోట్లు తీసుకుని మోసం చేసినట్లు ఆరోపణలు రావడంతో అతడిని బుధవారం ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2010లో ఓ సంస్థకు రూ.1000 కోట్లు రుణం ఇప్పిస్తానని శ్రీనివాసన్ హామీ ఇచ్చారు. దీనికి బదులుగా వారి వద్ద నుంచి రూ.5 కోట్లు అడ్వాన్స్‌గా తీసుకున్నారు. నెల రోజుల్లో లోన్ వస్తుందని రాకపోతే డబ్బులు తిరిగి ఇస్తానని హామీ ఇచ్చారు. అడ్వాన్స్‌గా తీసుకున్న డబ్బును వ్యక్తిగత అవసరాల కోసంతో పాటు సినిమాల నిర్మాణానికి ఉపయోగించినట్లు సమాచారం. అయితే, నెలలు గడిచినా రుణం మంజూరు కాకపోవడంతో మోసపోయామని గుర్తించిన సంస్థ యాజమాన్యం పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఢిల్లీ పోలీసులు శ్రీనివాసన్‌ను చెన్నైలో అరెస్టు చేశారు. ఇక, 2010లో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టిన శ్రీనివాసన్ ఇప్పటివరకు 60కి పైగా చిత్రాల్లో నటించారు.

01-8Pg6exHMNWJQE.qxd:01-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:15 AM Page 1



# దసరా ఉత్సవాల విజయవంతానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం: కలెక్టర్ లక్ష్మీశ



సమన్వయ శాఖల అధికారుల సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై గతేడాది దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు విజయవంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మిన్నగా సామాన్య భక్తులకు తొలి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక ప్రకారం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సాంకేతికత, ఏఐ టూల్స్ అనుసంధానంతో భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబులు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు జరగనున్న దసరా ఉత్సవాలపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన సమావేశంలో రెవెన్యూ, దేవాదాయ, పోలీస్, వీఎంసీ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, రవాణా, ఆర్ అండ్ బీ, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, అమ్మవారి అలంకరణలు, భక్తుల క్యూలైన్లు, బ్యారికేడింగ్, ఆన్‌లైన్, కరెంట్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్, మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘాట్ల వద్ద షవర్ల ఏర్పాటు, భద్రతా వ్యవస్థ, ప్రసాదాల తయారీ, పంపిణీ, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, వైద్య శిబిరాలు, పాస్‌ల జారీ, సూచిక బోర్డుల ఏర్పాటు తదితరాలపై చర్చించి.. గత జాగ్రత్తలుపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఏటా దసరా ఉత్సవాలకు విజయవాడ వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోందని.. ఈ ఏడాది రోజుకు దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశముందని.. అదేవిధంగా మూలా నక్షత్రం రోజున దాదాపు 1,50,000 నుంచి రెండు లక్షల వరకు భక్తులు రావొచ్చన్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తారని.. ఎంత మంది నగరానికి వచ్చినా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

## కరవు పరిస్థితులు కనిపిస్తున్నా పాలకులు స్పందించరా..



**వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం, జూలై 31 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితులతో కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నా జిల్లాలోని మంత్రులు, ప్రజా ప్రతినిధులు రైతాంగాన్ని ఆదుకునే దిశగా ప్రయత్నం చేయరా అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా వర్షాలు కురిస్తే వేరుశనగ, పత్తి, ఆముదం, కందులు వంటి పంటలు సాగు చేస్తే వర్షాలు రాకపోవడంతో పంటలు కూడా ఎండిపోయే పరిస్థితి ఏర్పడి గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. సాధారణ సాగు విస్తీర్ణం జిల్లాలో 15 లక్షలు ఎకరాలు కాగా ఇప్పటి వరకు 3.9 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేసిని పరిస్థితి కనిపిస్తోం దన్నారు.

## అత్యధిక కాలం ప్రధానిగా సేవలు అందించిన నేతగా మోడీ

### నిబద్ధతతో పని చేసినందుకే మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష హోదా: మంత్రి సత్య కుమార్



శోభాయాత్రలో పాల్గొన్న మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు

**పుట్టపర్తి టౌన్, జులై 31,ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో జరిగిన శోభయాత్ర మరియు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఉత్సాహంగా జరిగింది. గురువారం జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణంలోని విద్యాగిరి నుండి ఆర్.వి.జె. కళ్యాణ మండపం వరకు జరిగిన శోభయాత్ర ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన జవహర్లాల్ నెహ్రూ తర్వాత నరేంద్ర మోడీ మొదటి స్థానంలో ఉన్నారన్నారు. మోదీ నాయకత్వంలో భారతదేశ పటం పై తన గుర్తింపు మరింత బలంగా చాటిందన్నారు. ఇది ప్రతి దేశ పౌరునికి గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిబద్ధతతో పని చేసినందుకే రాష్ట్ర అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్‌కి అవకాశం దక్కిందన్నారు. ఆయనకు నిబద్ధత అహంభావం లేని ఆచరణ కార్యకర్త స్థాయిలో మొదలై విశ్వాస ప్రయాణం ఫలితమేనన్నారు.

## పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపడంలో విజయవంతమైన మంత్రి లోకేష్

### - సింగపూర్ టూర్ సక్సెస్‌తో స్వదేశానికి బయలుదేరిన యువనేత



పర్యటన అనంతరం లోకేష్‌కు వీడ్కోలు పలుకుతున్న ఏపి ఎన్ఆర్‌టి చైర్మన్ రవి.వేమూరి

**సచివాలయం,జూలై 31,ప్రభాతవార్త :** రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలసి రాష్ట్ర విద ,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. 4రోజుల పర్యటన ముగించుకొని గురువారం ఉదయం స్వరాష్ట్రానికి బయలుదేరిన మంత్రి లోకేష్‌కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు,ఏపి ఎన్ఆర్‌టి చైర్మన్ రవి.వేమూరి ఆత్మీయ వీడ్కోలు పలికారు. కనీవిని ఎరుగని రీతిలో సింగపూర్ ప్రభుత్వ పెద్దలు,పారిశ్రామికవేత్తల నుంచి లభించిన స్పందన ఏపి బ్రాండ్ ఇమేజ్‌ను ఇనుమడింపచేసింది. ఈ పర్యటనలో సీఎంతో కొన్ని,విడిగా మరికొన్ని కార్యక్రమాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో వన్ టు వన్ చర్చలు 19,జి టు జి (గవర్నమెంట్ టు గవర్నమెంట్) సమావేశాలు 6,4, రౌంట్ టేబుల్ సమావేశాలు,4సైట్ విజిట్లు,రోడ్ షో/ దయాస్పోరా ఈవెంట్స్ 2 కలిపి మొత్తం 35కార్యక్రమాలకు లోకేష్ హాజరయ్యారు.

## ఎస్ఆర్ పురంలో డెయిరీ రీజినల్ మేనేజర్ అనుమానాస్పద మృతి

**శ్రీరంగరాజపురం, జులై 31 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలంలో ఓ ప్రైవేటు డైరీలో రీజినల్ డైరీ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించే కొండల్‌గౌడ్(35) గురువారం తెల్లవారుజాము ఎస్ఆర్ పురం మండలం ఎస్ఆర్ పురం గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో మృతదేహమై కన్పించాడు. ఈ వ్యవసాయ బావిలో కొండల్ గౌడ్‌ను ఎవరైనా హత్య చేసి తోసివేశారా! లేక అతనే ప్రమాదవశాత్తు జారి పడి బావిలో మృతి చెందాడా! అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాలు ఇలా వున్నాయి. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహబూబ్‌నగర్ మండలం సంగమ్మపల్లి గ్రామంకు చెందిన జగయ్య కుమారుడు కొండల్‌గౌడ్ గంగాధరనెల్లూరు నియోజక వర్గంలోని కార్వేటినగరం మండలం కొల్లాగుంట గ్రామంలో నివాసం వుంటూ పాలసముద్రం మండలంలోని ఓ ప్రైవేటు డైరీలో రీజినల్ డైరీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొండల్‌గౌడ్ మంగళవారం రాత్రి ఎస్ఆర్ పురం మండలం పెద్దకొండపల్లి వద్ద వున్న డైరీ సెంటర్‌లో తన విధులు నిర్వర్తించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో అంకనపల్లి గ్రామం సమీపంలో వున్న ఓ వ్యవసాయ బావిలో పడినట్లు తెలుస్తోంది.

## సమాచార శాఖ పబ్లిసిటీ అసిస్టెంట్ చోరగుడి జాక్సన్ బాబు పదవీ విరమణ

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** సమాచార శాఖ పబ్లిసిటీ అసిస్టెంట్ చోరగుడి జాక్సన్ బాబు పదవి విరమణ చేసారు. రాష్ట్ర సమాచార కేంద్రం, విజయవాడలో పబ్లిసిటీ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవి విరమణ చేసిన చోరగుడి జాక్సన్ బాబు యొక్క వీడ్కోలు సమావేశాన్ని రాష్ట్ర సమచార , పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. 30 సంవత్సరాలు విధిగా తన భాద్యతలను నిర్వర్తిస్తూ తనదైన శైలిలో సేవలు అందించిన చోరగుడి జాక్సన్ బాబుకు పదవి విరమణ శుభాకాంక్షలను తెలియజేస్తూ తను సేవలకు గుర్తుగా సమాచార శాఖ ఉద్యోగులంతా కలిసి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమచార మరియు పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సమచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్ .స్వర్ణలత మాట్లాడుతూ, జాక్సన్ బాబు దాదాపు 30 సంవత్సరాల పాటు నిర్విరామంగా పబ్లిసిటీ అసిస్టెంట్ గా సేవలు అందించారని, ఉద్యోగ రిత్యా ఎన్నో రోజులు కుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చిన సందర్భంలో కూడా సంయమనం కోల్పోకుండా భాద్యతలు నిర్వర్తించారని తెలియజేస్తూ పదవి విరమణ చేపడుతున్న జాక్సన్ బాబుకి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర సమచార,పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ జాక్సన్ బాబుకు పదవి విరమణ శుభాకాంక్షలను తెలియచేసారు.

## ప్రకాశం బ్యారేజీ వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి

**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద కవరద ఉధృతి పెరుగుతోంది. ఎగువ నుంచి బ్యారేజీకి వస్తోన్న వరద నీరు 2 లక్షల 65 వేల క్యూసెక్కులుగా ఉంది. పులిచింతల నుంచి దిగువకు నీరు వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ వద్ద వరద తీవ్రత పెరుగుతుందికృష్ణా తూర్పు ప్రధాన కాలువ, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువ, గుంటూరు ఛానళ్లతోపాటు బ్యారేజీ దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజీలోని 70 గేట్లు తెరిచి 10 గేట్లను 5 అడుగుల మేర, 60 గేట్లను 6 అడుగుల మేర ఎత్తి నీటిని వదులుతున్నారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంత ప్రజలు, లంకగ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు జి. లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం చినలంక, ఫెర్రీ ఘాట్ ప్రాంతాల్లో కలెక్టరు లక్ష్మీశపర్యటించారు. ఎగువన నాగార్జునసాగర్ నుంచి వస్తున్న వరదతో పులిచింతల ప్రాజెక్టు నిండు కుండలా మారింది. 41.58 టీఎంసీల నీరు చేరడంతో 12 గేట్లను మూడు అడుగులకు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువనున్న ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 3,01,167 క్యూసెక్కులు ఉంది. గంట గంటకూ సాగర్ నుంచి ప్రవాహం పెరుగుతోందని పులిచింతల ప్రాజెక్టు డీఈ వెంకట్ తెలిపారు. భారీగా వరద వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను ఎత్తి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు. నదీ తీరాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 94,679 క్యూసెక్కులు ఉందని, ఇది 3 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉంది.

## జగన్ లాంటి వ్యక్తిని ప్రజలు దూరంగా పెట్టాలి

### - ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, జూలై 31, ప్రభాతవార్త** గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఫ్రస్టేషన్ ఎక్కువై అనవసర మాటలు మాట్లాడుతున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పక్కన వాళ్లు చెప్పింది వింటూ మాట్లాడుతున్నారని విమర్శించారు. రూరల్ నియోజకవర్గం బుజబుజ నెల్లూరులో గురువారం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో కలిసి 61 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో 61 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎక్కడి నుంచైనా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని కోటంరెడ్డి సోదరులను అభినందించారు. అన్నకు తోడుగా గిరిధర్‌రెడ్డి ప్రజల సమస్యలను పరిష్కరించేలా పనిచేస్తున్నారని కొనియాడారు. నెల్లూరుకు వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి అనవసరంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో ఏ గ్రామానికైనా జగన్‌మోహన్ రెడ్డి తిరిగారా అని ప్రశ్నించారు. ఏ ఒక్క మంచి పని చేయలేదని, బూతులు మాట్లాడే వారినే లీడర్లుగా తన పక్కన పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యక్తిని ప్రజలు దూరంగా పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మద్యం కుంభకోణం కేసులో సీజ్ చేసిన నగదును బ్యాంకులో డిపాజిట్ చేయండి - సిట్‌కు విజయవాడ ఎసిబి కోర్టు ఆదేశం

**విజయవాడ, జులై 31,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు.

## 'లులు'కు భూ కేటాయింపుపై హైకోర్టు విచారణ సవరణ పిటిషన్ వేసేందుకు వెసులుబాటు

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** లులు సంస్థకు విశాఖపట్నం,విజయవాడలలో భూ కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీఓను సవాలు చేస్తూ సవరణ పిటీషన్ దాఖలు చేసేందుకు పిటీషనర్‌కు హైకోర్టు వెసులుబాటు ఇచ్చింది. న్యాయవాది పాక సతయనారాయణ గురువారం తెలిపారు విశాఖ షాపింగ్ మాల్ ఏర్పాటుకు లులు గ్రూప్ ఇంటర్నేషనల్ సంస్థకు ప్రభుత్వం నామమాత్రపు ధరతో 13.83 ఎకరాలను కేటాయించబోతోందంటూ న్యాయవాది పాక సత్యన్నారాయణనే పిల్ వేసారు. విచారణను వారం రోజులకు వాయిదా వేసింది. సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. విశ న్యాయవాది అశోక్‌రాం వాదనలు వినిపిస్తూ...'లులు' గ్రూప్‌నకు విశాఖలో ఓసారి భూములు కేటాయించి, రద్దు చేశారు. ఆ సంస్థ చైర్మన్ లేఖ రాశారనే కారణంతో బిడ్‌లను ఆహ్వానించకుండానే ప్రభుత్వం మళ్ళీ భూములు కేటాయించబోతోంది. తాజాగా విజయవాడ లోనూ భూ కేటాయింపునకు అంగీకరిస్తూ జీఓ ఇచ్చింది. ' ఆ జీవోను సవాలు చేస్తూ సవరణ పిటీషన్ వేసేందుకు అనుమతి ఇవ్వాలి' అని కోరగా ధర్మాసనం అంగీకరించింది.

## తిరుపతి జూపార్కు అటవీప్రాంతంలో వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతి,జూలై 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి–చెర్లోపల్లి బైపాస్‌మార్గంలోని ఎస్వీజూపార్కుఅటవీప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి(55) ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం మధ్యాహ్నం ఈ విషయాన్ని కొందరు గమనించి తిరుపతి నగర వెస్టుపోలీసులకు సమాచారం అందించారు. వెస్టు పోలీసులు అటవీప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని క్రిందకు దించారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఎవరైనా స్థానికుడై ఉండవచ్చని, కుటుంబకలహాలు కారణంగా ఈ ఆత్యహత్యకు పాల్పడిఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు, తిరుపతి వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుని ఒంటిపై బ్లూరంగు చొక్కా, నలుపురంగు ఫ్యాంటు ఉంది. అలాగే తిరుపతి వెస్ట్ రైల్వేస్టేషన్ సమీపంలోని రైలుపట్టాలపై గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రైలునుండి క్రిందపడ్డాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా తెలియడం లేదు. మృతుని కుడిచేతిపై కృష్ణమూర్తి పచ్చబొట్టు, రాగికంకణం ధరించి ఉన్నాడు. రిబ్స్‌వద్ద పిజికె పచబొట్టు ఉంది.

## ప్రత్తిపాడు మండలంలో పెన్షన్ సొమ్ము గోల్‌మాల్..

### రూ.14 లక్షలు దుర్వినియోగం

**ప్రతిపాడు, జూలై 31( ప్రభాతవార్త ):** ప్రత్తిపాడు మండల ప్రజాపరిషత్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ నిమిత్తం విడుదలైన నిధులు పంపిణీ చేయగా మిగిలిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు తిరిగి జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించిన అవినీతి ఘటన వెలుగులోకి రావడం తీవ్ర దుమారం రేపుతోంది. దీనికి సంబంధించి చిన్న శంకర్లపూడి, ఒమ్మంగి, గోకవరం, చింతలూరు, గజ్జనపూడి గ్రామాల్లో సుమారు రూ.14 లక్షల పెన్షన్ సొమ్ము ప్రభుత్వ ఖాతాలోకి జమ చేయకుండా మాయమయ్యిందని తాజా విచారణల్లో తేలింది. గామాల వారీగా దుర్వినియోగ వివరాలు ఇలా ఉన్నాయి.

చిన్న శంకర్లపూడిలో రూ 7,46,250లు, ఒమ్మంగిలో రూ 3,75,000లు,గోకవరంలో రూ 2,03,250లు, చింతలూరులో రూ 1,90,250లు,గజ్జనపూడిలో రూ 45,000 లు గ్రామాల్లో నిధులు దుర్వినియోగం అయినట్లు ఎంపీడీవో ఇచ్చిన షోకాజు నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసు అందిన 24 గంటల్లో ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఆదేశించారు. లేనియెడల క్రమశిక్షణ చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎండిఓ షోకాజ్ నోటీసులో హెచ్చరించారు.

# తిరుమల సమాచారం

## ఆగస్ట్ 5నుండి పవిత్రోత్సవాలు - 4న అంకురార్పణ



**తిరుమల,జూలై 31ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు, సేవలు జరిగే తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆలయంలో ఆగస్ట్ 5వతేదీ నుండి 7వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో ఈ పవిత్రోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో టిటిడి ఆలయ అర్చకులు శాస్రోక్తంగా చేపడతారు. ఆలయంలో పలురకాలుగా భక్తులవల్ల గానీ,ఆలయ అధికారులు, అర్చకుల వల్ల తెలిసీతెలియక చేసిన తప్పిదాలు, పొరబాట్లు వల్ల దోష నివృత్తికి ఈ పవిత్రోత్సవాలు జరిపించడం ఆనవాయితీ. ఆగస్ట్ 5వతేదీ నుండి మూడురోజులు జరిగే ఈ ఉత్సవాలకు 4వతేదీ సోమవారం రాత్రి అంకురార్పణ కార్యక్రమం చేపడతారు. 5వతేదీ మంగళవారం ఉదయం నుండి 7వతేదీ గురువారం పవిత్రాలు సమర్పణతో ముగుస్తాయి. ప్రతిరోజూ ఉదయం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు విశేష స్నపనతిరుమంజన అభిషేకాలు జరిపిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో కొన్ని ఆర్జితసేవలు రద్దయ్యాయి. పవిత్రోత్సవాలకు గృహస్థ భక్తులను అనుమతినిస్తారు.

## ముగిసిన సద్గమయ శిక్షణ తరగతులు



**తిరుమల,జూలై 31ప్రభాతవార్తప్రతినిధి:** యువత మేలుకో మీ శక్తిని తెలుసుకో అనే నినాదంతో ఐదురోజులపాటు తిరుపతిలోని టిటిడి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు సద్గమయ శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. జీవన వికాసం,నిజమైన వ్యక్తిత్వం, మానసిక శక్తులు ,స్వామివివేకానంద,దృఢ సంకల్పం,కనిపించే దేవతలు,అవరోధాలే అవకాశాలు, వ్యక్తిత్వ వికాస కథలు, శ్రీరామకృష్ణ పరమహంస,నీతికథ రత్నములు, బుద్ధివికాసం ,సక్సెస్‌ఆఫ్ స్టూడెంట్స్ పుస్తకప్రసాదాలను విద్యార్థులకు అందించారు. 700మంది విద్యార్థులకు 7పాఠశాలలకు చెందిన వారికి ఈ శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు భక్తిభావం అలవరచుకోవాలని, సనాతన హిందు ధర్మపరిరక్షణపై అధ్యాపకులు బోధించారు.

## అక్రమ కేసులకు అధైర్యపడవద్దు అండగా ఉంటాం

### -'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ ప్రారంభంలో భూమన




**తిరుపతిరూరల్, జూలై 31 ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడవద్దు...అధైర్య పడవద్దు ఎల్లవేళల పార్టీ మీకు అండగా ఉంటుందని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం తుమ్మలగుంటలో 'బాబు షూరిటీ...మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని భూమన కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రజలకు సంక్షేమం అందిందని...ప్రస్తుత కూటమి పాలనలో సంక్షోభం తప్ప సంక్షేమం కంటికి కనబడలేదని ఆవేదన వ్యక్తం చేసారు. చంద్రబాబు ప్రజలను మోసం చేయడం తప్ప...ఇచ్చిన హామీలను ఏనాడు అమలు చేయలేదన్నారు. గడిచిన ఏడాది కూటమిపాలనలో ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని ఏద్దేవ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని నమ్మబలికి ప్రజలను నట్టేట ముంచేసారన్నారు. ఉచిత గ్యాస్ ఇస్తామని తుస్సుమనిపించారు. ఇదిగో తల్లికి వందనం అన్నారు...ఎవ్వరికి అందకుండా చేసారు. ఆడబిడ్డ నిధి అన్నారు...ఆ పథకాన్ని ఆమడ దూరాన నిలిపేసారు. నిరుద్యోగులకు బృతి అన్నాడు...నిరుద్యోగుల నెత్తిన శఠగోపం పెట్టాడు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారుడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఎన్నికలలో ఇచ్చిన 143 హామీలను చంద్రబాబు విస్మరించాడన్నారు.

## నైపుణ్యం కలిగిన యువత కొరత ప్రపంచదేశాలను వేధిస్తున్నది

### - నైపుణ్య ఉద్యోగుల నియామక విభాగాధిపతి డా. బాల సుబ్రమణియన్ రమణి

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** నైపుణ్యం కలిగిన యువత కొరత ప్రపంచదేశాలను వేధిస్తుందని, జర్మన్ దేశంలో నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జర్మనీలోని లోయర్ సాక్సోనీ రాష్ట్రం, ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖలో నైపుణ్య ఉద్యోగుల నియామక విభాగాధిపతి డా. బాల సుబ్రమణియన్ రమణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు లోయర్ సాక్సోనీ రాష్ట్రం మధ్య నైపుణ్యాభివృద్ధి, జర్మన్ భాష శిక్షణ , ఇతర రంగాల్లో ద్వైపాక్షిక సహకార అవకాశాలపై డా. బాల సుబ్రమణియన్ రమణి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బాల సుబ్రమణియన్ రమణి మాట్లాడుతూ జర్మనీలో ప్రస్తుతం 7 లక్షల పైగా ఉద్యోగ ఖాళీలు ఉండగా, 2035 నాటికి మరో 70 లక్షల నిపుణుల అవసరం ఉంటుందని అంచనావేశామన్నారు. రవాణా, నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, ఇంజినీరింగ్, ఐటీ వంటి కీలక రంగాల్లో నైపుణ్య నిపుణుల కొరత ఉండనుందని వివరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా జర్మనీ భారతదేశాన్ని వ్యూహాత్మక భాగస్వామిగా గుర్తించిందని, 2024లో ప్రారంభించిన ఇండియా స్కిల్డ్ లేబర్ స్ట్రాటజీ మరియు వలస గమనం భాగస్వామ్య ఒప్పందం ఈ సహకారానికి బలం చేకూర్చాయన్నారు. ఏపీ యువత నైపుణ్య విద్యతో పాటు జర్మన్ లాంగ్వేజీ పై పట్టు సాధించాలని కోరారు. స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ , హయ్యర్ ఎడ్యుకేషన్, మరియు స్కూల్ ఎడ్యుకేషన్ విభాగాల కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు.

## వివాదాలకు ఆస్కారం లేకుండా మార్గదర్శులను గుర్తించండి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**జూలై 31, ప్రభాతవార్త ప్రతినిధి :** స్వర్ణాంధ్ర పి4 కార్యక్రమం అమల్లో భాగంగా మార్గదర్శులను గుర్తించే విషయంలో ఎటు వంటి వివాదాలకు, విమర్శలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించిన విధంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చే మార్గదర్శులకే బంగారు కుటుంబాలను దతత్త నివ్వాలని, అప్పుడే బంగారు కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని తద్వారా ప్రభుత్వం యొక్క ఆకాంక్ష కూడా నెరవేరుతుందన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి స్వర్ణాంధ్ర శ4 ఫౌండేషన్, నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ, గ్రీన్ హైడ్రోజన్ హబ్ మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాలను దత్తత చేసుకునే విషయంలో ఎవరినీ వత్తిడి చేయవద్దని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాలన్నారు. సమాజంలో మంచి స్థానాల్లో ఉన్న వారు మార్గదర్శులుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చే విధంగా మోటివేట్ చేయాలని తద్వారా మార్గదర్శులకు పెద్ద ఎత్తున గుర్తించాలన్నారు. ఆగస్టు 16న ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ప్రారంభించే ఆలోచనలో ప్రభుత్వం ఉందున, ఆగస్టు 15 కల్లా నిర్ణీత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్లకు ఆయన సూచించారు. సమాజంలో జ్ఞాన పరంగా, ఆర్థిక పరంగా మరియు వృత్తి నైపుణ్య పరంగా ఉన్న వ్యత్యాలను రూపుమాపడానికే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించి విజయవంతంగా అమలు పర్చాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమం అమలుకు సంబందించి కమ్యునికేట్ చేస్తున్న ఎస్.ఓ.పి.లను సక్రమంగా అనుసరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

రాష్టాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి దోహదపడే విధంగా రాష్ట్రంలో నున్న జల వనరులను అన్నింటిని పరిరక్షించుకునేందుకై అవసరమైన మరామత్తులు, పునరుద్దరణ పనులను నిర్వహించేందుకు ప్రతిపాదనలను సత్వరమే ప్రభుత్వానికి నివేదించాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పథకం క్రింద కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా నిధులతో రాష్ట్రంలోని జలవరులను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, ఈ కార్యక్రమం విజయవంతం చేసే అంశంపై కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు.

## గూగుల్‌కు విశాఖలో 50 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రంగం సిద్ధం

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాత వార్త :** విశాఖలో గూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టబోతోందన్న ప్రచారం చాలా రోజులుగా జరుగుతోంది. గతంలో ఎంవోయూ కూడా చేసుకున్నారు. అయితే ఏ విభాగంలో పెట్టుబడులు పెడతారన్నదానిపై ఇప్పుడిప్పుడే క్లారిటీ వస్తోంది. అమెరికా తర్వాత అతి పెద్ద డేటా సెంటర్ ను విశాఖలోనే ఏర్పాటు చేయాలని గూగుల్ నిర్ణయించుకున్నట్లుగా అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ ప్రకటించింది. గూగుల్ విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను నిర్మించడానికి 6 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుందని రాయిటర్స్ రిపోర్ట్ చేసింది. అంటే మన రూపాయల్లో 50 వేల కోట్లు. ఈ పెట్టుబడిలో 2 బిలియన్ల రెన్యూవబుల్ ఎనర్జీ కెపాసిటీ కోసం కేటాయిస్తారు. ఇది డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ అందిస్తుంది. ఈ డేటా సెంటర్ ఆసియాలో అతిపెద్దదిగా ఉంటుందని, సింగపూర్, మలేషియా, థాయిలాండ్‌లలో గూగుల్ డేటా సెంటర్ విస్తరణలో భాగంగా ఉంటుందని రాయిటర్స్ చెబుతోంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌ను ఒక టెక్ హబ్‌గా మార్చడంలో భాగంగా, విశాఖపట్నంలో మూడు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.

11 page:01-8P□g7exHMNWJQE.qxd 01/01/01 9:54 AM Page 1



## శ్రీశైలమల్లన్నను దర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీశైలమల్లన్నకు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం వేద ఆశీర్వచనం ఇచ్చి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీశైల క్షేత్రంలోని 'తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీ' ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కుర్మయ్యగారి శాంతమ్మ నారాయణరావు భవన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదని, ఎవరు ఎక్కడ ఉన్నా. సమాజహితం కోసం పాటుపడాలని అన్నారు. కార్యవర్గ సభ్యులు ఒక కుటుంబంగా శ్రీశైలంలో వసతిగృహం నిర్మించుకోవడం సంతోషకరం, అభినందనీయమన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీకి ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు

### నాలుగు కోర్సుల్లో అడ్మిషన్లు.. ఈ యేడాది నుంచే అడ్మిషన్ల స్వీకరణ: ప్రభుత్వ ఉత్తర్వులు

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ఇంజనీరింగ్ కాలేజీకి అనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ యూనివర్సిటీలో కొత్తగా ఇంజనీరింగ్ కాలేజీని అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఏర్పాటు కానున్న యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 4 కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 32ను విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో బిటెక్-సిఎస్ఈ, బిటెక్-సిఎస్ఈ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్), బిటెక్- కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ, బిటెక్-డాటా సైన్స్ కోర్సుల్లో ఈ ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు తీసుకోనున్నట్టు విద్యాశాఖ సెక్రెటరీ యోగితా రాణా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒక్కో కోర్సులో 60 సీట్ల చొప్పున 240 సీట్లను భర్తీ చేయనున్నారు. అయితే ఇప్పటికే ఎప్ సెట్- 2025 సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ పూర్తయిన నేపథ్యంలో మూడో ఫేజ్‌లో తెలంగాణ యూని వర్సిటీకి మంజూరైన ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్లు తీసుకోనున్నట్టు తెలుస్తోంది.

## రెండు వారాల్లో చేపపిల్లల బకాయిలు చెల్లించాలి

### మత్స్య శాఖ అధికారులకు హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని జలాశయాల్లో ఉచిత విడుదల చేసేందుకు గాను వివిధ కంపెనీల వద్ద కొనుగోలు చేసిన చేప, రొయ్య పిల్లలను సరఫరా చేసిన వారికి 2 వారాల్లో డబ్బులు చెల్లించాలంటూ మత్స్యశాఖకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బిల్లులు చెల్లించి గత ఉత్తర్వుల అమలు నివేదికను సమర్పించాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. కాగా తమకు ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లించాలంటూ డిసెంబర్లో ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో చేప, రొయ్య పిల్లల పంపిణీదారులు దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్లపై జస్టిస్ ఎన్వీ. శ్రవణ్ కుమార్ విచారించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సాంకేతిక కారణాలతో బిల్లులు చెల్లించకలేకపోయామన్నారు. ప్రస్తుతం రూ.27 కోట్ల మంజూరైందని, త్వరలో బిల్లుల చెల్లిస్తామని చెప్పారు. ఇక పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వినిపిస్తూ పిటిషనర్లకు బిల్లులు విడుదల చేస్తే చాలని ధర్మాసనానికి తెలియచేశారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయస్థానం 2 వారాల్లో బిల్లులు చెల్లించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ విచారణకు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ ముఖ్యకార్యదర్శి సభ్యసాచి ఘోష్, మత్స్యశాఖ కమిషనర్ ప్రియాంక ఆన్లైన్ ద్వారా కోర్టు ముందు హాజరయ్యారు. అలాగే నాగర్‌కర్నూల్ కలెక్టర్ బి.సంతోష్, మత్స్య శాఖ సంచాలకులు శ్రీనివాస్ వ్యక్తిగతంగా హాజరయ్యారు.

## ఆగష్టు 2న జరుగు ధర్నాను విజయవంతం చేయండి

గుంటూరు విద్య,జూలై 31,ప్రభాతవార్త : ఉద్యోగ ఉపాధ్యాయ బకాయిలు విద్యారంగ ఆర్థిక సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్యాప్టో పిలుపుమేరకు ఆగష్టు 2వ తేదిన గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ప్యాప్టో చైర్మన్ కె.నరసింహారావు కోరారు. ధర్నా సన్నాహక సమావేశం స్థానిక ఏపిటిఎఫ్ 257గుంటూరు జిల్లా కార్యాలయంలో ఫ్యాప్టో జిల్లా కార్గవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫ్యాప్టో చైర్మన్ నరసింహారావు సెక్రటరీ జనరల్ కె.వీరాంజనేయులు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ యు రాజశేఖర్, డి.కె.సుబ్బారెడ్డి, ఎండి. ఖలీల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.బసవలింగారావు, ఎండి సాలార్‌బేగ్, బాలాజీ సీనియర్ ఉపాధ్యాయ నాయకులు విజయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మినహాయించాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాలి ్స న బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఆర్థిక సమస్యలు సాదన కొరకు ఆగస్టు 2వ తారీఖున జరుగు ధర్నాలో ఉద్యోగ ఉపాధ్యాయులు మరియు పెన్షనర్ ్స అధికసంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## గ్రీన్ వెహికల్ పార్కింగ్ షెడ్డు ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై31, ప్రభాతవార్త:** వర్సిటీలో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ హాస్టల్ వద్ద గ్రీన్ వెహికల్ షెడ్డును గురువారం తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు ప్రారంభించారు. గ్రీన్ టెక్నాలజీలో భాగంగా వర్సిటీలో అందు బాటులో ఉన్న సోలార్ ప్యానల్స్‌ని సేకరించి షెడ్డును ఏర్పాటు చేశారు. సోలార్ ప్యానల్స్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ హాస్టల్ కు అనుసందానం చేశారు. ఈ సందర్భంగా



వీసి మాట్లాడుతూ గ్రీన్ టెక్నాలజీకి అనుగుణంగా వర్సిటీ అడుగులు వేస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ తాత్కాలిక డైరెక్టర్ ఆచార్య పద్మావతి, ఎన్ఎస్ఎస్ తాత్కాలిక కోఆర్డినేటర్ ఆచార్య దివ్యతేజోమూర్తి, డిఇఇ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖలో అందుబాటులోకి ఇ-ఆఫీసు సర్వీసు

### ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** దేవాదాయ శాఖ ఫైల్స్ అన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు దేవా దాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం ఆమె సచివాలయంలో దేవాదాయ శాఖకు సంబంధించి ప్రధాన కార్యాలయం కమిషనరేట్‌లో ఇ-ఆఫీస్ సర్వీసును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ఇ-ఆఫీస్ వల్ల దేవాదాయ శాఖలో సంస్కరణలు జరుగుతాయని, ఇదొక గొప్ప ముందడు గన్నారు. ఈ ఆఫీసు ద్వారా ఫైల్స్ త్వరగా, ఆలస్యం లేకుండా క్లియర్ చేయవచ్చన్నారు. డిజిటల్‌గా అన్నీ ట్రాక్ అవుతాయన్న కార ణంగా సిబ్బంది మధ్య అపోహలు ఉండవన్నారు. అలాగే, ఫైల్స్ మాయం కావడం, తడిసిపోవడం, దొంగతనం లేదా అగ్ని ప్రమాదాల్లో నష్టం చెందడం లాంటి సమస్యలు ఉండవన్నారు. ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా ఫైల్స్ క్లియర్ చేసే అవకాశం ఉంటుందని, ఉన్నతాధికారులు, ఇఆఫీసు వల్ల వారి కార్యాలయాల్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. అత్యవసర ఫైల్స్‌ను ప్రత్యేకంగా గుర్తించేందుకు ట్యాగ్ చేయవచ్చన్నారు. కొద్ది రోజుల్లో యాదగిరిగుట్ట టెంపుల్ సర్వీసులను కూడా డిజిటలైజ్ చేస్తామని, అనంతరం రాష్ట్రంలోని 30 పెద్ద దేవస్థానాలల్లో ఇ-ఆఫీసు సర్వీసులు వినియోగిస్తామన్నారు. దీంతో పాటు పీఏలు, సీసీలు లాంటి మధ్యవర్తుల జోక్యం చాలా తక్కువవుతుందన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖలో ఫైల్స్ క్లియరెన్స్ పనితీరును వేగవంతం ప్రాధాన్యతస్తుందని మంత్రి అన్నారు. అనంతరం దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ మాట్లాడుతూ. ఈ కొత్త విధానం ద్వారా దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో పెండింగ్ ఫైల్ వ్యవహారాలు వేగంగా, పారదర్శకంగా ముందుకు వెళ్ళనున్నాయన్నారు. ఇ-ఆఫీస్ సాఫ్ట్‌వేర్‌ను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ అభివృద్ధి చేసిందని, దీంతోపాటు అప్లికేషన్ నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉండబోవని, పారదర్శకతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇ-ఆఫీసు ప్రారంభోత్సవంలో భాగంగా మంత్రి కొండా సురేఖ మొదటి ఫైల్‌ను ఈఅప్లికేషన్ ద్వారా ఆమోదించారు. ఒక కారుణ్య నియామక ప్రక్రియను పూర్తి చేశారు. నవీన్ కుమార్ అనే వ్యక్తికి తన తండ్రి మరణించగా దేవాదాయ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాన్ని మంత్రి సురేఖ మంజూరు చేశారు. ఇ-ఆఫీసు ప్రక్రియను విజయవంతంగా చేసినందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకటరావును మంత్రి అభినందించారు. గత 15 రోజులుగా కమిషనర్ స్వయంగా కంప్యూటరైజేషన్ పనులను పర్యవేక్షించారని కొనియాడారు. ప్రతి సిబ్బందికి తగిన శిక్షణ కల్పించారని, ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలులోకి రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ ఎస్. వెంకటరావు, ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాఘవాచారి, టెక్నికల్ మేనేజర్ సవిత తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### విద్యాభివృద్ధికి 470 కోట్లు ఇచ్చాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి, జూలై 31, ప్రభాతవార్త:** పాలేరు ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీలో అడుగుపెట్టిన తాను, వారి రుణం తీర్చుకునే క్రమంలో పాలేరు నియోజకవర్గంలో విద్యారంగానికి కొత్త ఊపు తెచ్చేందుకు 470 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధి కోసం కేటాయించామని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 'పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు.. వారిని మణిరత్నాలుగా తీర్చి దిద్దడమే మా ప్రభుత్వ సంకల్పం' అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. 'ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థుల కోసం ప్రారంభిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉంది' అని మంత్రి అన్నారు. 'గడచిన 18 నెలల్లో పాలేరు నియోజకవర్గానికి రూ. 470 కోట్ల నిధులు విద్యాభివృద్ధికి కేటాయించాం. ఐటీఐ, నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకం తెస్తాయి. చదువు అందరికీ చేరేలా ప్రభుత్వ కృషి కొనసాగుతుంది' అని మంత్రి వివరించారు. పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినీలకు కూడా సైకిళ్లు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, అన్ని శాఖల, విభాగాల ప్రత్యేకాధి కారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**ఫిరంగిపురం, జూలై 31 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం వినుకొండ రోడ్డులో జిల్లా జూడో అసోసియేషన్ నూతన కార్యవర్గ



జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, రాయల శ్రీనివాసరావు, జిల్లా క్రీడా అధికారి నరసింహారెడ్డి, గణేష్, సుబ్బారావు, నామిశెట్టి వెంకట్, పసుపులేటి వెంకటేశ్వరరావు, కె.పార్వతీ, కె.నరసింహారావు, బాల మురళీకృష్ణ, రంగిశెట్టి రామకృష్ణ ఈ కార యక్రమంలో పాల్గొన్నారు. జూడోను దేశవ్యాప్తంగా ప్రోత్సహించేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఈ క్రీడను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. జూడో శిక్షణా కేంద్రాలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

## వరికపూడిసెల ప్రాజెక్ట్ పల్నాడు, ప్రకాశం జిల్లాలకు వరం : కొమ్మాలపాటి

**ఫిరంగిపురం, జూలై 31 ప్రభాతవార్త :** వరికపూడిసెల ప్రాజెక్ట్ పల్నాడు, ప్రకాశం జిల్లాలకు వరమని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం విలేకర్లతో జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అటవీశాఖకు రూ.14.81 కోట్లు ఇచ్చి వరికపూడిసెల ప్రాజెక్ట్‌ను సిఎం నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పల్నాడు జిల్లాలోని మాచర్ల, వినుకొండ, ప్రకాశం జిల్లాలోని య ర్రగొండపాలెం నియోజకవర్గాలలో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందుతుందన్నారు. ఎం.పి, ఎమ్మెల్యేలు చొరవ చూపి ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజలు, రైతుల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కృతజ్ఞతలు తెఎలిపారు.

# పులలకు విషం పెట్టి చంపొద్దు.. అది నేరం

### అటవీశాఖ ముఖ్యకార్యదర్శి సువర్ణ

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** నగరం చుట్టూ అటవీ ప్రాతం అంతరించడంతో పులులు బయటకు వస్తున్నాయని అటవీశాఖ ముఖ్య కార్యదర్శి సువర్ణ అన్నారు. గురువారంఆమె అరణ్యభవన్‌లో మీడియా ప్రతినిధులతో సవవేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ... పులి కంటే చిరుతపులి తెలువైంది. చిరుత ఒఆర్ఆర్ రెండుసార్లు దాటింది. ఇప్పటి వరకు ఎవరిపైనా దాడి చేయలేదు ఆ తర్వాత అది ఫారెస్ట్‌లోకి వెళ్ళిందన్నారు.

నగరం చుట్టూ పక్కల అటవీ ప్రాంతం అంతరించడం, వాటికి అడవిలో సరైన ఆహారం దొరక్కపోతే బయటకి వస్తున్నట్లు తెలిపారు. జంతువులు, మానవులపై ఎక్కువ దాడి చేసే అవకాశం ఉందన్న ఆమె నగరంలో చిక్కిన మగ చిరుత 5నుండి 6 సంవత్సరాల వయస్సు ఉంటుంది. ఈ ఒక్క చిరుతకే ఇంత సమయం పట్టిందన్నారు.

రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అవి ఇంకా తిరుగుతున్నాయని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మూడు వారాల తర్వాత ఈరోజు మంచిరేవులలో చిరుత చిక్కిందన్నారు. క్రూర మృగాల దాడిలో మనుషులు చనిపోతే పది లక్షల ఎక్స్ గ్రెషియా ప్రకటిస్తున్నాం. కానీ విషం పెట్టి వీటిని చంపొద్దు. చంపితే అటవీ చట్టం కేసులు నమోదు అవుతాయని ఆమె హెచ్చరించారు. పులుల సమాచారం ఉంటే.. టోల్‌ఫ్రీ 040 23231772కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని ఈ ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఫారెస్టు సీనయర్ ఆఫీసర్ శంకరన్ మాట్లాడుతూ.. చిరుత పులుల సంచారం పెరుగుతుంది కాని, పులుల సంతానం పెరగలే దన్నారు. మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తున్నాయని, మహబూబ్ నగర్‌లో రెండు చోట్ల చిరుత పులులు సంచరిస్తూ మను షుల మీద దాడులు చేస్తున్నా యన్నారు. చిలు కూరు ప్రాంతంలో ఉన్న చిరుతను పట్టుకు న్నామని, గతంలో ఒక చిరుతను పట్టుకో వాలాం టే మూడు నెలలు పట్టింది చిలుకూరు ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా సునా యసంగా చిరుతను పట్టుకున్నమని, ఇందుకు వాకర్స్ కూడా ఎంతో సహకరించినట్ల ఆమె తెలిపారు.

# ఎట్టకేలకు ఎరకు చిక్కిన 'చిరుత'

### ఊపిరి పీల్చుకున్న శివారు గ్రామాల ప్రజలు

### రాత్రివేళల్లో యధేచ్ఛగా తిరిగిన పులి

### ఫలించిన అధికారుల పదిరోజుల ప్రయత్నం



మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పార్కులో ఏర్పాటు చేసిన మేక ఎరకు చిక్కిన చిరుత ఇదే.

**హైదరాబాద్ (నార్సింగి), జూలై 31, ప్రభాతవార్త :** హైదరాబాద్ మహా నగర శివారుల్లో గత పది రోజులుగా మూడు మండలాల ప్రజలను వణికించిన 'చిరుత' ఎట్టకేలకు ఎరకు చిక్కింది. గండిపేట మం డలం మంచిరేవుల గ్రామంలో ఉన్న ఫారెస్ట్ ట్రెక్ పార్కులో మేక పిల్లను ఎరగా వేసిన బోనులోకి వచ్చి పట్టు బడింది చిరుతపులి. అటవీ శాఖ అధికారులు ఈ చిరుతను జూపార్కుకు తరలించారు.

దీంతో ఇటు స్థానిక ప్రజలు, అటు అటవీశాఖ అధికారులు ఊపి రి పీల్చుకున్నారు. పది రోజుల క్రితం మంచిరేవులలో ఉన్న వ్యాస్‌నగర్‌లో గ్రేహౌండ్స్ పోలీసులు మార్నింగ్ వాక్ చేస్తుండగా చిరుతపులి కనిపించింది. దాన్ని చూసిన పోలీసులు వెంటనే నార్సింగి పోలీసులకు సమాచారం అంద జేశారు. వారు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి వచ్చి చిరుత పాదాల ఆనవాళ్లను పరిశీలించి ఇక్కడ సంచరించేది చిరుతపులేనని తేల్చారు.

అటవీ శాఖ అధికారులు ఈ చిరుతను పట్టుకునేందుకు మృగవని పార్కు, ఫారెస్ట్ ట్రెక్ పార్కు, వ్యాస్ నగర్ ప్రాంతాలలో బోన్‌లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చిరుత కదలికలను పరిశీలించడం ప్రారంభించారు. బోన్‌లలో ఎరగా మేక పిల్లలను ఉంచారు. రెండు రోజుల తరువాత మంచిరేవులలో ఏర్పాటు చేసిన ఓ కెమెరాకు రోడ్డు దాటుతూ కనిపించింది. ఆ పరిసర ప్రాంతాలలో అధికా రులు నిఘాను పెంచారు.

మరో మూడు రోజుల తరువాత గోల్కొండ తారామతి బారాదరి వద్ద రోడ్డు దాటుతూ సీసీ కెమెరాకు చిక్కింది. దాంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. చిరుత పట్టుబడేంత వరకు మార్నింగ్ వాక్‌లకు కూడా వెళ్లవద్దని హెచ్చరించారు.

**ఎరకు చిక్కిన చిరుత**

అటవీ శాఖ అధికారులు వేసిన మేక ఎరకు చిరుత చిక్కింది. ఆహారం కోసం, స్థావరం కోసం చిరుత ఫారెస్టు ట్రెక్ పార్కుకు గాని, మృగవని పార్కుకు గాని తిరిగి వస్తుందని, ఈ పార్కులలోనే జింకలు, కుందేళ్లు ఉండడం వలన అధికారులు ఇక్కడే 4 బోన్లను, 14 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చిరుత కదలికలను నిశితంగా పరిశీలించసాగారు. చిరుత గురువారం తెల్లవారుజామున ఫారెస్టు ట్రెక్ పార్కు వద్ద ఏర్పాటుచేసిన బోనులో మేకను తినేందుకు వెళ్లి పట్టుబడింది. అటవీ శాఖ అధికారులు చిరుత పట్టుబడిన సీసీ పుటేజిని పరిశీలించి దాన్ని బంధించి సురక్షితంగా హైదరాబాద్‌లోని జూ పార్కుకు తరలించారు.

## తురకా కిషోర్‌కు 14 రోజులు రిమాండ్

**మాచర్ల, జులై 31 ప్రభాతవార్త:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్‌ను 14 రోజుల రిమాండ్‌కు మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కల్యాణ్ విధించారు. మాచర్ల నియోజకవర్గ పరిధిలోని రెంటచింతల మండలంలో 2024లో జరిగిన గొడవకు సంబంధించిన సానికంటి సిద్ధయ్య పెట్టిన కేసులో ముద్దాయిగా ఉన్న కిషోర్‌కు బుధవారం రాత్రి 14 రోజులు రిమాండ్ విధించారు. కిషోర్‌ను పోలీసు బందోబస్తు మధ్య గుంటూరు సబ్‌జైలుకు రెంటచింతల పోలీసులు తరలించారు. బుధవారం కిషోర్‌కు బెయిల్ మంజూరు కాగా, బెయిల్‌పై గుంటూరు సబ్‌జైలు నుంచి విడుదలైన కిషోర్‌ను వెంటనే రెంటచింతల పోలీసులు అరెస్టు చేసి వైద్యపరీక్షల నిమిత్తం కిషోర్‌ను గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మాచర్ల కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి శ్రీనివాస్ కల్యాణ్ 14 రోజుల రిమాండ్ విధించారు.

## వాగ్గేయకారుల భక్తి వైభవం ఆధ్యాత్మిక ప్రసంగం

గుంటూరు కల్చరల్, జూలై 31,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో అన న్నమయ్య కళావేదికపై జరుగుతున్న దాస సాహిత్య ప్రాజెక్టు తిరుపతి దేవస్థానం, శ్రీకంచి కామకోటి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, గుంటూరు ఇందిరాగాంధీ నేషనల్




సెంటర్ ఫర్ ది ఆర్ట్ ్స న్యూఢిల్లీ (తిరుపతి రీజియన్) ద్వారం లక్ష్మీ అకాడమీ ఫర్ మ్యూజికల్ సర్వీసెస్, తిరుపతి వారి సంయుక్త నిర్వహణలో సంగీత నృతో ృత్స వాల్లో భాగంగా గురువారం సంస్థవారు, ఆలయ పాలకమండలి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత వాచస్పతి ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి వారిచే వాగ్గేయకారుల భక్తి వైభవం అనే అంశంపై జరిగిన ధార్మికోపన్యాసం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం బెజవాడ భువనేశ్వరీ బృందంచే శాస్త్రీయ సంగీత కచేరి సంగీతాభిమానులను అలరించింది. వీరికి వయోలిన్‌పై చావలి శ్రీనివాస్, మృదంగంపై బి.సురేష్‌బాబు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించి కచేరిని రక్తి కట్టించారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ కార్యదర్శి వెంకటరమణ కళాకారులను అతిధులను ఘనంగా సత్కరించారు.

# బిసి బిల్లుకు కేంద్రంలో బిజెపి అడ్డుపడుతోంది




### కాంగ్రెస్‌తో స్నేహధర్మాన్ని పాటిస్తూనే.. ప్రజాసమస్యలపై ఉద్యమిస్తాం

### రాష్ట్ర మహాసభలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తాం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిసి బిల్లుకు బిజెపి పెద్ద అడ్డంకిగా మారిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. బిసి బిల్లుకు బిజెపి అడ్డుపడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంపిన బిసి బిల్లులను గత 4 నెలలుగా తొక్కి పెట్టడం సరికాదని, ఆర్డినెన్స్ ఆమోదం విషయంలో సైతం ఇదే విధంగా వ్యవహరించడం సమాజసం కాదన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో గురు వారం కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లునే కాకుండా ఎస్‌సి వర్గీకరణ అమలుకు సంబంధించి ద్వంద వైఖరి అలంభిస్తోందని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్ మూడు నెలలలోపు నిర్ణయం తీసుకో వాలని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని.. అయితే ఈ చట్టంలోని లోసుగుల కారణంగా అది సాధ్యమా అని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. బిజెపిలో బిఆర్‌ఎస్ విలీనానికి సంబంధించి ఇటు బిజెపి, అటు బిఆర్‌ఎస్ మధ్య మాటల యుద్దాన్ని కట్టిపెట్టి .. ఇందుకు సంబంధించిన వాస్తవాలను మాజీ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ అధినేత కె చంద్రశేఖరరావు వెల్లడించి తమ చిత్తశుద్ధిని నిరుపించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ నెల 19 నుంచి 21 వరకు జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 19 నుంచి 21 వరకు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో ఘనంగా జరగనున్నాయని కూనంనేని సాంబశివరావు చెప్పారు.

మహాసభలు జరిగే ప్రాంతానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, దివంగత 'ఎన్.బాలమల్లేష్ నగర్'గా నామకరణం చేసినట్లు చెప్పారు. అధికార పార్టీతో ఉన్న స్నేహ ధర్మాన్ని పాటిస్తునే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తున్నామని కూనంనేని చెప్పారు.

## లేఅవుట్, ప్లాట్లను క్రమబద్ధీకరించుకోండి

### కమిషనర్ వేణుబాబు

**మాచర్ల, జులై 31 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని లేఅవుట్, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం 2020 మేరకు పురపాలక సంఘ పరిధిలో 30 జులై 2025కు ముందు ప్లాట్‌గా రిజిస్టర్ అయిన లేఅవుట్, ప్లాట్లను ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 10 శాతం స్పేస్ లేదా 14 శాతం ఓపెన్‌స్పేస్ ఛార్జీలను, పీనలైజేషన్ ఛార్జీలు చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. లేఅవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల అమ్మకం, కొనుగోలుదారులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్, వార్డు సచివాలయాల్లో సంప్రదించవచ్చన్నారు.

1-8pg10.qxd:1-8pg10.qxd 01/01/01 8:50 AM Page 1



# కెనడియన్ ఓపెన్‌లో ఒడిదుడుకుల్లో జెస్సికా



**న్యూఢిల్లీ:** కెనడీయన్ ఓపెన్-2025లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన జెస్సికా పెగులా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తన తొలి మ్యాచ్‌లో మరియా సక్కారి చేతిలో జెస్సికా పెగులా పూర్తిగా ఓడిపోయింది. అయితే రెండవ రౌండ్‌లో మాత్రం సక్కారిని అధిగమించి జెస్సికా ముందుకెళ్లింది. మాంట్రియల్‌లో గురువారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఒక గంటా 32 నిమిషాల్లో 7-5, 6-4 తేడాతో విజయం సాధించి తొలి సెట్‌లో ఐదు సెట్ పాయింట్లను కాపాడుకుంది. వింబుల్డన్ మరియు వాషింగ్టన్ ఓపెన్‌లలో వరుసగా తొలి రౌండ్ పరాజయాల తర్వాత ఈ అమెరికన్ అమ్మాయి జెస్సికా ఆటలోకి అడుగు పెట్టింది. తొలి సెట్‌లోని మూడో గేమ్‌లో మూడో సీడ్ సక్కరిని బ్రేక్ చేసింది, కానీ ఆమె ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసిన పెనుగులా ఆధిక్యం సంపాదించి తదుపరి నాలుగు గేమ్‌లను గెలుచుకుంది. పెగులా ఇలా తిరిగి విజయం సాధించినప్పటికీ, సక్కరికి మొదటి సెట్‌లో సర్వ్ చేసే అవకాశం లభించింది, కానీ ప్రపంచ నాలుగో నంబర్ క్రీడాకారిణి తనను తాను సజీవంగా ఉంచుకోవడంతో ఆమె తన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. తదుపరి గేమ్‌లో సక్కరిని బ్రేక్ చేయడం ద్వారా పెగులా సద్వినియోగం చేసుకుని తర్వాత సెట్‌ను ముగించింది, రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈమె రెండవ సెట్‌ను విరామంతో ప్రారంభించి, ఐదవ గేమ్‌లో మళ్ళీ అదే చేసింది, అయితే కొద్దిసేపటికే సక్కరి తిరిగి తన విజయాన్ని నమోదు చేసుకుంది.

# ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో 13 యేళ్ల తర్వాత భారత్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో 13 సంవత్సరాల తర్వాత భారత్ తొలి బాలుర జట్టు పతకాన్ని సాధించింది. ఈజిప్టులోని న్యూ కైరోలో గురువారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత జూనియర్ బాలుర టీం కాంస్య పతకాన్ని గెలుచుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన తర్వాత సెమీఫైనల్స్‌లో రెండో సీడ్ అమెరికా చేతిలో భారత్ ఓడిపోయింది. చివరికి ఈ టోర్నమెంట్ నుండి కాంస్య పతకాన్ని సాధించింది. అంతకుముందు, గత సంవత్సరం ఫైనలిస్ట్ అయిన దక్షిణ కొరియాను క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ జట్టు ఓడించింది, యుషా నఫీస్, కెవస్ అరిహంత్ చేసిన రెండు మ్యాచ్‌ల విజయాలతో 2-1 ఆధిక్యంతో చివరి నాలుగు స్థానాల్లో తమ స్థానాన్ని నిర్ధారించుకుంది. ఈ టైలో ఒక్క ఆట కూడా గెలవకపోవడంతో అమెరికా భారత జట్టుకు చాలా కఠిన పరీక్షగా నిలిచింది. మరోపక్క కెవస్ అరిహంత్, పిఆర్ సందేశ్ ఇద్దరూ వారి వారి వరుస మ్యాచ్‌లలో ఓడిపోయారు. సందేశ్ కేవలం 26 నిమిషాల్లోనే అలెగ్జాండర్ డార్నెల్ చేతిలో 0-3 (3-11, 2-11, 5-11) తేడాతో ఓడిపోయాడు. అలాగే అరిహంత్ 28 నిమిషాల పాటు జరిగిన పోటీలో జాక్ ఎల్రియాని చేతిలో 0-3 (6-11, 4-11, 7-11) తేడాతో ఓడిపోయాడు. ఇంతలో, ఈజిప్ట్ చేతిలో క్వార్టర్ ఫైనల్ ఓడి పతక రేసు నుండి నిష్క్రమించిన భారత బాలికల జట్టు, కెనడాపై 5 నుండి 8వ స్థానం వరకు ప్లే ఆఫ్ టైను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. అనాహత్ సింగ్ (3-0), అనికా దూబే (3-1) ఇద్దరూ వరుసగా స్ప్రింగ్ మా, జోయెల్ కిమ్‌లపై గెలిచి, భారత బాలికల టాప్6 స్థానానికి చేరారు.

# మకావు ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు తరుణ్, లక్ష్య

## ఆయుష్, ధ్రువ్-తనీషా జంట ఓటమి

**న్యూఢిల్లీ:** మకావు ఓపెన్-2025లో పురుషుల సింగిల్స్‌లో భారత్‌కు చెందిన మన్నేపల్లి తరుణ్, లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, మిక్స్‌డ్ విభాగంలో ఆయుష్, ధ్రువ్ తనీషా జోడీ ఓటమిపాలైంది. గురువారం జరిగిన వరల్డ్ టూర్ సూపర్ 300 ఈవెంట్ మకావు ఓపెన్‌లో చైనాలోని హాంకాంగ్‌కు చెందిన టాప్ సీడ్ లీ చెయుక్ యియును ఓడించి, తరుణ్ ఈ సీజన్‌లో రెండోసారి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. గంటసేపు జరిగిన పోరాటంలో భారత ఆటగాడు 23 ఏళ్ల తరుణ్, ప్రపంచ 15వ ర్యాంకర్ లీని 19-21, 21-14, 22-20 తేడాతో ఓడించాడు. ప్రపంచ 47వ ర్యాంకర్ తరుణ్ ఈ ఏడాది సూపర్ 300 టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం ఇది రెండోసారి. ఫిబ్రవరిలో జరిగిన జర్మన్ ఓపెన్‌లో అతను అదే దశకు చేరుకున్నాడు. సెమీఫైనల్లో స్థానం కోసం తదుపరి



ప్రపంచ నం. 87 చైనాకు చెందిన హు ఝె ఆన్‌తో తలపడతాడు. అలాగే కామన్వెల్త్ గేమ్స్ ఛాంపియన్, రెండవ సీడ్ లక్ష ్య, ఇండోనేషియాకు చెందిన చికో ఆరా ద్వి వార్డోయోను 21-14, 14 -21, 21-17 తేడాతో గంటా ఏడు నిమిషాల్లో ఓడించాడు. 23 ఏళ్ల లక్ష ్య క్వార్టర్ ఫైనల్స్‌లో మరో ఇండోనేషియాకు చెందిన యోహానెస్ సౌత్ మార్సెలినో లేదా చైనాకు చెందిన జు జువాన్ చెన్‌తో తలపడతాడు. అయితే, ఏడో సీడ్ భారత ఆటగాడు శెట్టి ఆయుష్ మలేషియాకు చెందిన జస్టిన్ హోహ్ చేతిలో 21-18, 21-16 తేడాతో ఓడిపోయాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో ఐదో సీడ్ భారత ద్వయం ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో తొలి గేమ్‌ను గెలుచుకున్న తర్వాత మలేషియాకు చెందిన జిమ్మీ వాంగ్-లై పీ జింగ్ చేతిలో ఓడిపోయారు. అలాగే మహిళల సింగిల్స్‌లో, యువ క్రీడాకారిణి రక్షి త శ్రీ సంతోష్ రామ్‌రాజ్ 51 నిమిషాల పోటీలో ఓడిపోయే ముందు థాయిలాండ్‌కు చెందిన రెండవ సీడ్ బుసానన్ ఒంగ్‌బమ్‌రుంగ్‌ఫాన్‌ను ఓడించి నిర్ణయాత్మక రౌండ్‌కు చేరుకుంది.



# భారత్, పాక్ మ్యాచ్ రద్దు

## టోర్నీ నుంచి వైదొలగిన టీమిండియా

## ఫైనల్‌కు దూసుకెళ్లిన పాకిస్థాన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్)-2025 నుంచి భారత్ ఛాంపియన్స్ టీమ్ వైదొలిగింది. దాయాది పాకిస్థాన్‌తో సత్ సంబంధాలు లేకపోవడం, సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాది జట్టుతో సెమీఫైనల్ మ్యాచ్ ఆడటానికి టీమిండియా ఆటగాళ్లు నిరాకరించారు. ఈ నేపథ్యంలో గురువారం భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగలేదు. దీంతో పాకిస్థాన్ నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్‌లో మరోసారి పాకిస్థాన్‌తో తలపడాల్సి రావడంతో టీమిండియా కెప్టెన్ యువరాజ్ సింగ్, శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్ తదితర ఆటగాళ్లు తమ పాత వైఖరికే కట్టుబడి తాము పాక్‌తో ఆడబోమని స్పష్టంచేశారు. ఈ పరిణామం ఇప్పటికే ఉత్కంఠగా మారిన ఈ టోర్నమెంట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ఈ నెల 31న భారత్ ఛాంపియన్స్, పాకిస్థాన్ ఛాంపియన్స్ మధ్య సెమీఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఇటీవల పహల్గాం దాడి అనంతరం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రికత్తలు నెలకొన్న విషయం తెలిసిందే. అప్పటినుంచి భారత్, పాకిస్థాన్ మధ్య ఎలాంటి మ్యాచ్‌లు జరగడం లేదు. డబ్ల్యూసీఎల్ 2025 టోర్నీలో లీగ్ దశలో కూడా పాకిస్థాన్‌తో ఆడేందుకు భారత్ ప్లేయర్స్ నిరాకరించారు. దాంతో ఆ మ్యాచ్‌ను రద్దు చేసి ఇరు జట్లకూ చెరో పాయింట్ ఇచ్చారు. ఇప్పుడు సెమీఫైనల్ మ్యాచ్ కూడా ఆడబోమని స్పష్టం చేయడంతో పాటు, భారత జట్టు అధికారికంగా టోర్నీ నుంచి తనంతతానుగా వైదొలిగింది. టోర్నీ స్పాన్సర్ ఈజ్‌మైట్రిప్ కూడా మ్యాచ్ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. ఇక యువరాజ్ సింగ్ నాయకత్వంలోని భారత్ ఛాంపియన్స్ టీమ్ వెస్టిండీస్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంను దక్కించుకుని సెమీస్‌కు దూసుకొచ్చింది. దీంతో తదుపరి పాకిస్థాన్‌తో సెమీఫైనల్ మ్యాచ్ భారత్ ఆడాల్సి ఉండగా, అది రద్దయింది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య రెండో సెమీఫైనల్ జరగనుంది. ఆగస్టు 2న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. టోర్నీలో మొత్తం ఆరు టీమ్స్ తలపడ్డాయి.

# వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. ఫైనల్స్‌కు భారత్ మహిళలు

## ఖాతాల్లో నాలుగు పతకాలు ఖరారు

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో నలుగురు భారతీయ మహిళలు ఫైనల్స్‌కు చేరుకుని బంగారు పతక పోటీలకు దూసుకెళ్లారు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల ఫ్రీస్టైల్ రెజ్లర్లు అద్భుతమైన ఆరంభాన్ని సాధించారు. ఐదుగురు రెజ్లర్లలో నలుగురు తొలి రోజున ఫైనల్స్‌కు చేరుకున్నారు. రచన (43 కిలోలు), మోని (57 కిలోలు), అశ్విని విష్ణోయ్ (65 కిలోలు), కాజల్ (73 కిలోలు) తమ ప్రాథమిక రౌండ్ పోటీలలో ఆధిపత్య విజయాలతో ఫైనల్స్‌కు చేరుకున్నారు. అండర్ 17 ప్రపంచ ఛాంపియన్ (69 కిలోల) తదుపరి, కాజల్ వరుసగా రెండవ ఎడిషన్‌లో అండర్ 17 ఫైనల్‌కు చేరుకుంది. నాలుగు బౌట్‌లలో మూడింటిని పిన్‌ఫాల్ నిర్ణయంతో గెలుచుకోవడం, నాల్గవ బౌట్‌లో కూడా, ఆమె సెమీస్‌లో అమెరికాకు చెందిన ఎల్లా జో పాలిల్లోపై 11-0 తేడాతో ఆధిపత్య సాంకేతిక ఆధిపత్యాన్ని నమోదు చేసింది. మరోవైపు, అశ్విని సాంకేతిక ఆధిపత్యంలో రెండు విజయాలతో ప్రారంభించింది. క్వార్టర్ ఫైనల్‌లో పిన్‌ఫాల్ విజయంతో, సెమీస్‌లో లిలి ఎర్మోఖినాపై 7-0 తేడాతో విజయం సాధించింది. ఆసియా అండర్ 17 ఛాంపియన్ మోని కూడా క్వార్టర్ ఫైనల్‌లో తన రొమేనియన్ ప్రత్యర్థిని ఓడించి, సెమీ ఫైనల్‌లో అలీనా బరోవాపై 7-0 తేడాతో మరో సునాయాస విజయాన్ని సాధించింది. ఇక రచనా క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఈజిప్ట్‌కు చెందిన మారేమ్ అబ్దేలాల్‌పై విజయాన్ని సాధించింది. కానీ సెమీస్‌లో అమెరికాకు చెందిన మాడిసన్ హీలేపై 1-1 తేడాతో విజయాన్ని నమోదు చేయడానికి తీవ్రంగా పోరాడాల్సి వచ్చింది. ఏకైక భారతీయ రెజ్లర్ కోమల్ వర్మ (49 కిలోలు) ఫైనల్స్‌కు చేరుకోలేకపోయింది. ఆమె ప్రత్యర్థి, అమెరికాకు చెందిన మోర్గాన్ టర్నర్ ఫైనల్‌కు చేరుకోవడంతో, రెపాచేజ్ ద్వారా కోమల్ కాంస్య పతకాన్ని గెలుచుకునే రెండవ అవకాశం ఉంటుంది.



# ఐదేళ్ల కనిష్టానికి పసిడి డిమాండ్!

**న్యూఢిల్లీ, జూలై 31:** అధిక ధరల కారణంగా పసిడి వన్నె తగ్గుతోంది. 2025లో బంగారం వినియోగం ఐదేళ్ల కనిష్ఠానికి పడిపోనుందని ప్రపంచ స్వర్ణ మండలి గురువారం వెల్లడించింది. పసిడి పెట్టుబడుల్లో స్వల్ప డిమాండ్ ఉన్నప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపడం లేదని పేర్కొంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద వినియోగదారు అయిన భారత్‌లో ఈ ఏడాది గోల్డ్ డిమాండ్ 600 నుంచి 700 మెట్రిక్ టన్నుల వరకూ ఉండొచ్చని అంచనా వేసింది. ఇది 2020 నాటి కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. గతేడాది బంగారం గిరాకీ 802.8 టన్నులుగా ఉందని స్వర్ణమండలి రీజినల్ సీఈఓ సచిన్ జైన్ వెల్లడించారు. ధరలు స్థిరంగా ఉంటే.. 2025లో డిమాండ్ 700 టన్నుల వరకూ ఉండొచ్చని, అయితే భౌగోళిక, రాజకీయ అంశాల ప్రభావంతో అది సాధ్యం కాకపోవచ్చని చెప్పారు. జూన్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర లక్ష దాటింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 28 శాతం పెరుగుదల కనిపించింది. మునుపటి ఏడాదితో పోల్చుకుంటే.. ఈ ఏప్రిల్-జూన్‌లో బంగారం వినియోగం 10



శాతం పడిపోయింది. ఆభరణాల డిమాండ్ 17 శాతం తగ్గగా, అదే సమయంలో పెట్టుబడి డిమాండ్ 7శాతం పెరిగింది. 2024లో సెప్టెంబర్ త్రైమాసికంతో 248.3 టన్నుల గిరాకీ ఉండగా.. ఈ ఏడాది ఇదే సమయానికి ఆ మొత్తంలో తగ్గుదల ఉండొచ్చని పేర్కొంది. మరోపక్క.. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న అస్థిర పరిస్థితుల్లో ఇన్వెస్టర్లకు ఇది ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గంగా ఉంది. ఈ డిజిటల్ యుగంలో గోల్డ్ ఈటీఎఫ్‌లకు మంచి ఆదరణ ఉందని జైన్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. రికార్డు ధరల కారణంగా వినియోగదారులు చిన్నపాటి, తేలికైన ఆభరణాల వైపు మొగ్గుచూపుతున్నారు. వివాహాల కారణంగా కొనుగోళ్లు పెరగొచ్చనే అంచనాలున్నాయి.

# భారత్ వృద్ధికి ఢోకా లేదు: ఐఎంఎఫ్ అంచనా

**న్యూఢిల్లీ, జూలై 31:** భారత వృద్ధి రేట్లపై క్రమంగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇటీవల ఐఎంఎఫ్ దేశ జీడిపి 6.4శాతం మేర పుంజుకోగలదని అభిప్రాయపడింది. తాజాగా పలువురు ఆర్థికవేత్తలు కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి 6.5శాతం పెరుగుతుందని అంచనా వేసింది. ఇందుకు ప్రధానంగా అనుకూలమైన వడ్డీ రేట్లు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆదాయ పన్ను తగ్గింపు, పట్టణ డిమాండ్ పెరిగే అవకాశం వంటివి సహకరిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 3.7శాతం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని భారతీయ రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఫలితంగా ఆర్‌బిఐ ఎంపిసి కీలక రేట్లలో మరో 25-50 బేసిస్ పాయింట్ల కోతకు నిర్ణయం తీసుకోవచ్చని పిడబ్ల్యూసి ఆర్థికవేత్తలు రానెన్ బెనర్జీ, మనోరంజన్ పటానాయక్ తెలిపారు. వడ్డీరేట్ల తగ్గింపు, పన్ను ఉపశమనం ఆర్థిక వ్యవస్థపై ఇప్పటికిప్పుడు కాకపోయినా ఆలస్యంగానైనా






సానుకూల ప్రభావం చూపుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాల కారణంగా 2025-26 రెండో త్రైమాసికంలో కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు అంతకుముందు కంటే మెరుగ్గా నమోదయ్యే అవకాశాలున్నాయి. ఆర్థిక వృద్ధి స్థిరంగా ఉండేలా చూసుకోవడానికి ప్రభుత్వం వచ్చే దశాబ్దం పాటు మౌలిక సదుపాయాల పెట్టుబడుల విషయంలో ఇదే ఊపును కొనసాగించాల్సిన అవసరం ఉందని బెనర్జీ స్పష్టం చేశారు. మరోవైపు, గ్రామీణంలో పెరుగుతున్న వేతనాలు ఆ ప్రాంతాల్లో వినియోగాన్ని పెంచుతుందని, తద్వారా మొత్తం ఆర్థిక కార్యకలాపాలకు ది మద్దతు ఇస్తుందని రానెన్ బెనర్జీ తెలిపారు. సాధారణం కంటే ఎక్కువ రుతుపవనాలు వ్యవసాయ రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయని, గ్రామీణ డిమాండ్‌ను మరింత పెంచుతాయని ఆయన అన్నారు. అయితే ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చితి వల్ల ఈ రంగం ఎగుమతులపై ఒత్తిడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# వాణిజ్యం

## భారీ ఆఫర్లు వచ్చినా 'థింక్ మిషన్'కే మొగ్గు


**వాషింగ్టన్, జూలై 31:** ఇప్పుడిది కృత్రిమ మేధ యుగం. ఏఐ టాలెంట్ ఎక్కడ ఉన్నా లాగేసేందుకు టెక్ దిగ్గజాలు భారీ ఆఫర్లతో ఊరిస్తున్నాయి. కానీ ఓ ఏఐ స్టార్టప్ ఉద్యోగులు మాత్రం ఆ వలలో చిక్కలేదు. తమ సంస్థను నడిపిస్తోన్న మీరా మురాటీని ఒక్కరు కూడా విడిచివెళ్లలేదు. 2025 ఫిబ్రవరిలో థింకింగ్ మెషిన్స్ ల్యాబ్‌ను మీరా మురాటీ ఏర్పాటు చేశారు. మెటా, మిస్ట్రాల్, ఓపెన్‌ఏఐ వంటి కంపెనీల్లో పనిచేసిన 30 మంది పేరు పొందిన ఏఐ నిపుణులను ఆమె నియమించుకుంది. ఈ సంస్థలోని నైపుణ్యం మెటా (ఫేస్‌బుక్) దృష్టిని ఆకర్షించింది. దాంతో అక్కడ పనిచేసే ఏఐ నిపుణులను తనవైపు లాగేసుకునేందుకు మెటా ప్రయత్నించిందని, 10 మందికి పైగా ఉద్యోగులకు భారీ ఆఫర్లు ఇచ్చిందని ఓ కథనం వెల్లడించింది. ఈ ఏఐ నిపుణులకు 200 మిలియన్ల డాలర్ల నుంచి 500 మిలియన్ల డాలర్ల వరకు



మెటా ఆఫర్ చేసింది. ఓ ఉద్యోగికైతే ఏకంగా 1 బిలియన్ డాలర్లు (రూ.8,755 కోట్లు) ఇచ్చేందుకు కూడా సిద్ధమైంది. కొంతమందితో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ నేరుగా సంప్రదింపులు జరిపారట కూడా. ఆ థింకింగ్ మెషిన్స్ ల్యాబ్‌ను పెట్టి సంవత్సరం కూడా కాలేదు. దాని నుంచి ఏ ఒక్క ఉత్పత్తి కూడా ఇంతవరకు మార్కెట్‌లోకి విడుదలవలేదు. కానీ ఆ సిబ్బంది మాత్రం మురాటీపై విశ్వాసం ప్రదర్శించారని ఆ కథనం వెల్లడించింది. ఇప్పుడు ఆ సంస్థ మార్కెట్ విలువ 12 బిలియన్ డాలర్లుగా ఉంది. మీరా మురాటీ అల్బేనియాలోని వ్లోర్ అనే పట్టణంలో జన్మించారు. స్కూలింగ్ అంతా అక్కడే పూర్తిచేసిన ఆమె.. పైచదువుల కోసం తన 16వ ఏట కెనడాలోని వాంకోవర్ ఐస్‌ల్యాండ్‌కు వెళ్లిపోయారు. ఆ దేశంలోనే పైచదువులు పూర్తి చేశారు. చదువు పూర్తయ్యాక 2011లో గోల్డ్‌మన్ శాక్స్‌లో ఇంటర్న్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత టెస్లాలో మూడేళ్ల పాటు పనిచేసింది ఆమె.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 31:** భారత ఎగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు గురువారం అస్థిర సెషన్‌లో ప్రతికూలంగా ముగిసాయి. సెన్సెక్స్ 296.28 పాయింట్లు నష్టపోయి 81,185.58 పాయింట్ల వద్ద నిలిచింది. గురువారం ఈ సూచి 81,803.27 నుంచి 80,695.15 పాయింట్ల శ్రేణిలో ట్రేడ్ అయింది. నిఫ్టీ50 కూడా 86.70 పాయింట్లు నష్టపోయి 24,768.35 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.70-1.34 శాతం రేంజ్‌లో ముగిశాయి.



హిందుస్థాన్ యూనిలీవర్, ఎటర్నల్, ఐటిసి, కోటాక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్ల 3.61శాతం వరకు లాభపడ్డాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీలు వరుసగా 1.05 శాతం, 0.93శాతం నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఎఫ్ఎంసిజి ఇండెక్స్ మార్కెట్ ధోరణులను అధిగమించి ఇమామీ, హిందుస్థాన్ యూనిలీవర్ నేతృత్వంలో 1.44శాతం లాభాలతో స్థిరపడింది. నిఫ్టీ ఫార్మా మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, హెల్త్ కేర్ సూచీలు ఒక శాతానికి పైగా నష్టాల్లో ముగిసాయి.

# పేటిఎం, గూగుల్‌పేకు ఐసిఐసిఐ ఝలక్

**ముంబై, జూలై 31:** యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. గల్లీ దుకాణాల దగ్గర్నుంచి మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు సిద్ధమైంది ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలిసింది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్‌పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్లు చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్లు చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలు చేయనున్నట్లు సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్‌పేమెంట్లు నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐబ్యాంకు భరిస్తోంది. ఈక్రమంలోనే ఖర్చులభారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.





# అదానీ ఎంటర్‌ప్రైజెస్ రాబడులు రూ.28 వేల కోట్లు!

**ముంబయి, జూలై 31:** అదానీ ఎంటర్‌ప్రైజెస్ తొలి త్రైమాసికంలో 49.5శాతం సమిష్టిలాభంలో క్షీణత చూపించింది. తొలి త్రైమాసికంలో కంపెనీకి 734.41కోట్లు మాత్రమే వచ్చిందని ప్రకటించింది. ఏడాదిక్రితం ఇదేకాలంలో రూ.1454.50 కోట్లు నికరలాభం ఆర్జించిన సంస్థ ఈ ఏడాది గణనీయంగా క్షీణించింది. క్రమానుగతంగా చూస్తే లాభాలు సుమారు 80శాతా నికిపైగా తగ్గాయని నిపుణులు చెపుతున్నారు. గత త్రైమాసికంలో కంపెనీ అనూహ్యంగా లబ్ధిపొందింది. 3286 కోట్లు తన కోశా గారానికి రావడంతో లాభాలు పెరుగుదలను దోహదం చేసింది. ఇక మొత్తం రాబడులు పరంగాచూస్తే 9.7శాతం పెరిగి 27,961 కోట్లకు చేరాయి. అదే త్రైమాసికం వారీగాచూస్తే స్వల్ప వృద్ధి నమోదుచేసింది. 3.6శాతం మాత్రమేనని తేలింది. మొత్తంగా రాబడులుపరంగా వార్షిక పద్ధతిలో చూస్తే 13.7శాతం తగ్గాయి. ధరల్లో హెచ్చుతగ్గులు, సమీకృతవనరుల యాజమాన్యం, వాణిజ్య గనుల తవ్వకాలు వంటి వాటిలో నెలకొన్న ఒడిదొడుకులే రాబడులు కొంతమేర తగ్గాయి. ఇక నిర్వహణలాభం వరకూ చూస్తే 12శాతం తగ్గి 3786 కోట్లుగా ఉంది. ఈ మొత్తంలో 74శాతం అంటే 2800 కోట్లు అదానీ ఎంటర్ ప్రైజెస్ ఇంక్యుబేటిక్ బిజినెస్‌ల నుంచి వచ్చిందే. గ్రీన్ హైడ్రోజెన్, ఎయిర్ పోర్టులు, రోడ్లు, డేటా సెంటర్ ప్లాట్‌ఫామ్‌ల బిజినెస్‌లలో ఐదుశాతం పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. జూన్ మాసాంతానికి కంపెనీ బాహ్యరుణాలు 52,667 కోట్లుగా ఉన్నాయి. అదే గత మార్చిలో 49,306 కోట్లనుంచి గణనీయంగా సమీకరించింది. మొత్తం రుణాల్లో 60శాతం ఎయిర్‌పోర్టులు, రోడ్లు, కొత్త పారిశ్రామిక పార్కుల్లోనే పెట్టుబడులుగా పెట్టింది. ఈ విభాగంలో 2026 నుంచి రాబడులు నగదు లభ్యత పెరుగుతుందన్న అంచనాలతో ఈ విభాగాలకు ఆదాని ప్రాధాన్యతనిచ్చింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14